

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 11 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఏప్రిల్, 24, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## సొంతగడ్డపై సన్ రైజర్స్ మ్యాచ్...

### టాస్ గెలిచిన ముంబయి ఇండియన్స్

హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ ఢీకొంటున్నాయి. టాస్ గెలిచిన ముంబయి ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కు ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదిక.ఇటీవల వాంఖెడేస్టేడియంలో ముంబయి ఇండియన్స్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకునే చాన్స్ సన్ రైజర్స్ కు లభించింది. మరి సొంతగడ్డపై కమిన్స్ అండ్ కో ఎలా ఆడుతుందన్నది ఆసక్తి కలిగిస్తోంది. టాస్ ఓడినా మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రావడంతో... సన్ రైజర్స్ తన ట్రేడ్ మార్క్ ఫైర్ వర్క్స్ చూపిస్తారా అని అభిమానులు ఉద్విగ్నంగా ఎదురుచూస్తున్నారు.

జమ్మూకశ్మీర్‌లో

# హై అలర్ట్...

### మరోసారి ఉగ్రదాడి జరగొచ్చని నిఘా వర్గాల హెచ్చరిక..!

తాజాగా నిఘా వర్గాల హెచ్చరికతో
భారీగా బలగాల మోహరింపు
జమ్మూకశ్మీర్ లో కొనసాగుతున్న బంద్



జమ్మూ కశ్మీర్ : జమ్మూ కశ్మీర్ లో మినీ స్విట్జర్లాండ్ గా పేరుగాంచిన పహల్గాంలోని బైసరన్ ప్రాంతం నిన్న ఉగ్రదాడితో నెత్తురోడిన సంగతి తెలిసిందే. పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యలో 28 మంది బలయ్యారు. కాగా, జమ్మూకశ్మీర్ లో మరోసారి ఉగ్రదాడి జరగొచ్చని నిఘా వర్గాలు తాజాగా హెచ్చరికలు జారీ చేశాయి. దాంతో జమ్మూకశ్మీర్ లో హై అలర్ట్ ప్రకటించారు. పలు కీలక ప్రాంతాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. శ్రీనగర్, ఉధంపూర్ తదితర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఎక్కడిక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు

మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్

## కమిటీ సమావేశం...

- జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి
- అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- మోదీ నివాసంలో కీలక సమావేశం
- భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ



న్యూఢిల్లీ,ఏప్రిల్,23:జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి ఘటన తీవ్ర కలకలం రేపిన నేపథ్యంలో,దేశ రాజధాని న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నివాసంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైంది.లోక్‌కల్యాణ్ మార్గ్ లోని ప్రధాని నివాసంలో ఈఉన్నత స్థాయి సమావేశం జరుగుతోంది. ప్రధని నరేంద్ర మోదీ ఈ భేటీకఅధ్యక్షత వహిస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జయశం కర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరితో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ త్రిపాఠి, ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమన్ ప్రీత్ సింగ్‌లు కూడా హాజరై తాజా భద్రతా పరిస్థితులపై చర్చిస్తున్నట్లు సమాచారం.

పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు నివాళులు అర్పించిన

## అమిత్ షా,మనోజ్ సిన్హా,ఒమర్ అబ్దుల్లా

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి, పలువురికి గాయాలు.
దాడి జరిగిన బైసరన్ ప్రాంతాన్ని సందర్శించిన హోంమంత్రి, లెఫ్టినెంట్ గవర్నర్.
కశ్మీర్ లోయ వ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం, సంపూర్ణ బంద్ వాతావరణం.



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో మంగళవారం జరిగిన ఘోర ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక పౌరులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా బుధవారం ఉదయం శ్రీనగర్‌లోని పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వైద్య-చట్టపరమైన లాంఛనాలు పూర్తి చేసిన అనంతరం, మృతుల భౌతికకాయాలను పీసీఆర్‌కు తరలించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ముగ్గురు నేతలు పుష్ప గుచ్ఛాలు ఉంచి మృతుల ఆత్మశాంతికి ప్రార్థించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీనగర్ పీసీఆర్‌లో నివాళులు అర్పించిన వెంటనే, హోంమంత్రి అమిత్ షా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతో కలిసి, దాడి జరిగిన పహల్గామ్‌లోని బైసరన్ ప్రాంతానికి బయలుదేరి వెళ్లారు. మంగళవారం ఇదే ప్రాంతంలో ఉగ్రవాదులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులకు తెగబడటంతో 26 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటన నేపథ్యంలో కశ్మీర్ లోయ వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ కశ్మీర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

పహల్గామ్ దాడి తర్వాత

## మరో ఉగ్ర కుట్ర..

### సరిహద్దుల్లో కాల్పులు...

జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భద్రతా దళాలు తిప్పికొట్టాయి. బుధవారం ఉదయం జరిగిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు సైన్యం ప్రకటించింది. మంగళవారం పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దారుణ ఉగ్రదాడి తర్వాత గంటల వ్యవధిలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. భారత సైన్యానికి చెందిన చినార్ కోర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా పరిధిలోని యూరీ నాలా వద్ద సర్జీవన్ ప్రాంతం గుండా కొంతమంది ఉగ్రవాదులు దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. వారి కదలికలను గుర్తించి అప్రమత్తమైన సైనిక బృందాలు వారిని అడ్డుకున్నాయి. దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. భద్రతా దళాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని, ఆపరేషన్ కొనసాగుతోందని సైన్యం తెలిపింది. చనిపోయిన ఉగ్రవాదుల నుంచి భారీ పరిమాణంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, ఇతర యుద్ధ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.

ఉగ్రదాడి వార్త

## కలచివేసింది...

జమ్మూకశ్మీర్ లో భీకర ఉగ్రదాడిలో 26 మంది మృతి
ఉగ్రదాడి వార్త తనను కలచివేసిందన్న కేసీఆర్
కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్న మాజీ సీఎం



హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ఇది అత్యంత అమానవీయ చర్య అని అన్నారు. ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కశ్మీర్ పర్యటనకు వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారన్న వార్త తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకొని అండగానిలవాలని కోరారు. గాయపడిన వారికిమెరుగైన వైద్య చికిత్స అందించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి మారణకాండలు పునరావృ తం కాకుండా కేంద్రం కఠినమైన చర్యలు చేపట్టాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఈదాడిని తీవ్రంగా ఖండించారు. 26మంది పర్యాటకులు మరణించడంపై ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పర్యాటకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్యఅని కేటీఆర్ అన్నారు. ఈ పాశవిక దాడిలో మరణించిన వారి కు టుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## సన్నబియ్యం పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం కావాలి

- మంత్రి పొన్నం

హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద,ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## పూర్తి స్థాయిలో రాష్ట్ర టీపీసీసీ ప్రక్షాళన

### - ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్



హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో టీపీసీసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా ఆ పార్టీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు చేపట్టేం దుకు రంగం సిద్ధం చేసింది. గాంధీ భవన్ లోరాష్ట్ర పరిశీలకుల సమావేశం జరి గింది. ఈ సందర్భంగా పరిశీలకులకు మూడు దశలలో టీపీసీసీ టాస్క్ ను నిర్దేశించింది. ఏప్రిల్ 25 నుంచి 30 తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహిం చాలని టీపీసీసీ ఆదేశించింది. జిల్లా సమావేశాలకు బ్లాక్, మండల అధ్యక్షులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, ఏఐసీసీ, పీసీసీ ఆఫీస్ బేరర్లు, జిల్లా స్థాయి సీనియర్ నాయకులను ఆహ్వానించాలని సూచించింది. టాస్క్ 2లో అసెంబ్లీ, బ్లాక్ లెవెల్ మీటింగ్స్ నిర్వహించడం, టాస్క్ 3 లో మండల మీటింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ సందర్భంగా పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు.

## ఉగ్రదాడి దోషులను విడిచిపెట్టే ప్రసక్తి లేదు..: బీజేపీ

హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక:పహెల్గాంలో టూరిస్టులపై విచక్షణా రహితంగా కాల్పులకు చేసిన దోషులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోహైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద బీజేపీ నేతలు నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,ఎంపీలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌పై ఉగ్రవాదులను దాడికి ఉసిగొల్పిన పాకిస్థాన్ వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడు తూ.. ఒక వర్గం వారిని టార్గెట్ చేసి జరిగిన దాడిని ప్రపంచం అంతా ఖండిస్తోందని అన్నారు. పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని ఫైర్ అయ్యారు. అంతర్గత వ్యవహారాన్ని సరిదిద్దుకోలేని స్థితిలో పాక్ ఉందని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఆ దేశం కొట్టుమిట్టాడుతోన్న భారత్ పై కయ్యానికి కాలు దువ్వుతోందని ఆక్షేపించారు. ఇలాంటి దాడులతో భారత్‌ను భయపెట్టలేరని అన్నారు.



## ఉగ్రవాదుల ఫొటోలు విడుదల

### అనుమానిత ఉగ్రవాదుల ఫొటోతో పాటు వారి స్కెచ్‌లను విడుదల చేసిన భద్రతా సంస్థలు

జమ్మూ కశ్మీర్ :జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ దాడి వెనుక ఉన్న అనుమానిత ఉగ్రవాదుల ఫొటోలతో పాటు వారి స్కెచ్‌లను భద్రతా సంస్థలు విడుదల చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ) అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) సభ్యులే పహల్గామ్‌లోని బైసారన్ లో పర్యాటకులపై కాల్పులు జరిపినట్లు పేర్కొన్నాయి. కనీసం 5 నుంచి ఆరుగురు ఉగ్రవాదులు కుర్తా-పైజామాలు ధరించి, లోయ చుట్టూ ఉన్న దట్టమైన పైన్ అడవి నుంచి బైసరన్ గడ్డి మైదానానికి వచ్చి ఏకే-47 లతో కాల్పులు జరిపినట్లు నిర్ధారించాయి.

## డోసు పెంచిన సూర్యుడు.. నిజామాబాద్ లో రికార్డ్ స్థాయి 45 డిగ్రీలు

హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: సూర్యుడు డోసు పెంచడంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొట్టాయి. ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిఎయారు. వడగాల్పులు, ఉక్కపోతతో సతమతం అయ్యారు. బుధవారం నిజామాబాద్ లో ఏకంగా రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్ లో 45.3 డిగ్రీలు, అదిలాబాద్ 45.2, నిర్మల్ 45.1, మంచిర్యాల 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లును పరిశీలించిన కేటీఆర్..



హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి దగ్గర జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభ ప్రాంగణంలోనే ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడి కేటీఆర్.. టీఆర్ఎస్ కి ఒక విశిష్టత ఉంది.. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు రెండు మాత్రమే ఉన్నాయి.. ఇక, తెలంగాణ ప్రజల గొంతుగా పార్టీ పేరు తెచ్చుకుంది టీఆర్ఎస్.. ప్రజలు ఏ బాధ్యత ఇచ్చిన దాన్ని ప్రజల ఆకాంక్షల మేరకు పని చేస్తున్న పార్టీ అని కేటీఆర్ పేర్కొన్నారు.కాగా, ఉద్యమ జిల్లాలో 1250 ఎకరాల ఏర్పాట్లు పరిశీలించామని కేటీఆర్ అన్నారు.

## ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్..

హైదరాబాద్,ఏప్రిల్,23,తెలంగాణ పత్రిక: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మొత్తం 112 ఓట్లకు గాను 88 ఓట్లు పోలయ్యాయి. 81 మంది కార్పొరేటర్లలో 66 మంది కార్పొరేటర్లు, 31 మంది అఫిషియో సభ్యులలో21మంది ఓటు వేశారు. ఓటింగ్ లో బీఆర్ఎస్ మినహా బీజేపీ, ఎంఐఎం,కాంగ్రెస్ ఓటర్లు తమ ఓటు బక్కు వినియోగించుకున్నారు.ఎంఐఎం తరపున మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండిబీజేపీ అభ్యర్థిగా గౌతమ్‌రావు బరిలో నిలిచారు. ఈ నెల 25న ఓట్ల లెక్కింపు చేపడతారు.అయితే బీఆర్ఎస్ పోలింగ్ గు దూరంగా ఉండటం, కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఓటింగ్ లో పాల్గొనడంతో ఫలితంపై ఉత్కంఠ నెలకొంది.ఈ ఎన్నికలో ఎంఐఎం గెలిచే అవకాశం ఉండగా ఓ



డిపోతామని తెలిసినా బీజేపీ బరిలోకి దగడంతో రాజకీయం హీటెక్కింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉండటం, కాంగ్రెస్ పోలింగ్‌లో పాల్గొనడం రాజకీయాన్ని మరింత రసకందాయంలో పరేసింది. అధికార కాంగ్రెస్ ఓట్లు ఎటువైపు అనేది ఆసక్తిగా మారింది.

# శ్రీ వేంకటేశ్వర స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన..

## - అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23 అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.బుధవారం రోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది.భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి



బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

## ఉగ్రవాదుల మారణ హోమం..

# హిందువులపై లక్ష్యబద్ధ దాడులు!

### - ఇది మతపరమైన ఉగ్రవాదానికి పరాకాష్ట!- ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి- సారా కుమార్ గౌడ్,బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్, వికారాబాద్ జిల్లా కో-ఇంచార్జి, తెలంగాణ



రంగారెడ్డి జిల్లా బ్యూరో / ఏప్రిల్ 23/( తెలంగాణ పత్రిక, ప్రతినిధి రాజమౌళి రవీందర్ గౌడ్) జమ్మూ కాశ్మీర్‌లో మంగళవారం జరిగిన హిందువులపై ఉగ్రదాడిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది మానవతను మరిచిపోయిన, దేశభక్తికి విరుద్ధమైన ఉగ్రవాదుల దారుణ ప్రవర్తనకు ఉదాహరణ. కేవలం హిందువులనే లక్ష్యంగా చేసుకుని, ముస్లింలను వదిలిపెట్టిన విధానం ఎ ఇది పూర్తిగా మతపరమైన ఉగ్రవాద చర్య అని స్పష్టంగా తెలిపోతోంది. ఈ దాడి యాదృచ్ఛికం కాదు,ఇది పక్కా పన్నాగం. మన దేశంలో మనకే రక్షణ లేకుండా చేస్తున్న ఈ మతతత్వ దుష్టశక్తులను కేంద్ర ప్రభుత్వం వెంటనే కూకటివేళ్లతో అణిచివేయాలి.ఓటు బ్యాంకుల కోసం "లౌకికవాదం" పేరిట హిందుత్వాన్ని అవమానించడమే కాకుండా, ఇటువంటి ఘాతకాలకు వేదికలూ కల్పించడం ఊహించదగిన విషయం కాదు. ప్రశ్నించాలి ఎ హిందువుల ప్రాణాలకు విలువ లేదు అన్నట్టేనా? దేశం మొత్తం మతపరమైన మౌలికవాదానికి బలైపోతుందా? ఇలాంటి అమానవీయ ఘటనలు మళ్లీ జరగకూడదంటే, హిందువులంతా ఒక్క తాటి మీదికి రావాలి. మతతత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం కలిగి ఉండాలి. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. ఈ దాడికి పాల్పడ్డ వారిని ఒక్కొక్కరినీ పట్టుకుని ఉక్కుపాదంతో నలిపేయాలి. ఈ మారణహోమంలో అమాయకంగా ప్రాణాలు కోల్పోయినవారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందించాలి. ఇది కేవలం హిందువుల సమస్య కాదు ఎ భారతదేశ భద్రతకు పరీక్ష! ఇక చాలు! చర్యలు తీసుకోండి!

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభలకు

# ఆ సంఘం మాజీ నాయకులకు ఆహ్వానం

### - వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని మనవి.- మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు. సిద్దుల రవి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఈనెల 25,26, 27 న ఖమ్మం లో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మాజీ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం అందిందని రెండో రోజు 26 న భక్త రామదాస కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుంచి పూర్వ నాయకులతో సభ ఉంటుంది అని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త, సిద్దెల రవి పేర్కొన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన ప్రతి నాయకుడు ఆ సభలో పాల్గొని, గత ఉద్యమ పంథా అనుభవాన్ని, ప్రస్తుత నాయకత్వానికి తెలపడంతోపాటు, నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు రాబోయే సవాళ్ళను ఎదుర్కొనే బలమైన విద్యార్థి ఉద్యమ నిర్మాణ రూపకల్పనకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఆ సంఘం మాజీ నాయకులతో ఈ ప్రత్యేక సభ ఏర్పాటు



చేయడం జరిగిందని సిద్దెల రవి అన్నారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి వెంకట్, ఏం సాయిబాబా, రాష్ట్ర మాజీ నాయకులు సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొంటారని సిద్దెల రవి తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైల్లో అఘోరి



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... చీటింగ్ కేసులలో రిమాండ్ విధించడంతో అగోరి ఆలియాస్, శ్రీనివాస్ ను సంగారెడ్డి జిల్లా కందిలోని సెంట్రల్ జైలుకు బుధవారం తరలించారు. ఓ చీటింగ్ కేసులో అఘోరని చేవెళ్ల కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. తదనంతరం అగోరికి 14 రోజులపాటు రిమాండ్ విధించడంతో కందిలోని సెంట్రల్ జైలుకు తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు జైలులో రిమాండ్ కు తరలించినట్లు జైలు పర్యవేశకులు సంతోష్ రాయి తెలిపారు. ఈ అగోరి పలు జిల్లాలో తిరుగుతూ ఇష్టమైన పనులు చేస్తూ నేను ఆ గోరిని నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ, పలు జిల్లాలలో పలు రాష్ట్రాల్లో తిరిగి ఆఖరికి కోర్టు ద్వారా రిమాండ్ కు వెళ్లడం జరిగినది.

# ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా ఎంపిక చేయాలి

### - సంక్షేమ పథకాల అమలులో బి.ఆర్.ఎస్ చేసిన తప్పిదాలే అధికారపార్టీ చేస్తుంది- సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇండ్లను గ్రామాల్లో లబ్ధిదారులను పారదర్శకంగా ఏర్పాటు చెయ్యాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే అధికారపార్టీ చేస్తుందని సీపీఐ అక్కన్నపేట్ మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ అన్నారు.. బుధవారం రోజున అక్కనపెట మండలం కుందనవానిపల్లి గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈసందర్భంగా భాస్కర్ మాట్లాడుతు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వసంక్షేమ పథకాలను అందేలా చూస్తున్నారని సరైన పేదలకు న్యాయం జరగడం లేదని, ప్రభుత్వ అధికారులు సైతం అధికార పార్టీ నాయకుల ఆలోచనే అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలానే కొనసాగుతుంటే సిపిఐ పార్టీ గా చూస్తూ ఊరుకోబోమని ఎక్కడిక్కడ ప్రభుత్వన్ని అధికారులను ఎండగడుతామని, సరైన పేదలకు సంక్షేమ పథకాలు అందేదాక పోరాడుతామని వారు అన్నారు...రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలకు ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధం కావాలని వారు సూచించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటాలు భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వల్లనే సాధ్యమని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఈ నియోజకవర్గఅభివృద్ధి లో ప్రత్యేక చొరవ చూపించాలని, గౌరవెల్లి ప్రాజెక్టు తర్వితగతిన పూర్తి చేసి నిర్వసితుల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం గ్రామశాఖ కమిటీ ఎన్నుకున్నారు..గ్రామ శాఖ కార్యదర్శిగా బొల్లం రమేష్ ని, సహాయ కార్యదర్శి గా వేల్పుల సంపతీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని భాస్కర్ తెలిపారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయండి...

### - మాజీ ఉమ్మడి మెదక్ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య

నంగునూరు, ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ పథకాలతో రైతులను ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం మోసాలను కుట్రలను గమనించి ఈనెల 27 వ తేదీన జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎల్లంకి రవీందర్ రెడ్డి, కుమారస్వామి,



మాజీ ఎంపీటీసీ శివశంకర్, బీ ఆర్ ఎస్ నాయకులు వెంకట్, ఏల్పుల ఐలయ్య, ఓజాలు, గంగుల రవి, లక్ష్మణ్, నరేశ్ గౌడ్, కనకయ్య, మల్లేశం, వేణు, రాములు, రమేశ్, రాకేశ్, సంపత్ పాల్గొన్నారు.

# వరంగల్ రజితోత్సవ సభలో పాల్గొనడం మన అదృష్టం: సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశం...ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించి రైతు ఉత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ ముఖ్య నేతలకు దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ బీహార్ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం జరిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సభకు వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. సభ సమయాన్ని వివరించి ఎప్పుడు బయలుదేరాలి అన్న సమయాన్ని వివరించారు, సభలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వినాధారణపై ఉద్యమ కార్యాచరణ దిశనిర్దేశం చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకం మొదలైందని సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు మళ్ళీ కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కెసిఆర్ బహిరంగ సభ ద్వారా దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది కాంగ్రెస్ బిజెపిలకు నిద్ర పట్టడం లేదు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్జివోస్ మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, సీనియర్ నాయకులు అఖిల్, వేణుగోపాల్ స్వామి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మన ఊరు మన బడి మనందరి బాధ్యత...

భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23:జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల భీమారం ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. భీమారం,దేశాయిపేట,కమ్మరిపేట,మూడు గ్రామాలలో ప్రతి విద్యార్థుల ఇంటికి వెళ్లి తల్లిబిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న ప్రత్యేకతలను వివరించారు. కరపత్రం అందించారు.పాఠశాలలో ఉన్న వసతులు అయిన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, గ్రంథాలయం, డిజిటల్ విద్య, విశాలమైన తరగతి గదులు ,ఐ ఎఫ్ పి లతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తరగతి గదిలో పాఠ్యాంశాల బోధన మరియు ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన వివిధ స్కాలర్షిప్ల గురించి ఉపాధ్యాయులందరూ ఇంటింట ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్ మాట్లాడుతూ మన పాఠశాలలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పించినదని, అన్ని సబ్జెక్టులలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం నిరంతరం విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేయడం జరిగింది. చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ విలువైన అవకాశాలను ఉ



పయోగించుకోవాలి అని ప్రైవేట్ పాఠశాలలకు పంపి తమ యొక్క డబ్బులు కోల్పోవద్దని తెలిపారు. తమ వద్ద అనుభవం కలిగిన, నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయ బృందం ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్,నజీమా భేగం, నరేందర్,అప్సర్,రమేష్, నీలిమ,సంధ్యారాణి,జయశ్రీ, తిరుమలేష్,నవ్య,పాల్గొన్నారు..

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల

### ఘనంగా శ్రీ చైతన్యలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు-అబాకస్ విద్యార్థులకు గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్ సర్టిఫికెట్స్ ప్రధానం




వెల్గటూర్ ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు, పాఠశాలలో విద్యార్థులు రైతుల గురించి ,డాక్టర్ గురించి ,సైనికుల గురించి చేసిన నాటకం దానికి సంబంధించిన విద్యార్థుల విన్యాసాలు పలువురుని అకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ మా పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు, శ్రీ చైతన్య అంటే సాంస్కృతి కార్యక్రమంలో నిలయం అని తెలిపారు, ఎలాంటి ప్రోగ్రామ్ చేసిన అబాకస్ విద్యార్థుల సర్టిఫికెట్స్ గురించి కావచ్చు, కిండర్ గార్డెన్ కావచ్చు ,కరాటే కావచ్చు, చిల్డ్రన్స్ డే, ఏ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించిన అదనంగా తల్లిదండ్రుల నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పాఠశాల అది ఏదైనా ఉంది అంటే శ్రీ చైతన్య పాఠశాల మాత్రమే మీ అందరి కృషి ఇలాగే కొనసాగితే మా పాఠశాల లో ఉన్నత పాఠశాల స్థాపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అబాకస్ విద్యార్థులకు అబాకస్ సర్టిఫికెట్స్ గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, వారి ప్రోగ్రెసునుకరస్పాండెంట్ టీచర్లు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి శహిదొద్దిన్, వైస్ ప్రిన్సిపల్ ఏ.జ్యోతి, పాఠశాల టి పి టీచర్ మమత, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, శ్రావణి, సమత, అంజలి, కార్తిక, నవ్య,వి.శిరీష, సాహితి, జి. శిరీష,స్వప్న, సువర్ణ, అనూష, అండాలు, మంజు భార్గవి, రజిత, మల్లీశ్వరి, శ్రీలేఖ, వనజ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్ సుంకాల దాడిపై ఇండియా ఎలా స్పందించాలి?

తాను ప్రతిపాదించిన సుంకాల హెచ్చింపును ట్రంప్ 90 రోజులపాటు వాయిదా వేశాడు. ఇండియా, ఇతర దేశాలు వెంటనే ట్రంప్ సుంకాల దాడికి స్పందించనవసరం లేదనుకున్నా, 90 రోజుల తర్వాతనైనా స్పందించాలి కదా. ఇదేమీ ముగిసిపోయిన కథ కాదు. తనకు నచ్చిన విధంగా నడుచుకోని ఏ దేశం మీదనైనా సుంకాలను అధికంగా విధిస్తానని ట్రంప్ బెదిరిస్తున్నాడు. అమెరికా ఆధిపత్యాన్ని చెలాయించడానికి సుంకాల పెంపును ఒక ఆయుధంగా వాడుతున్నాడు. మరోపక్క అలా పెంచిన సుంకాల ద్వారా తన దేశంలో ఉత్పత్తి కార్యకలాపాలను పెంచుకోడానికి, అమెరికా వ్యాపార లోటును తగ్గించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. మనం ఇప్పుడు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక కొత్త దశను చూస్తున్నాం. పరిస్థితి అంతా సజావుగానే ఉన్నట్టు ఇండియా వంటి దేశాలు గనుక నటించడానికి పూనుకుంటే అంతకన్నా అర్థం లేని విషయం ఇంకొకటి ఉండదు. ఇక్కడ విధానాలను యథావిధిగా కొనసాగించేద్దాం అని ఇండియా భావిస్తున్నట్టు ఉంది. ఇప్పుడు కొనసాగిస్తున్న విధానాలు దేశంలోని శ్రామిక ప్రజానీకానికి చాలా కష్టాలను తెచ్చిపెట్టాయి. ఆ విధానాలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్న రోజుల్లోనే శ్రామిక ప్రజలు చాలా కష్టాలు పడ్డారు. ఇప్పుడు తాజా పరిస్థితిలో కూడా ఆ విధానాలనే కొనసాగిస్తే దాని వలన వారు మరింత ఎక్కువగా కష్టాలపాలౌతారు. అంతేగాక, అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తనానికి మనం మరింతగా తలొగ్గవలసి వస్తుంది. "యథావిధిగా వ్యాపారం" అంటే ప్రపంచ మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని, దాని నుండి పూర్తి ప్రయోజనాన్ని పొందడానికి ఇండియా వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను నిబంధనలు లేని స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతించాలని, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ మీద నియంత్రణ కొనసాగించకూడదని అర్థం. నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టిన సమయంలో చెప్పినది ఇదే. ఈ వాదన శుద్ధ తప్పు, అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయినప్పుడే ఆ సంగతి స్పష్టం అయిపోయింది. ఇప్పుడు ట్రంప్ ప్రదర్శిస్తున్న తెంపరితనం స్వేచ్ఛా వ్యాపారం అనేది వొట్టి బోగస్ వాదన అని మరీ స్పష్టంగా తేల్చేసింది. నయా ఉదారవాద విధానాలు భారతదేశ ప్రజానీకపు జీవితాలకు, మన దేశ స్వాతంత్ర్యానికి వినాశనకరంగా పరిణమించాయన్న వాస్తవాన్ని ఇప్పుడైనా గ్రహించకపోవడం అంటే అది చాలా ప్రమాదకరం. నయా ఉదారవాద విధానాలను బలపరుస్తున్న కొందరు వాదిస్తున్న తీరు ఇలా ఉంది: ఇప్పుడు అమెరికా, చైనాల నడుమ సుంకాల యుద్ధం నడుస్తోంది గనుక, ఇకముందు కాలంలో వారిద్దరి మధ్యా వాణిజ్యం కొనసాగే అవకాశం లేదు కనుక, అమెరికాతో వాణిజ్యం నడపడానికి చైనా స్థానాన్ని భారతదేశం తీసుకోవాలి. ఈ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. ఇప్పుడు అమెరికాతో వాణిజ్యాన్ని నడపాలంటే మన దేశం ట్రంప్‌ను సంతృప్తిపరచాలి. అప్పుడు మన దేశం నుండి ఎగుమతులు అమెరికాకు తాత్కాలికంగానైనా పెరగవచ్చు. అయితే, ఇప్పుడు ట్రంప్ సాగిస్తున్న యుద్ధం చైనాను తన వాణిజ్య భాగస్వామిగా ఉండకుండా చేయడానికి కాదు. అమెరికాకు వాణిజ్యంలో ప్రస్తుతం ఉన్న లోటును తగ్గించుకోవడం ట్రంప్ లక్ష్యం. అంటే తాత్కాలికంగా చైనాకు బదులు మనం అమెరికాతో సాగించే వాణిజ్యం ఎంతో కాలం పాటు కొనసాగే అవకాశం లేదు. అయినప్పటికీ, తాత్కాలికంగానైనా ప్రయోజనం పొందాలంటే మనం చైనా స్థానాన్ని ఆక్రమించడానికి తాపత్రయపడే ఇతర దేశాలతో పోటీ పడాలి. ఆ దేశాలతో పోటీ పడి మన రూపాయి విలువను తగ్గించుకోవాలి. ఇప్పటికే మన రూపాయి మారకపు విలువ క్షీణిస్తోంది. అది మరింత హీన స్థాయికి చేరుతుంది. అది కూడా మనం ట్రంప్ విధించిన అధిక సుంకాలకు ప్రతిస్పందించకుండా ఉన్నప్పుడు మాత్రమే. అంటే అమెరికా నుండి వచ్చే దిగుమతుల మీద మనం సుంకాలను పెంచకుండా ఉండాలి. ట్రంప్ మాత్రం తాను పెంచిన సుంకాలను అలాగే కొనసాగిస్తాడు. దీనివలన మన రూపాయి మారకపు విలువ మరింత పడిపోతుంది. మన నయా ఉదారవాద సమర్థకుల సలహాను పాటిస్తే జరిగేది ఇదే. రూపాయి మారకపు విలువ తగ్గిపోతే దాని ఫలితంగా కార్మికుల నిజవేతనాలు పడిపోతాయి. దీనిని ఒక తేలికపాటి ఉదాహరణతో వివరించవచ్చు: ఒక దేశం రూ.220 విలువగల సరుకులను ఉత్పత్తి చేసిందనుకుందాం. అందులో దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.100 అని, కార్మికుల వేతనాల ఖర్చు రూ.100 అని, రూ.20 పెట్టుబడిదారుడికి మిగిలే లాభం అని అనుకుందాం. ఇప్పుడు రూపాయి మారకపు విలువ 10 శాతం తగ్గిందనుకుంటే దాని ఫలితంగా దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.110 అవుతుంది. కార్మికుల నిజవేతనాల స్థాయిగాని, పెట్టుబడిదారుడి లాభం స్థాయిగాని యథాతథంగా కొనసాగితే అప్పుడు కార్మికుల వేతనాలు రూ.110, పెట్టుబడిదారుడి లాభం రూ.22 అవుతాయి. అప్పుడు ఉత్పత్తి అయిన సరుకు విలువ రూ.242 అవుతుంది. ఇది అంతకు ముందు ఉన్న విలువ కన్నా 10 శాతం ఎక్కువ. అయితే ఈ సరుకు విలువ డాలర్లలో లెక్కించినప్పుడు గతంలో ఎంత రేటు ఉండేదో ఇప్పుడూ అంతే ఉండాలి. అలా ఉండాలంటే పెట్టుబడిదారుడి లాభం వాటా కాని, కార్మికుల వేతనాల వాటా కాని లేదా రెండూ కాని తగ్గాలి. పెట్టుబడిదారీ సమాజంలో లాభం ఎంత ఉండాలనేది నిర్ణయించుకునేది పెట్టుబడిదారుడే. కనుక తన లాభాన్ని తగ్గించుకోడు. ఇక మిగిలింది కార్మికుల వేతనాలు మాత్రమే. వాటిని కార్మికులు నిర్ణయించగలిగే స్థితి లేదు. అందుచేత అనివార్యంగా కార్మికుల నిజ వేతనాలు తగ్గిపోతాయి. అదే సుంకాల విషయంలోనైతే వాటిని కొన్ని ఎంపిక చేసిన సరుకుల మీద మాత్రమే విధిస్తారు కనుక దిగుమతి చేసుకునే ఇన్‌పుట్స్ మీద సుంకాలను పెంచకపోతే కార్మికుల వేతనాలు తగ్గకపోవచ్చు. నయా ఉదారవాద సమర్థకులు ట్రంప్ సుంకాలను పెంచినా, మనం పెంచకుండా ఉండాలని, మన రూపాయి మారకపు విలువను తగ్గించుకుని వాణిజ్యాన్ని కొనసాగించాలని అంటున్నారు. అంటే వీరు పరోక్షంగా కార్మికుల నిజవేతనాలను మరింత తగ్గించాలని సూచిస్తున్నారన్నమాట. ట్రంప్ విధించే అధిక సుంకాలకు మూల్యం కార్మికులు చెల్లించాలని వీరంటున్నారు. ట్రంప్ మొత్తంగానే తన దిగుమతులను తగ్గించుకుని తన దేశంలోనే ఉత్పత్తులను పెంచుకోవాలని అనుకుంటున్నది ఆచరణ రూపం దాల్చితే%౯%మనం రూపాయి మారకపు విలువను తగ్గించుకున్నప్పటికీ, మన దేశం నుండి ఎగుమతులు పెద్దగా పెరిగేది ఏమీ ఉండదు. అంటే ఉపాధి అవకాశాలు అదనంగా కలిగేవి ఏమీ ఉండవు. మన రూపాయి విలువను తగ్గించుకుని చౌకగా అమెరికాకు ఎగుమతులు చేసినా, అక్కడ వాటిని కొనేవారు పెరగనప్పుడు ఇక్కడ మన ఉపాధి అవకాశాలు ఉన్నవి కూడా తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అమెరికాతో చైనా ఇంతవరకూ సాగించిన వాణిజ్యం స్థానంలోకి చొరబడడానికి ప్రయత్నించే వివిధ దేశాలు తమ తమ కరెన్సీల మారకపు విలువలను తగ్గించుకోడానికి సిద్ధపడినప్పుడు వాటి నడుమ ఒక పోటీ నెలకొంటుంది. అప్పుడు ఇండియా కూడా వాటితో పోటీ పడాల్సి వుంటుంది. ఇలాంటి పోటీలో రూపాయి మారకపు విలువ పడిపోబోతోందని అంచనా వేసే స్పెక్యులేటర్లు ముందుగానే మన దేశం నుండి తమ సంపదను వేరే ప్రాంతాలకు తరలించడం మొదలుపెడతారు. దానివలన రూపాయి విలువ మరింత పడిపోతుంది. అది కార్మికుల జీవితాలను మరింతగా దుర్భరం చేస్తుంది.

## తెలంగాణ గిరిజన బాలికల గురుకుల విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు



వేములవాడ,ఏప్రిల్,23, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణం లోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్(ఐసీఐ) రీజినల్ ప్రెసిడెంట్ శ్రీ కుతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వెళుతున్నారు సెలవులు 50రోజులు ఉన్నాయి కాబట్టి విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కరిలో ఒక్కో రకంగా ఉంటుంది. కాబట్టి ఈ సెలవుల సమయం లో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అని ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో అవే పనులు చేస్తారు అని దానికి సంబంధించిన విషయాలు ఎక్కువ తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారు అని అన్నారు. ఎప్పుడు అయితే ఒక సరి అయిన లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకొంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారు అని అన్నారు.విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమి ఉండదన్నారు. ప్రస్తుతం పరిస్థితులలో చాలా మంది తమకు ఉన్న సమయాన్ని వారికీ అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం వేస్ట్ చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మరిచిపోకుండా హాలిడేస్ తరువాత కొత్త తరగతి లోకి అడుగు పెడుతారు కాబట్టి ఈ సెలవుల సమయం లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ మాట్లాడుతూ సెలవుల సమయం లో తల్లిదండ్రుల కు చెదోడు వాదోడు గా ఉండాలని అమ్మ కు ఎప్పుడు సహాయం చేస్తూ ఉండాలన్నారు. బంధువులు, పెద్దలు మేచ్చుకునేలా తయారు అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ మేడం తో పాటు అధ్యాపకురాళ్లు , ఉపాధ్యాయులు హాజరు అయి ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి, ఐసీఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ ని సన్మానించి సత్కరించారు.

## భూ భారతి చట్టం తో రైతులకి బహుళ ప్రయోజనాలు:సూర్యాపేట జిల్లా కలెక్టర్



మఠంపల్లి, ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక) రైతులకి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూ భారతి చట్టం రూపొదించారాని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వి ఆర్ ఎస్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం - 2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు. ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు. భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వికేంద్రీకరణ ) చేయడం జరుగుతుందన్నారు. గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారం అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు. సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్ మంగా, ఎంపిడిఓ జగదీష్, డి టి బాలరాజు, పి ఎ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ బాబు నాయక్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు దిమ్మతిరిగేలా వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభ కు కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిపోదాం.

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి. మండల కేంద్రంలోని. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు గృహము లక్ష్మీదేవిపల్లిలో మండల టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది... ఈ సందర్భ ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమా రాఘవ మాట్లాడుతూ ఎంతమంది కుట్రలు, కుతంత్రాలు పన్నినా తెలంగాణను సాధించిన త్యాగశీలి కెసిఆర్ మాత్రమేనని కెసిఆర్ తెలంగాణకు రక్ష అని అన్నారు..ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను తుంగలోతొక్కి మాటల గారడీలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని, పది లక్షల మందితో వరంగల్ సభ మునుపు ఎప్పుడూ జరగని సభగా గుర్తింపు పొందుతుందని అన్నారు.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారం లోకి రావటం, కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావడం ఖాయమని అన్నారు..ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఉర్దుఘర్ చైర్మెన్ అన్వర్ పాషా, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైప్స్ మునీర్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చెర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుడ్య ప్రసాద్, హెమాలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెకానిక్ సురేష్, శ్రీను, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

## భవన నిర్మాణ కార్మికులను బలి చేస్తూ... ప్రభుత్వం తంబు తంత్రం ఆపాలి!

### బయోమెట్రిక్ తంబు సిస్టం రద్దు చేయాలి :ఏఐటీయూసీ



శంషాబాద్/ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక:"కడుపు నిండాలంటే చెమట ఒలకాల్సిన శ్రమికులపైం ఇంకెన్ని ప్రయోగాలు? శ్రమజీవులపై ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోంది!" అంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విరుచుకుపడ్డారు ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం. నరసింహ.,గత రెండు రోజులుగా నిర్వహించిన నాల్గవ రాష్ట్ర మహాసభ ముగింపు సందర్భంగా బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో, ఆయన మాట్లాడుతూం "బయోమెట్రిక్ తంబు సిస్టం పేరుతో వేలాది కార్మికులను సంక్షేమ పథకాల నుంచి బహిష్కరిస్తున్నారు. ఇది కార్మికుల ఆకలి మీద కత్తిపోటు. తక్షణమే ఈ విధానం రద్దు చేయాలి. లేకపోతే కార్మికుల గళం రోడ్డెక్కి ప్రభుత్వాన్ని కుదిపేస్తుంది," అంటూ హెచ్చరించారు. ప్రభుత్వ వైఫల్యాలపై సభలో 22 కీలక తీర్మానాలు ఆమోదం పొందాయి. అవి లేబర్ అడ్డాల వద్ద శౌచాలయాలు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాల కల్పన.వలస కార్మికుల చట్టాన్ని కఠినంగా రూ. 6 నుండి 10 లక్షల ఎక్స్ గ్రేషియా నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ప్రభుత్వం జోక్యం పని ప్రదేశాల్లో తప్పనిసరిగా సేఫ్టీ పరికరాల అమలు.కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించకుండా కాపాడాలికేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలి"కార్మికుల హక్కుల కోసం పోరాటం ఊపందుకుంటుంది. ప్రభుత్వం కనీస అనుభూతి కలిగి తక్షణమే తంబు సిస్టం ఉపసంహరిం చకపోతే... ఇక మేము సమరానికి సిద్ధం," అని నరసింహ హెచ్చరించారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ: అధ్యక్షుడుగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్,కార్యనిర్వాహక అధ్యక్షుడుగా గన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి. విలేకరుల సమావేశంలో పాల్గొన్న నేతలు:ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు, రాష్ట్ర కార్యదర్శులు కమతం యాదగిరి, మల్లికార్జున్, శివశంకర్, ఎస్. మల్లేష్, కోశాధికారి కన్యనరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న నీలం మధు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 23,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పర్యటించారు. కుకునూరుపల్లి కాంగ్రెస్ నాయకులతో కాసేపు ముచ్చటించిన అనంతరం మండలం కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ఆరు గ్యారంటీల అమలు దిశగా రేవంత్ సర్కారు అడుగులు వేస్తుందన్నారు. తెలంగాణలో ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించే సాహసోపేతమైన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీస్కుందన్నారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు చేసిన నీలం మధుని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలం శివ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, గ్యారమైన స్వామి, ప్రభాకర్, బాబు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో న్యాయవాదుల రాస్తారోకో




సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..జమ్ము కాశ్మీర్ లో పలాఫర్డ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ప్రధాన రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పర్యాటకులపై కాల్పులు జరపడం సరికాదని తెలిపారు. జమ్ము కాశ్మీర్లో ఇలాంటి నేరాలు జరగడం సాధారణమైనప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పర్యాటకులపై కాల్పులు జరపడం వారి యొక్క హక్కు కాదని ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏది ఏమైనా పర్యాటకులపై కాల్పులు జరపడం సరికాదు కాబట్టి అక్కడున్న ప్రభుత్వం ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మంజుల, సుభాష్ చంద్ర పాల్గొన్నారు.

## పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విరబూసిన విద్యా కుసుమాలు



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 23 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)ఇంటర్ ఫలితాలలో పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ ఇంటర్ ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు లింగంపల్లి వర్షిత్ 433, ఏ .మౌనిక 422 , ఎంపీసీ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు ఏం జస్వంత్ 978, ఎస్కే షరీఫ్ 930, ప్రథమ సంవత్సర బైపీసీ నుండి జి ఉదయశ్రీ 358 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ సత్యనారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంచి మార్కులు సాధించటం పట్ల కళాశాల అధ్యాపకులు,వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సీనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ కార్యవర్గం

వేములవాడ,ఏప్రిల్,23, తెలంగాణ పత్రిక.వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, నాయిమా నాసారి పాల్గొన్నారు.



## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మట్టా దయానంద్



పెనుబల్లి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, భువనపాలెం గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వరరావు (లేటు) – మంగ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని కాబోయే వధూవరులు లక్ష్మీ ప్రసన్న– వంశీ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయ కులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో మైనార్టీ రెసిడెన్షియల్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 23 :– ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజీ బోథ్ (ఇచ్చోడ) లో ఇంటర్మీడియట్ రిజల్ట్ 90% ఉత్తీర్ణత సాధించినట్లు.... ఇందులో సిఇసి సెకండియర్ టాపర్ షేక్ లాదిన్,1000 / 912 మార్కులు సాధించారు. హెచ్ఈసి సెకండియర్ టాపర్ షేక్ నవీద్ 1000/ 935 మార్కులు సాధించారు. హెచ్ఈసి ఫస్టియర్ టాపర్ రామెల్లి వార్ రహుల్ 500 / 410 మార్కులు సాధించారు. సీఈసీ ఫస్టియర్ టాపర్ షేక్ అయాన్ 500 / 360 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ యూనిస్ సలీం తెలిపారు.

## వీరన్న పేటలో బడిబాట కార్యక్రమం



చేర్యాల ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) చేర్యాల మండలం వీరన్న పేట గ్రామంలో ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు నమోదుకు తల్లిదండ్రులతో కలిసి గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు అనంతరం ప్రధానోపాధ్యాయుడు జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి నాణ్యమైన విద్య లభిస్తుందని ఎవరు ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి ఆర్థికంగా నష్టపోద్దని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, ప్రభాకర్ రెడ్డి ,చంద్రమౌళి, జీవిత విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు

## హజ్ యాత్ర వెళ్ళే జహీరాబాద్ అసెంబ్లీ మైనార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక) రంజోల్ గ్రామంలోని జామా మసీదులో బుధవారం రోజున జహీరాబాద్ నియోజకవర్గం నుండి హజ్ యాత్ర వెళ్ళే ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షులు జమిలాలోద్దిన్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అక్బర్,మాజీ కోప్షన్ మెంబర్ హర్షద్ పటేల్ ఇమామ్ పటేల్ బర్కత్ మరియు నియోజకవర్గ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు

## పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమనికి అధిక ప్రాధాన్యత

సిరిసిల్ల, ఏప్రిల్ 23,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది హెల్మెట్ అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిత్యా విధులలో బిజీగా ఉండే పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని,విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండు విధులు నిర్వహించాలని,అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని డ్యూటీలు నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, గ్రిహమ్ హౌసింగ్ ఫైనాన్స్ యాజమాన్యం , సిబ్బంది ఉన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోషన్ పక్వడా, బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం

నార్సింగి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక : మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత అధ్యక్షతన పోషన్ పక్వడా, బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా శిశువు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, పోషకాహార లేమి వలన కలిగే నష్టాలు, ఆడపిల్ల ల పైన జరిగే అఘాయిత్యాలు, బాల్య వివాహాలు,1098, 181 హెల్ప్ లైన్ నెంబర్లు, డ్రగ్స్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించారు.గ్రాడ్యుయేషన్ డే, శ్రీమంతాలు, అన్నప్రాసన, ప్రీ స్కూల్ పిల్లల చేత కార్యక్రమాలు నిర్వహించి, కిషోర బాలికలకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.న్యూట్రిషన్ స్టాళు ,, ప్రీ స్కూల్ స్టాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్, మహిళా సాధికారత జిల్లా కో – ఆర్డినేటర్



సంతోష, సామాజిక విద్యావేత్త లక్ష్మి ప్రసన్న, ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## శంకాపూర్ లో జై బాపూ జై భీమ్

# జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



నార్సింగి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పర్సా శంకర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ, టీపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ పాల్గొన్నారు. యాత్రలో భాగంగా గ్రామంలో పాదయాత్ర చేస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాల కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజా గౌడ్ ఇతర నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా తీసుకుంటున్న నిర్ణయాలను మానుకోవాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ పౌరుని భాధ్యత అని, రాజ్యాంగ పరిరక్షణ కు అందరూ పూనుకోవాలని పిలుపును ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రజలకు తెలియ చేయడానికి ఊరు ఊరు, వాడ వాడ, గడప గడపకు వెళ్లి రాజ్యాంగం ఆవశ్యకతను వివరిస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆనాడు ఐదు వేల మంది స్వాతంత్ర సమరయోధుల తో కలిసి జవాహర్ లాల్ నెహ్రూ హెరాల్డ్ పత్రికను స్థాపించిందని తెలిపారు. ప్రజల గొంతుకను బ్రిటిష్ ప్రభుత్వానికి చేర వేయడానికి ఆనాడు తీసిన పత్రిక నష్టాల్లో ఉండడం తో పత్రికను కాంగ్రెస్ పార్టీ ఆదుకోవడం కోసం చేసిన సహాయాన్ని నేడు విమర్శించడం, దేశ స్వాతంత్ర సంగ్రామం లో అన్ని విధాలుగా పాల్గొన్న గాంధీ కుటుంబం పై పెట్టిన కేసులను విరమించుకోవాలని, లేక పోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలు గాంధీ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని కొనియాడారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్, నాయకుడు రాజేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, ఫిషర్మన్ అధ్యక్షుడు సుధాకర్, మోతీలాల్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు అనుముల సునీత, పార్సా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమాయకులపై ఉగ్రవాదుల

# కాల్పులు క్షమించరాని నేరం

### - నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్- పహల్గాం కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



రంగారెడ్డి జిల్లా బ్యూరో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) శ్రీనగర్,జమ్మూ కశ్మీర్లోని పహల్గాంలో బైసరన్ మైదానంలో మంగళవారం చోటుచేసుకున్న ఉగ్రవాదుల కాల్పుల ఘటనపై నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక పర్యాటకులపై జరిపిన ఈ దాడిని ఆయన,క్షమించరాని అఘాయిత్యం"లిగా పేర్కొన్నారు."ఉగ్రవాదులు అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనడం నిస్సహాయత,దౌర్భాగ్యానికి నిదర్శనం. ఇటువంటి క్రూర చర్యలు భారతదేశం శాంతిని భంగపెట్టలేవు. దేశ ప్రజలంతా పంజా బిగించి ఉగ్రవాదాన్ని తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు,అని గౌడ్ తెలిపారు.భారతదేశం ధైర్యంగా ఎదుర్కొంటుంది"రక్తపాతంతో రాజకీయాలను ముందుకు నడిపించాలన్న ఆలోచన సిగ్గుచేటు. దేశంలో సర్వమత సౌభ్రాతృత్వం, సమగ్రతను కాపాడటానికి ప్రతి పౌరుడు సిద్ధంగా ఉన్నాడు. భారత ప్రభుత్వం సైనిక బలాన్ని వినియోగించి ఇలాంటి దాడులకు మూలం నరికేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి," అని ఆయన హితవు పలికారు.మృతుల కుటుంబాలకు పరామర్శ ఈ దాడిలో మృతి చెందిన పర్యాటకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేయాలని గౌడ్ డిమాండ్ చేశారు.

## హజ్ సొసైటి ఆధ్వర్యంలో

# హజ్ యాత్రికులకు మెడికల్ క్యాంప్

### డీఎంహెచ్ డాక్టర్ నరేందర్ రాథోడ్



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 23 :– ఆరోగ్యం కాపాడుతు హజ్ యాత్రను యాత్రీకులు విజయవంతంగా పూర్తి చేసుకోవాలని డీఎంహెచ్ డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. బుధవారం టీఎన్జీవోస్ హెూంలో ఆదిలాబాద్ హజ్ సొసైటి ఆధ్వర్యంలో హజ్ యాత్రికులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అథితిగా హాజరై యాత్రికులకు ఆరోగ్య సుత్రాలను వివరించారు. అనంతరం వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా టిఎంహెచ్ఓను సొసైటి తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ వైసీ శ్రీనివాస్, హజ్ సొసైటి అధ్యక్షుడు షాహిద్ అమ్మద్ తవక్కల్, మహ్మద్ ఆసీఫ్, వైద్యులు సయిద్ ఆన్సారి, ఇర్ఫాత్, సాయినాథ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ... జిల్లా నుంచి 63 మంది యత్రీకులు హజ్ కు వెల్తున్నారన్నారు. వారికి మెడికల్ క్యాంప్ నిర్వహించి వ్యాక్సినేషన్ చేయడం జరిగిందన్నారు. యాత్రీకులు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బీపీ షుగర్ ఉన్న వారు వారి మందులను వెంట ఉంచుకోవాలన్నారు. వైద్యులు చెప్పిన సూచనలు పాటిస్తూ మందులను సమయనుసారంగా వేసుకోవాలన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకుంటు యాత్రను విజయంతంగా ముగించుకొని రావాలని ఆకాంక్షించారు.

## జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ లో

# ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలి

### భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు కనీస సౌకర్యాలను కల్పించడం లేదని ఆరోపించారు. పని ప్రదేశంలో తాగడానికి నీళ్లు లేక, సేద తీరేందుకు టెంట్ సౌకర్యం లేక కూలీలు ఎండలోనే మండిపోతున్నారని పనిచేసిన పేమెంట్ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కూలి డబ్బులు చెల్లించక పోవడంతో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో అంకుబాబుకు



పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుణ్యానాయక్. కవిత. కళ. చిట్టమ్మ. షిఫియా తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23( తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం కొత్తూర్ డి. గ్రామంలోని ఓం కన్వెన్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన వెంకటాపూర్ గ్రామం బండని శ్రీనివాస్ సోదరి, నారాయణ సోదరుని వివాహా వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరు లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ వివాహా వెడుకల్లో మాజీ ఎంపీటీసీ లు మాణయ్య గౌడ్, రాజు,మాజీ సర్పంచ్ శంకర్, పాత్రికేయులు సుధాకర్, వెంకటేశం,చెంగల్ జైపాల్, రాజశేఖర్,ఆంజనేయులు, పాల్గొన్నారు

## 'భూ భారతి చట్టం' పై అవగాహన సదస్సు




మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 23, (తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం 2025 గురించి రేపు శుక్రవారం ఉదయం 8 గంటలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మునగాల మండల తహసిల్దార్ ఆంజనేయులు ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు కోదాడ శాసన సభ్యురాలు ఎన్. ఉత్తమ్ పద్మావతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ లాల్ నంద పవర్ పాల్గొంటారు. కావున మునగాల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు హాజరై, విజయవంతం చేయాలని తెలియజేశారు.

## రజితోత్సవ సభను విజయవంతం చేయాలి

### పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



సదాశివపేట,ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక ) ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విరక్తి ఏర్పడి ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెతి పోస్తున్నారు. కెసిఆర్ భాహిరంగ సభ ద్వారా దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుందన్నారు. కెసిఆర్ సభ కోసం ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారన్నారు. కెసిఆర్ ప్రజల మనిషి అని ప్రజల మంచి కోసం ఎంత దాకా అయినా పోరాడుతారన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చిన రైల్వే జి.యం



"తెలంగాణ పత్రిక పతినిధి ఖమ్మం:దంసలాపురం దగ్గర గేట్ నెంబర్ 106 అండర్ బ్రిడ్జి నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉండటం వలన స్థానిక రైతులు పరిసర గ్రామ ప్రజలు ఇబ్బంది పడటం ప్రత్యక్షంగా చూసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఈరోజు జనరల్ మేనేజర్ సౌత్ సెంట్రల్ రైల్వే వారిని కలిసి వినతిపత్రం సమర్పించి త్వరిత గతిన అండర్ బ్రిడ్జి నిర్మాణం నిర్మించాలని కోరడం జరిగింది స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ సంబంధిత చీఫ్ ఇంజనీర్ తదితర అధికారులతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభంచవలసిందిగా ఆదేశించారు అదేవిధంగా ఇంతకముందు ప్రతిపాదించిన డోర్నకల్ –మిర్యాలగూడెం, డోర్నకల్–గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చి డోర్నకల్–వెన్నారం మరిపెడ మోతే ద్వారా వెళ్ళటానికి ఇంతకు ముందు ప్రతిపాదించిన పనులు పై చర్చించారు అదేవిధంగా గతం లో రద్దు చేసిన రైళ్లను తిరిగి పున:రుద్ధరించాలని ఖమ్మం, బోనకల్, ఎర్రుపాలెం మరయు డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళే మార్గంలో గాంధీనగర్ స్టేషన్ లో రైళ్లను నిలుపుదల చేయాలని రైల్వే జీఎంని కోరండం జరిగింది.

# భూభారతి చట్టం దేశానికి ఆదర్శం

## అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### శాసనసభ్యులు వేముల వీరేశం- ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 23: భూ భారతి ద్వారా రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, కేతేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా, వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు .అంతేకాక భూ భారతిలో ప్రతి సంవత్సరం రికార్డులను అప్డేట్ చేయడమే కాకుండా, భద్రపరచడం జరుగుతుందన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని అన్నారు . అధికారులు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అలాగే రైతులు సైతం భూ భారతి చట్టం అమలులో అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూముల సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని, భూ భారతి చట్టం దేశానికి ఆదర్శం కానున్నదని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు .చట్టంలో మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .భూ భారతి వల్ల కేతేపల్లి మండలంలో రైతులకు న్యాయం జరుగుతుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. 99 శాతం కేసులు భూ భారతిలో తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని, ఇవి కూడా ఉచితంగానే పరిష్కారం అవుతాయని, ఎవరు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన



అవసరం లేదన్నారు. రికార్డులను సవరించే అవకాశం భూ భారతి లో ఉందని, మ్యుటేషన్లు 30 రోజుల్లో అవుతాయని, ఒకవేళ కాకపోతే ఆటోమేటిక్ గా 31 రోజు అవుతుందని తెలిపారు.కింది స్థాయి నిర్ణయాన్ని పై స్థాయిలో అప్పీల్ అవకాశం భూ భారతిలో ఉందన్నారు. జాతీయ రహదారి పై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు వెంటనే జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టుకు లేఖ రాస్తామని తెలిపారు. అలాగే కొప్పోలు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం విషయమై క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి ,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి లు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి, తదితరులు మాట్లాడారు.

## భూ భారతి చట్టంపై శుక్రవారం మండలంలో రైతు వేదికలో అవగాహన సదస్సు - తహశీల్దార్ షేక్ కరీం



నార్సింగి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని తహశీల్దార్ షేక్ కరీం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 14 న కొత్తగా తెచ్చిన భూ భారతి చట్టం పై ఈ నెల శుక్రవారం 25 న మండలంలో రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా పాల్గొని రైతులకు కొత్త చట్టం పై అవగాహన కల్పిస్తారని అన్నారు.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని,అవగాహన సదస్సుకు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ముఖ్యంగా రైతులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని తహశీల్దార్ షేక్ కరీం కోరారు.

## ఆర్మీకి ఎంపికైన యువకునికి సన్మానం



నంగునూరు, ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లి నుంచి భారత సైన్యంలో ఉద్యోగం పొందిన బండి శ్రీనివాస్ గ్రామస్తులు బుధవారం సన్మానించారు. మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మ్యాక కనకయ్య, పబ్బతి రాజిరెడ్డి, ఏల సంపత్ రెడ్డి, తగిరెడ్డి వెంకటరెడ్డి, ఆకుబత్తిని రాము, నారోజు బ్రహ్మచారి, తదితరుల ఆధ్వర్యంలో కొండంరాజు పల్లి గ్రామస్తులు బండి శ్రీనివాస యాదవ్ తో పాటు అతని తండ్రి బండి పెద్ద తిరుపతి ఘనంగా సన్మానించారు. దేశానికీ సేవ చేసి తల్లిదండ్రులకు, గ్రామానికి గుర్తింపు తీసుకురావాలని కోరారు.

## చౌటపల్లి బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



మఠంపల్లి, ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చౌటపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వీరం రెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులుగా ఎస్ కె. నాగులు మీరా ప్రధాన కార్యదర్శి గుండెపంగు నరసింహారావు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ ఎం పి టి సి మద్ది హుస్సేన్ రెడ్డి, కంచాల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ గుండెపంగు కృష్ణవేణి నరేష్,ఇరిగల వెంకట రెడ్డి,అయితే గాని వీరబాబు గౌడ్,పేరం కొండలు,పత్తి వీరయ్య,ఇరిగేల గోపాల్ రెడ్డి,రెడ్డి మల్ల కొండలు,మేరిగ నర్సయ్య,గుండెపంగు శ్రీను,గుండెపంగు సుధాకర్,అయితే గాని నరేంద్ర, గుండెపంగు ఏసోబు, కందుల కిరణ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో భర్త మరణం

నిర్మల్ - ప్రతినిధి - ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక :బుధవారం రాచాపూర్ గ్రామ చివరిలో సరస్వతి కెనాల్ వద్ద ముఠాపూర్ గ్రామానికి చెందిన పులి పెద్దన్న %ం/శీ% రాములు, వయస్సు.32 సంవత్సరాలు వృత్తి. కూలీ అతని మృతదేహం లభ్యమైయింది, మృతుని కుటుంబ సభ్యులని వివరాలు అడిగి తెలుసుకునగా ఐదు సంవత్సరాల క్రితం మృతునికి శాంతినగర్ కి చెందిన లక్ష్మితో వివాహం జరిగింది గత కొన్ని రోజుల నుండి వారిద్దరికి భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేది, అందుకు గాను మృతుని భార్య లక్ష్మి ఆమె తల్లి గారి ఇంటికి వెళ్లి పోయినది. తేది 21.04.2025 నాడు మృతుడు తన భార్యని తోలుకొని వస్తానని అతని భార్య దగ్గర వెళ్ళినాడు అతని భార్య లక్ష్మి మరియు ఆమె బంధువులు కలిసి ఎందుకు వచ్చినవని ఇష్టం వచ్చినట్టు చేతులతో కర్రతో తలపై కొట్టగా మృతునికి తల పైన గాయాలు తగిలినవి,ఎక్కడికైనా వెళ్లి చనిపో లేదా మేమే చంపేసామని అతని చావుకి ప్రేరేపించినారు, మృతుడు వారి వేధింపులు భరించలేక తీవ్ర మనస్తాపానికి గురై సరస్వతి కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు మృతుని తండ్రి పులి రాములు ఇచ్చిన దరఖాస్తు మేరకు మృతుని భార్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెయ్య నైనది మహమ్మద్ మాలిక్ రెహమాన్ లక్ష్మణచందా ఎస్సై



## వివిధ దేశాల సుందరీమణులు పాల్గొనే కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు మే 14వ తేదీన ములుగు జిల్లా పర్యటన కు వస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమం విజయవంతంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుదవారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని రామప్ప ఆలయం, హరిత హొటల్, ఇంటర్ప్రిటేషన్ సెంటర్ లలో జరుతున్న పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని హైదరాబాద్ నగరం లో నిర్వహించే ప్రపంచ సుందరీ పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుండి ములుగు పర్యటనలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించనున్న నేపథ్యంలో రామప్ప పరిసర ప్రాంతాన్ని స్వాగత ఆర్చ్, ఆలయంను లైటింగ్ తొ సుందరికరించి, గ్రీనరీ పెంచాలని, స్వాగత ఏర్పాట్లు, కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రపంచానికి యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం చరిత్రక విశేషాలను తెలియజేసేందుకు లభించిన ఈ అవకాశాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మండల అధికారులు, షో బోట్ ఈవెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈరోజు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ములుగు జిల్లా సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐఏఎస్‌లి ని కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ మరియు పుష్పగుచ్చం తో సన్మానించడం జరిగింది. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేసిన తీర్మానాలను మరియు భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా దశలవారీగా చేపట్టబోయే కార్యక్రమాలను వివరించడం జరిగింది. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉద్యోగుల పట్ల ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జెఎసి చైర్మన్ పోలురాజు, కో కన్వీనర్ వేం యాకూబ్ రెడ్డి, కో చైర్మన్లు జి. ఆదిరెడ్డి, మహమ్మద్ సర్వర్ అహ్మద్, వైస్ చైర్మన్ మక్బూల్ పాషా, డిప్యూటీ కన్వీనర్ మేడి చైతన్య, సెక్రెటరీ ఏ సునీత,



చంద్రశేఖర్, టీ ప్రదీప్, ఎస్ అనిల్ కుమార్, శ్రీవానీ, జి.రమాదేవి, దిలీప్ కుమార్, వి ఉదయ్ కుమార్ రెడ్డి మరియు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేయాలి

### భావండ్లపల్లి యుగంధర్ డిమాండ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్ లోని తెలంగాణ హోంగార్డులను స్వరాష్ట్రానికి బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హోంగార్డుల పక్షాన డిప్యూటీ కమిషనర్ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణకీ వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఎఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా తెలంగాణ స్థానికతకు చెందిన హోంగార్డులు ఆంధ్రప్రదేశ్ లో విధులు , అదే విధంగా తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ హోంగార్డులు పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ స్థానికతకు చెందిన హోంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సెలక్ట్ అయినారు. రాష్ట్ర విభజన జూన్, 2014 తరువాత వారంతా ఆంధ్రప్రదేశ్ లో ఉండిపోయారని, అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగినా, హోంగార్డులను మార్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన హోంగార్డులు పనిచేస్తున్నారని, ఆ కుటుంబాలు తెలంగాణ లో ఉన్నాయన్నారు. దీనివలన వారు ఉద్యోగం ఆంధ్రప్రదేశ్ లో, కుటుంబం తెలంగాణ లో ఉండటంవలన, మానసికంగా, కుటంబపరంగా, డ్యూటికి





హాజరుకావడానికి, రవాణాపరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ కు హోంగార్డ్స్ బదిలీ చేయడానికి అభ్యంతరం లేదని తెలిపినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ స్పందించటంలేదన్నారు. తెలంగాణ హోంగార్డులకు మద్దతుగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీనారాయణ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్, నగేష్,మురళి,విజేందర్,సురేందర్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలి...




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 23 :- ఆదిలాబాద్ పట్టణంలోని నేతాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని బుధవారం సహాయ కార్మిక అధికారి రాజ లింగు ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి, కార్మిక శాఖ సౌజన్యంతో చలివెంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడున్న కార్మికులకు మంచినీటిని అందచేసి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బండారి పోషన్న, పెంటాజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి రాజ లింగు మాట్లాడుతూ... కార్మికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంతో చలివెంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో పని ప్రదేశాల్లో కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండా నుండి రక్షణగా టోపీలు ధరించాలని, వడదెబ్బకు గురికాకుండా మంచినీటిని సేవించాలని సూచించారు.

## మీ సేవా సెంటర్ లో వ్యక్తి వీరంగం ఫర్నీచర్ ధ్వంసం



నార్సింగి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో నీ మీ సేవా సెంటర్ లో ఆధార్ కార్డు విషయం లో గొడవ జరిగి భౌతిక దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అంచనూరి రాజేష్ వృత్తి రీత్యా న్యాయవాది. పట్టణ కేంద్రంలో తన ఆడిస్ తో పాటు తన భార్యకు చెందిన మీ సేవా సెంటర్ నిర్వహిస్తున్నాడు.మంగళవారం మధ్యాహ్నం 3:25 గం ప్రాంతంలో మండలానికి చెందిన ఆకుల బాబాగౌడ్ మీ సేవా సెంటర్ కు ఆధార్ కార్డు తో వచ్చి ఆధార్ కార్డు విషయంలో గొడవకు దిగాడు.రాజేష్ కు అసభ్య పదజాలం తో దూషిస్తూ భౌతికంగా దాడి చేసి సెంటర్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశాడు.రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## టిప్పర్ ఢీకొని ఒకరి దుర్మరణం

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 23 :- ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బుధవారం ఒకరు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ ఘటనపై పోలీసుల వివరాల ప్రకారం.. దేవోళ్ళ నారాయణ(63) అనే రిటైర్డ్ ఉపాధ్యాయుడు మార్నింగ్ వాక్ ముగించుకొని విద్యానగర్ కాలనీలోని తన ఇంటికి స్కూటీపై వెళు తున్నాడు. ఈ క్రమంలో కలెక్టర్ చౌరస్తాలో నారాయణ పక్క నుంచి వచ్చిన టిప్పర్ ముందుకు వెళ్తున్న క్రమంలో నారాయణను ఢీ కొట్టింది. కలెక్టర్ చౌరస్తా మూల మలుపు వద్ద టిప్పర్ వాహనం ఢీ కొట్టిన ఈ ప్రమాదంలో టైర్ల కింద పడి నారాయణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని పోలీసులు తెలిపారు. ఇది ఇలా ఉంటే కలెక్టర్ చౌరస్తాలో తరచు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని.. చౌరస్తా సర్కిల్ను మరింత విశాలంగా పెంచడం, ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్ పెట్టకపోవడంతో ఈ ప్రమాదాలు తరుచూ జరుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విశాలంగా ఉన్న సర్కిల్ను తగ్గించి, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## హెచ్ఎం మనోజ్ కుమార్ చే సరస్వతీ విగ్రహ శంకుస్థాపన

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23 :రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం శ్రీ సరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సాంప్రదాయంగా నిర్వహించారు. 1999 - 2000 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.మనోజ్ కుమార్ తెలుపుచూ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం వి. శివరామ కృష్ణ, ఆర్.అపర్ణాదేవి,కే.సత్యనారాయణ, ఎస్, వెంకటేశ్వర్లు,డి. జయప్రద, ఎం. సునీత, వై. సమ్మిరెడ్డి, పి. శ్రీహరి, ఎస్. సుబ్బరాజు, బి. స్వప్న, వి. యాదయ్య,ఆర్. సరిత, వై. బాలకృష్ణ,జె. మౌనిక, ఎన్. కృష్ణమూర్తి,కే. మనోహర్, టీ. మనిషా,ఎం. భవాని తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

## సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుదవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడానికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహించడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు. ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సమావేశం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23 కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలోనీ ఇప్పా పెల్లి ప్రాథమిక పాఠశాలలో గవర్నమెంట్ స్కూల్ ముద్దు ప్రైవేట్ స్కూల్లో వద్దు అనే కార్యక్రమంలో ఇప్పపెల్లి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు,పోతారం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాల్లు,పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ శిరీష శిరీష హరిప్రసాద్ , ఇప్ప పెల్లి సర్పంచి కోలి నరేందర్ రెడ్డి,పోతారం సర్పంచి ధర్మపురి జలంధర్ పాల్గొని మాట్లాడడం జరిగింది ప్రతి గ్రామంలో వేళలో లక్షల్లో డబ్బులు ఖర్చు చేయకుండా మన గ్రామంలో మన గవర్నమెంట్ స్కూల్లో పిల్లలను చదివిపిద్దాం పిల్లలు చదువుతున్నది వాళ్ల తీరు దగ్గరుండి అడగొచ్చు గవర్నమెంట్ స్కూళ్లలో ప్రతి ఉపాధ్యాయులు ఎన్నో పరీక్షలు రాసి పాసై ఒక టీచరుగా సెలెక్ట్ అయి పిల్లలకు మంచి విద్యా బోధనలు నేర్పుతాడు ఈరోజు ప్రైవేట్ స్కూల్లో బస్సులలో పిల్లలు ప్రొద్దున ఆరు గంటలకు బస్సు ఎక్కితే రెండు గంటలు తింపుతారు,ఆ పిల్లలు స్కూల్ కి స్కూల్ కి వెళ్లి ఏం చదువుతారు వచ్చి ఏ విధంగా హోంవర్క్ చేస్తారు పిల్లల మీద ఇలా భారం ఎందుకు ప్రైవేట్ స్కూల్ వద్దు అనే నినాదంతో ముందుకు వెళ్లారు

# ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీలోకి శంషాబాద్ శబ్దం

## - కార్మిక నేతలు నర్రగిరి, అన్నెపు ప్రభుకు ఘన గౌరవం- “ప్రభు లేని కార్మిక పోరాటం అసంపూర్ణం” - పర్వతాలు“పరిష్కారానికి కార్యాచరణే ఆయుధం” : పల్లా దేవేందర్ రెడ్డి




శంషాబాద్, ఏప్రిల్ 23( తెలంగాణ పత్రిక):శంషాబాద్ /ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు శంషాబాద్‌లో ఉత్సాహభరితంగా జరిగాయి. రెండు రోజుల పాటు సాగిన సమావేశాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక నేతలు హాజరై, కొత్త రాష్ట్ర కమిటిని ప్రకటించారు. ఈ కమిటీలో శంషాబాద్‌కు చెందిన యువ కార్మిక నాయకులు నర్రగిరి, అన్నెపు ప్రభు ఏకగ్రీవంగా సభ్యులుగా ఎన్నిక కావడం శంషాబాద్ కార్మిక సంఘాలకు గర్వకారణమైంది.విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ “ప్రభు గారు సమస్యలను విని వదలరు. పరిష్కారానికి కార్యాచరణే ఆయుధం అన్నట్లు ఆయన ఉద్యమ తీరులో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ఎన్నిక శంషాబాద్ కర్తవ్యనిబద్ధతకు గుర్తింపు.” ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అన్నారు – “ప్రభు లాంటి శక్తివంతమైన నాయకులు ఉద్యమానికి కొత్త ఊపు తీసుకొస్తారు. ఆయన లాంటి నేతలు ఉన్నంత వరకు కార్మిక ఉద్యమం, బలోపేతమవుతుంది.”ఎన్నికైన నేత అన్నెపు ప్రభు మాట్లాడుతూ “ఈ పదవి గౌరవం కంటే బాధ్యత ఎక్కువ. కార్మికుల సంక్షేమ నిధులను నిజమైన హక్కుదారులకు అందించడమే లక్ష్యం. గట్టి పోరాటం చేస్తాం.నర్రగిరి తన మాటల్లో.”రాష్ట్ర స్థాయిలో బాధ్యత వహించాల్సిన బాధ్యత మాపై ఉంది. శంషాబాద్ కార్మికుల గొంతుగా మేము నిలుస్తాం. మేము చేసే ప్రతి అడుగు కార్మికుల హక్కుల కోసం.”ఈ సందర్భంగా కమిటీలో ఎన్నికైన నేతలందరినీ ఘనంగా సన్మానించగా, నర్రగిరి, అన్నెపు ప్రభు కు ప్రత్యేక శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. రాష్ట్ర నేతల సమక్షంలో ఈ కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

## సి పి ఎం ఆధ్వర్యంలో పహల్గాం

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం...



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం:జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకలపై దారుణంగా కాల్పులు జరిపి 26 మంది భారతీయులను చంపేయడం అత్యంత కిరాతక చర్య అని %ఎజూఎ% పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. బుధవారం %జజూఎ% పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో %చీూ% రోడ్ నిర్మల్ హృదయ్ హై స్కూల్ వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం ముసుగులో ఎవ్వరూ చేసినా వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి అని ప్రధాని మోడీ, హెూం మంత్రి అమిత్ షా చెప్పడం శోచనీయం అని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి దేశంలో వచ్చిన తర్వాత మత ఉన్మాద ఘటనలు పెరిగాయని, మత ఉగ్రవాదుల సంస్థలను నిలువరించేందుకు కేంద్రం ఏమి చర్యలు చేసిందో దేశ ప్రజలకు మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ఆర్థిక భారాలు వేయడం, దేశాన్ని గుండుగుంతగా కార్పొరేట్ సంస్థలకు అమ్మేయడం చివరికి భారత పర్యటనకు రక్షణా కూడా ఇవ్వలేని పరిస్థితులను మోడీ ప్రభుత్వం తెచ్చింది అని తీవ్రంగా విమర్శించారు. ఇంటిలిజెన్స్ అధికారులు తీరు అత్యంత పేలవంగా ఉంది అని, కనీసం ఉగ్రవాదుల కదలికలను కూడా గుర్తించలేని పరిస్థితుల్లో ఇంటిలిజెన్స్ వుంది అని విమర్శిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ఇటువంటి ఉగ్రవాదుల దాడులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని పార్టీల సహకారం ఉంటుంది అని, కానీ మోడీ ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు పట్ల చిత్తశుద్ధితో పని చేయాలని డిమాండ్ చేశారు . ప్రపంచంలో, భారత దేశంలో అది ఏ మతం ఉన్మాదం అయినా అందరూ తీవ్రంగా ఖండించాలని కోరారు. వెంటనే ఈ ఉగ్రవాదుల చర్యలపై విచారణ జరిపి గుర్తించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు %హీూ% జబ్బార్, దొంగల తిరుపతిరావు, %ాఖ% మీరా సాహిబ్, బండారు రమేష్, %చీ%.మనోహర్, మెరుగు సత్యనారాయణ , భుక్యా శ్రీనువాసురావు, వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, %ాఖ% నాగులు మీరా, వజేనేపల్లి శ్రీనువాసురావు, బి.ఉపేంద్ర , కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల శాశ్వత

# పరిష్కారానికి భూభారతి చట్టం

### అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుదవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదిక లో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా ‘భూధార్’ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ వివాదాలకు సైతం భూ భారతిలో పరిష్కారం...!

### భూదార్ ఐడి కార్డుతో మోసాలకు అవకాశం లేదు-ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 23: భూ భారతి చట్టం ద్వారా భూముల వివరాలన్నీ ఆన్లైన్లో తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం– 2025 )పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో కొన్ని భూములు నిషేధంలో ఉంచి పార్ట్ బి లో ఉంచడం జరిగిందని, వాటికి పరిష్కారం లేకుండేదని,అయితే భూ భారతిలో భూములను నిషేధం లో ఉంచడానికి లేదని తెలిపారు. ఏదైనా వివాదాలు ఉన్న భూములకు హద్దులను నిర్ణయించి జియో కో–ఆర్డినేట్ ఏర్పాటు చేయవచ్చన్నారు. భూములకు సంబంధించిన వివరాలు ఆన్లైన్లో ఉంటాయని, రైతులకు ఆధార్ కార్డుల మాదిరిగానే భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, దీని ఆధారంగా భూముల వివరాలను ఎక్కడినుండి అయినా తెలుసుకోవచ్చు అని అన్నారు. ఒక రైతు భూమిని కొనేముందు ఆన్లైన్లో పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ఎలాంటి భయం లేకుండా భూములను కొనుగోలు చేయవచ్చన్నారు.భూదార్ ఐ డి కార్డు వల్ల మోసాలు జరగడానికి అవకాశం లేదని, అలాంటి చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిందని, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు .ఒకవేళ పొరపాటున మ్యుటేషన్లు తప్పుగా జరిగినట్లయితే గతంలో సీసీఎల్ఏ కమీషనర్ ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేదని ,ఆర్డిఓ కు అప్పీళ్లు ఇచ్చే అధికారం ఉందని తెలిపారు. భూముల సర్వేలకు సంబంధించి ప్రభుత్వమే సర్వే చేయించి ఇస్తుందని ,ఇందుకుగాను లైసెన్స్ సర్వేయర్లను నియమించనుందని తెలిపారు. 99 శాతం భూ సమస్యలన్నీ తహసిల్దార్ తోనే పరిష్కారం అవుతాయని, కొన్ని సివిల్ వివాదాలకు సైతం భూ భారతిలో సమాధానం దొరుకుతుందన్నారు. భూముల రికార్డులను ప్రతి సంవత్సరం అప్డేట్ చేసే అధికారం ,సవరించే అధికారం, రికార్డులను భద్రపరిచే అధికారం అధికారులకు ఉందన్నారు. రైతు మోక మీద ఉండి భూదార్ ఐ డి కార్డు ఉంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఆన్ సైడ్ ఖాతాలను కూడా భూభారత్ చట్టంలో సవరించే అవకాశం ఉందన్నారు ఎవరైనా మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకుంటే 30 రోజుల్లో తహసీల్దార్ చేయకపోతే 31 వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందని తెలిపారు .సాదా బైనమాల సవరణలకే కాకుండా వివిధ రకాల సవరణలకు భూ భారతిలో అవకాశం ఉందని తెలిపారు.నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ ,మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రఘు కుమార్ రెడ్డి ,రైతులు రామచంద్ర రెడ్డి తదితరులు మాట్లాడారు.ఎంపీడీవో ల్,అధికారులుప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## వీణవంకలో దంచి కొడుతున్న ఎండలు.. దద్దరిల్లుతున్న జనం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 23. వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. గత నాలుగు రోజుల నుండి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతూ.. శ్రమజీవులను, సాధారణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తుంది. గత సంవత్సరం కంటే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు భానుడి ప్రకోపానికి, జనం విలువలాడుతున్నారు. క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రత కారణంగా జనం ఇంట్లో నుండి బయటికి వెళ్ళేందుకు జంకుతున్నారు.వీణవంక మండల కేంద్రంలో బుధవారం నమోదైన 42 డిగ్రీల ఉష్ణోగ్రతతో కూడిన వడగల్పుల కారణంగా, సాయంత్రం 4 కావస్తున్న రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి.మానవులు స్వార్థంతో ఇష్టం వచ్చినట్లుగా ఇసుక తీయడం, చెట్లు నరకడం, గుట్టలను తొలగించడం వల్ల వడగడుపులు, భీకరమైన గాలులు, వేసవి తాపానికి వడగండ్ల వానలు కురవడం, ప్రకృతి విధ్వంసానికి,ప్రకృతి ప్రకోపాని కారణమని నిపుణులు తెలుపుతున్నారు. రానున్న మూడు నాలుగు రోజులలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, గత సంవత్సరం రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం జరిగిందని, కావున మండలంలోని ప్రజలు అత్యంత జాగ్రత్త మెలగాలని, వీలైనంతవరకు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లరాదని,డిహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువ త్రాగునీటిని, ద్రవ పదార్థాలను ఎక్కువ తీసుకోవాలని, వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ, మజ్జిగ గా ను ఎక్కువగా తీసుకోవాలని, ఎండ బారి నుండి రక్షించుకోవాలని వాతావరణ నిపుణులు, మేధావులు కోరుతున్నారు.

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర మహాసభలకు

# ఆ సంఘం మాజీ నాయకులకు ఆహ్వానం

### - వేలాదిగా వచ్చి జయప్రదం చేయాలని మనవి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 23 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక) ఈనెల 25, 26, 27 న ఖమ్మం లో జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మాజీ నాయకులకు ప్రత్యేక ఆహ్వానం అందిందని రెండో రోజు 26 న భక్త రామదాస కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుంచి పూర్వ నాయకులతో సభ ఉంటుంది అని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త, సిద్దెల రవి పేర్కొన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన ప్రతి నాయకుడు ఆ సభలో పాల్గొని, గత ఉద్యమ పంథా అనుభవాన్ని, ప్రస్తుత నాయకత్వానికి తెలపడంతోపాటు, నేడు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మరియు రాబోయే సవాళ్ళను ఎదుర్కొనే బలమైన విద్యార్థి ఉద్యమ నిర్మాణ రూపకల్పనకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో ఆ సంఘం మాజీ నాయకులతో ఈ ప్రత్యేక సభ ఏర్పాటు చేయడం జరిగిందని సిద్దెల రవి అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి వెంకట్, ఏం సాయిబాబా, రాష్ట్ర మాజీ నాయకులు సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొంటారని సిద్దెల రవి తెలిపారు.

# పార్టీలకతీతంగా బహుజన వాదం కోసం యువత నడుం బిగించాలి



- డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక. పర్టీలకతీతంగా బహుజన వాదాన్ని వినిపించి న్యాయపోరాటం ప్రతి ఒక్క యువకుడు అలవర్చుకోవాలని డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు హైదరాబాద్లోని వారి కార్యాలయంలో పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన యువ నాయకుడు అనేగౌని శ్రీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగ కలిసి కాసేపు ముచ్చటించారు. యువకులంతా ఏకమై ప్రాంతాలకతీతంగా, రాజకీయ పార్టీలకతీతంగా బహుజన వాదం వినిపించి నాయకత్వం వహించాలని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసిన వారిలో డాక్టర్ పిల్లి రాజు, పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన యువ నాయకులు అనేగౌని శ్రీధర్ గౌడ్, చంద్రన్ గుట్ట శ్రీనివాస్ ఉన్నారు.

# ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు



- రాజన్నకు కోడే ముక్కు ప్రత్యేక పూజలు.
- ఆలయం ముందు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

వేములవాడ,ఏప్రిల్,23, తెలంగాణ పత్రిక. వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బుధవారం పట్టణ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి చల్మెడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని శ్రీ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామన్నారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, జోగిని శంకర్, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్ర కోల వెంకటేశం, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, గుడిసె సదానందం, మాడిశెట్టి కృపాల్, చేపూరి రవి, పైడి శ్రీనివాస్,పోతు అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, రవిచంద్ర గౌడ్, సయ్యద్ బాబా, రఫీక్, దేవరాజు, బత్తుల మహేందర్, సంతోష్, పార్వతి మహేష్, సాయి, ప్రమోద్, సాయి పటేల్ , తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళ కిరాణాదుకాణం తెరిచి ఉంచిన వ్యాపారికి జైలు శిక్ష



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 23రాత్రి వేళ కిరాణా దుకాణం తెరిచి ఉంచిన వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం అతడికి జైలు శిక్ష విధించిందని 2వ టౌన్ ఎస్ హెచ్ వో యాసీర్ అరాఫత్ తెలిపారు. షేక్ జుబేర్ అనే వ్యక్తి రాత్రి కిరాణా దుకాణం తెరిచి ఉంచడంతో అరెస్టు చేసి బుధవారం కోర్టులో హాజరుపర్చామన్నారు.కేసు విచారణ చేపట్టిన న్యాయమూర్తి కిరాణా దుకాణం యజమాని జుబేర్ కు 4 రోజుల జైలు శిక్ష విధించిందన్నారు. వ్యాపారులు తమ దుకాణాలను నిర్ణీత సమయంలోగా మూసివేయాలని,లేనిపక్షంలో చర్యలు తప్పవని యాసీర్ అరాఫత్ స్పష్టం చేశారు

# భూ భారతి చట్టం- రైతుల భూములకు రక్షణ కవచం

- ఎమ్మెల్యే -వేముల వీరేశం
- భూ భారతి చట్టంలో అధికారులు పొరపాటు చేస్తే ఉద్యోగం నుండి తొలగింపు
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 23:భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంలా పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.భూభారతి చట్టం- 2025 పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా, బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎలాంటి అన్యాయాలకు, అవకతవకులకు తావు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ఉన్న ధరణి పోర్టల్ లో అధికారులకు నామమాత్రపు అధికారాలు ఉండేవని, దీనివల్ల అటు రైతులు, ఇటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి పద్ధతిని పూర్తిగా పునరుద్ధరించి భూ భారతి ద్వారా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించే అవకాశాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు .పలు రాష్ట్రాల ఆర్ ఓ ఆర్ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాత కొన్ని నెలల పాటు అందరితో సమాలోచనలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ధరణి కొద్ది మంది వ్యక్తుల చేతుల్లోనే ఉండేదని, అలా కాకుండా తప్పులు లేని సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వం సంకల్పించి చెప్పిన మాట ప్రకారం భూ భారతి చట్టం తెచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ను ప్రభుత్వం ఇస్తుందని, దీనివల్ల భూముల వివరాలన్నీ తెలుస్తాయన్నారు. అంతే కాక, భవిష్యత్తులో రైతుకుండే భూముల హద్దులతో సహా, మ్యాపింగ్ చేసి ఆన్లైన్ లో ఉంచడం జరుగుతుందన్నారు. రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపించి పరిష్కరించునున్నదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను ఏర్పాటు చేసి భూములను సర్వే చేయించనుందని,భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు అధికారులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూములకు సంబంధించి ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సవరించే బాధ్యత రెవెన్యూ శాఖదని, గతంలో ధరణిలో మాదిరి కాకుండా భూ భారతి చట్టంలో ఎవరైనా తప్పు చేస్తే ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని తెలిపారు .గతంలో ప్రభుత్వానికి దక్కాల్సిన భూములను కొద్ది మంది చేతుల్లో ఉంచుకున్న అంశంపై ఆమె మాట్లాడుతూ వాటన్నింటినీ సవరించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు .ధరణిలో సివిల్ కోర్టుకు తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం లేదని ,తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆన్ సైన్డ్ ఖాతాలు, రికార్డుల నిర్వహణ భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ భూ భారతిలో పరిష్కరిస్తామని, జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి రానుందని తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్ డి ఓ వై .అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ లు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.రైతులు శంకర్ రెడ్డి ,ధన నాయక్ ,నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.కట్టంగూరు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎంపీడీవో, తదితరులు హాజరయ్యారు.

# పర్వతగిరి గులాబీ సైనికులు కదం తొక్కాలి..!

- ఈ నెల 27 న రజతోత్సవ సభను విజయవంతం చేయాలి
- గులాబీ జెండా రజతోత్సవ, సభను విజయవంతం చెయ్యాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన
- ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ వైస్ ఎంపీపీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



వర్ధన్నపేట, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక)తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు కదం తొక్కి కదలి రావాలని వారు అన్నారు. పర్వతగిరి మండలంలోని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవం, బహిరంగ సభ గురించి సన్నాక సమావేశం నిర్వహించారు. బహిరంగ పోస్టర్లను ఆవిష్కరించినారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరూ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు.ఈ సమావేశంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ సర్పంచులు ఆమడగాని రాజు, కొల్లూరి వెంకన్న, చింతల శ్రీనివాస్, బూర శ్యామ్, బాల్లే వెంకట్ రాజు, వల్లందాసు వెంకన్న, మసాని వెంకట్, బర్ల రాజశేఖర్, కందికట్ల ప్రవీణ్, నల్లమాస సంపత్, జనగాం శ్రీనివాస్ బోట్ల భాస్కర్ మండల సోషల్ మీడియా కన్వీనర్, పిట్టల రాజు బద్రు, దేవేందర్, మోహన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల పాలిట చుట్టం

-గత ప్రభుత్వం నలుగురి కోసమే ధరణి చట్టం-నేటి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం భూభారతి చట్టం
-బిఆర్ఎస్ హయంలో ధరణి పేరుతో వందల ఎకరాల భూకబ్జాలు
- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్




తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఏప్రిల్ 23: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతుల పాలిటి చుట్టం అని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన ఒక్కొక్క వాగ్దానాన్ని అమలు చేస్తూ, పాలనలో, తమ మార్కు చూపిస్తున్న ముఖ్యమంత్రి కి మంత్రివర్గానికి అభినందనలు తెలిపారు.ఏ పథకం అమలు చేసిన పేదవాడికి న్యాయం చేయాలి అనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని అందుకు ఉదాహరణ "భూభారతి" అని అన్నారు. భూవివాదాల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూభారతి చట్టం అని ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా ప్రతి భూమికి భూదార్ నెంబర్ ఇవ్వాలనే నూతన ఆలోచన మంత్రివర్గం చేయడం అభినందనీయమని అన్నారు. గతంలో భూమి రికార్డులను మోసపూరితంగా మార్చిన సంఘటనలు ఉన్నాయని అలా కాకుండా ప్రభుత్వ భూదాన్, అసైన్డ్,దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సి సి ఎల్ ఏ కి అధికారాలు ఉంటాయని, ప్రభుత్వం నొక్కి వక్కాణిస్తుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రజలలోకి తీసుకువెళ్లాలని, చేసే మంచి పని పదిమందికి చెప్పడంలో తప్పు లేదని అన్నారు. ప్రభుత్వం కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థకు అవకాశం ఇస్తుందని ఎవరి భూమి అయినా వేరే వాళ్ళు తప్పుగా నమోదు చేసుకుంటే తహసిల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ కు, కలెక్టర్ కు అప్పీల్ చేసే విధంగా చట్టాలు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయని రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రైతులకు ప్రజలకు అన్ని సేవలు ఉపయోగపడతాయని అన్నారు.

**ధరణి పేరుతో భూకబ్జాలు...**

గత ప్రభుత్వం ధరణిని అడ్డుపెట్టుకొని రంగారెడ్డి జిల్లాలో వందలాది ఎకరాలను కబ్జా చేసినట్లు వస్తున్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని, గత ప్రభుత్వం కేవలం నలుగురి కోసమే ధరణి చట్టం తెచ్చిందని ఇందుకు భిన్నంగా బడుగు బలహీన వర్గాల ప్రజల రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని చెప్పారు. గతంలో ఎవరైనా అక్రమంగా పాసుపుస్తకాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూభారతి చట్టంలో ఉందని చట్టంలో కౌలు దారు కాలాన్ని పొందుపరుస్తున్నారని వారికి కూడా న్యాయం జరిగేటట్లు చేస్తారు అనే నమ్మకం ప్రజలలో కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం బీసీ రిజర్వేషన్లు, మొదలుకొని సన్న బియ్యం, ఎస్సీ వర్గీకరణ, తాజాగా భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందని, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలి అనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీది అని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# బీర్పూర్ మండలంలో ఆయిల్ పాం ప్రోత్సహిం



బీర్పూర్ (తెలంగాణ దినపత్రిక ఏప్రిల్) 23 జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలంలో ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి జిల్లా లోని వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో ఆయిల్ పామ్ పంట మీద అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ బీర్పూర్ మండలంలో ఇదివరకే 200 ఎకరాలలో ఆయిల్పామ్ సాగును చేపట్టడం పట్టడం జరిగింది కొత్తగా ఆయిల్ పామ్ పంట సాగు చేయడానికి ముందుకు వచ్చే రైతులకు చెట్లను 90 శాతం సబ్సిడీ పై, డ్రిప్ పరికరాలను బిసి, సన్న చిన్న రైతులకు 90 శాతం ఎస్సీ, ఎస్టి రైతులకు 100 పర్సెంట్ సబ్సిడీ, ఓసి పెద్ద రైతులకు 80% సబ్సిడీ మీద అందించడం జరుగుతుంది ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతులకు ఆమె తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన అధికారి కందుకూరి స్వాతి మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటల్లో మొదటి 3 సంవత్సరాలు వరి తప్ప మిగతా పత్తి, మొక్కజొన్న, పసుపు, అరటి, బొప్పాయి, కూరగాయలు అంతరపంటలుగా వేసుకోవచ్చని, తోట నిర్వహణ నిమిత్తం ఒక ఎకరానికి సంవత్సరనికి రూ. 4200/- చొప్పున 4 సంవత్సరాల వరకు రైతుకు ఇవ్వబడునని తెలిపారు.ప్రస్తుతం ఆయిల్ పామ్ టన్ను ధర రూ. 21000/- ఉందని, ఎకరానికి ప్రతి సంవత్సరం కనీసం రూ. 1,00,000/- నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు.లోహియా కంపెనీ తరపున సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్.రాజేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ కొత్తగా చేపట్టే రైతులకు పంట సాగు గురించి వివరించారు అదేవిధంగా ఇదివరకే పంట సాగు చేపట్టిన వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.బుగ్గారం మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఫ్యాక్టరీ నెలకొలపుతున్నామని, రైతు పండించిన గెలలని 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడునని తెలిపారు. ఏ.ఈ.ఓ శిరీష మాట్లాడుతూ వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. రైతులు మట్టి నమూనా పరీక్ష నివేదికను అనుసరించి ఎరువులు వేయాలని తెలిపారు.ఇట్టి సమావేశంలో ,ఉద్యాన అధికారి కె. స్వాతి,ఏ.ఈ.ఓ శిరీష ,లోహియా కంపెనీ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ ఎల్. రాజేష్,రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొలనుపాక గ్రామంలో ఘనంగా పోషణ పక్షం సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23 పోషణ పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా అలేరు మండలం కొలనుపాక గ్రామంలలో మంగళవారం రోజున పోషణ పక్షం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిడిపిఓ రేకల స్వరాజ్యం మాట్లాడుతూ...తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.చిరుధాన్యాలు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మంచిదని తెలిపారు.అలాగే పరిశుభ్రత పాటించాలన్నారు.గర్భిణీ బాలింతలకు బిడ్డ సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి,గర్భిణీ గర్భవది కాలంలో పోషకాహారం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్యవంతమైన జీవనశైలి,నీటి సంరక్షణ,బిడ్డ మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత,గర్భిణీలకుసామూహిక శ్రీమంతం తెలియజేయడం జరిగింది.అనంతరం అంగన్వాడి విద్యార్థుల పూర్వ ప్రాథమిక విద్య యొక్క గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఉమారాణి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# డీజే సౌండ్ నిర్వాహకులకు నోటీసులిచ్చిన పోలీసులు



పాలకుర్తి ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో డీజే, సౌండ్ సిస్టం యజమానులతో పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీసన్ ప్రీత్ సింగ్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ పర్యవేక్షణలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచనల మేరకు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని ఫంక్షన్ హాల్ లో డీజే, సౌండ్ సిస్టం యజమానులు పబ్లిక్ మీటింగ్లలో గాని, పెళ్లి ఊరేగింపులలో గాని, వివిధ మతాలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలలో గాని పోలీసు వారి అనుమతి లేకుండా డీజే, సౌండ్ సిస్టం పెట్టరాదని, ఒకవేళ పోలీసు వారి అనుమతి తీసుకుని డీజే, సౌండ్ సిస్టంపెట్టిన ఎడల భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పగటిపూట 55 డిసిబుల్స్ లోపు, రాత్రి 10 గంటల లోపు 45 డిసిబుల్స్ లోపు సౌండ్ లెవెల్స్ పెట్టుకోవాలని, ఫంక్షన్ హాల్స్ యజమానులకు, డిజె సౌండ్ సిస్టం యజమానులకు నోటీసులు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించిన యెడల చట్టపరంగా చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు.

# గర్ల్స్ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ గర్ల్స్ హైస్కూల్లో పీఎంశ్రీ నిధులు 13 లక్షల 50వేలతో సైన్స్ ల్యాబ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతుల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్



ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేడు 4520 ఇండ్లను పూర్తి చేయటం జరిగింది. దాదాపు 2800 ఇండ్లకు సీసీ రోడ్డు పూర్తి చేయడం జరిగింది. 16 లక్షల లీటర్ల వాటర్ ట్యాంకును సరస్వతి గుట్టపై నిర్మించడం జరిగింది.రాష్ట్రంలో నిర్మించిన అతిపెద్ద డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్ట్ నూకపల్లి మాత్రమే అని ఎమ్మెల్యే అన్నారు.నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీని జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగిందని గెజిట్ కూడా రావడం జరిగిందని జగిత్యాల మున్సిపల్ నుండి నిధులు కేటాయించడం సిబ్బందినీ నియమించడం జరుగుతుందని అన్నారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో 32 కోట్ల తో మౌలిక వసతులు కరెంటు నీళ్ల వసతి ,డ్రైనేజీ పనులను పరిశీలించడం జరిగింది.గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సైతం సరైన వసతులు లేవని వారికి కూడా మౌలిక వసతులు మరియు చెట్ల పొదలు తొలగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.పేదింటి సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని,మౌలిక సదుపాయాలు దాదాపు పూర్తి అయ్యాయని లబ్ధిదారులు వెంటనే వారికి కేటాయించిన ఇండ్ల లో ఉండాలని,కొందరు ఆకతాయిలు ధ్వంసం చేసే అవకాశం ఉందని కోరారు.దాదాపు 25 వేల మంది భీద మధ్య తరగతి ప్రజలకు వసతి కల్పన లక్ష్యం గా ఇండ్ల నిర్మాణం.అర్హులైన లబ్ధిదారులకు మిగిలిన 700 ఇండ్లను పారదర్శకంగా అందజేస్తాం.బీద మధ్యతరగతి ప్రజలకు రాష్ట్రం లో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నారు.డబల్ బెడ్ రూం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుంది అన్నారు.డబల్ బెడ్ రూమ్ కాలనీకి అవసరమైన స్మశాన వాటిక గుడి బడి ఇతర వసతులు త్వరలో కల్పిస్తాం అన్నారు.డిఇ,ఎఇ లు శానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారానే శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధి - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 23: కోటగల్లి శంకర్ భవన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్య మరియు మౌలిక సదుపాయాల నాణ్యతను మెరుగుపరచడానికి పీఎం శ్రీ పథకం కింద శంకర్ భవన్ పాఠశాల ఎంపిక చేసి గత సంవత్సరం 27 లక్షలు మరియు అటల్ టింకరింగ్ ల్యాబ్ కొరకు 10 లక్షల నిధులు కేటాయించడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నిధుల ద్వారానే శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా శంకర్ భవన్ పాఠశాలను తీర్చిదిద్దాలని విద్య శాఖ అధికారులకు సూచించారు.గత ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు పథకాలు పేరుకే పరిమితం అవుతున్నాయి తప్పితే ప్రభుత్వ బడులు మాత్రం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు.ఇందూర్ అర్బన్ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందించడమే తన లక్ష్యం అని శంకర్ భవన్ పాఠశాల అభివృద్ధికి తన ట్రస్ట్ ధ్వరా సహకరిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీ పడి చదవాలని ఉత్తమ ర్యాంకులను సాధించాలని సూచించారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడా %ు% యోగ, వివిధ కళ రంగాలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.విద్యలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకరంగా షిల్డ్ బహుమతులను ఎమ్మెల్యే విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల అధికారి సాయ రెడ్డి, హెడ్ మాస్టర్ రాంచందర్, అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ ఛైర్పర్సన్ గోదావరి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎస్ఎస్ఆర్ విద్యార్థుల హవా






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 23:ఇంటర్మీడియెట్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు.సెకండియర్ ఎంపీసీలో నాగిశెట్టి విష్ణు 959/1000, శ్రీరామ్ వెంకటేశ్ 949/1000 మార్కులు సాధించారు.అలాగే ఫస్టియర్ ఒకేషనల్ ఎంఎల్టీలో అర్బియానాజ్ 483/500, అబ్దుల్ నబీర్ 469/500 మార్కులు సాధించారు. ఎంపీహెచ్ డబ్ల్యూ(ఎఫ్) సెకండియర్ లో సంగెం సుమ 450/500 మార్కులు సాధించి రాష్టస్థాయి ర్యాంకు కైవసంచేసుకుంది.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎస్-ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్: ఎం.మారయ్యగౌడ్ అభినందించారు.క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధమైన చదువును తమ విద్యా సంస్థలు ప్రోత్సహిస్తాయని ఆయన అన్నారు. నాన్ రెసిడెన్షియల్ కళాశాలలో రాష్ట్ర,జిల్లా స్థాయి మార్కులను తమ కళాశాల విద్యార్థులు సాధించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ ఎం.హర్షిత్ గౌడ్, ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ దేవన్న మరణం పార్టీకి తీరని లోటు



డోర్నకల్ ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక) తాళ్ల ఊకల్ గ్రామం మరిపెడ మండలానికి చెందిన, సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కా పుల్లూరు దేవన్న గారి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు, హోర్పిస్తున్న, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు కా సార్లాపు సోమయ్య గారు %ు% అల్వాలా వీరయ్య గారు, దేవన్న నూ ఉద్దేశించి మాట్లాడుతూ, దేవన్న పార్టీ లో 1996 లో చేరడం జరిగింది, గ్రామం లో వార్డ్ నెంబర్ గా పని చేసాడని తరలియజేసాడు, పార్టీ గ్రామ కార్యదర్శి గా, మండల కమిటీ సభ్యుదిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడిగా, పి ఎన్ ఎం కళాకారుడిగా దేవన్న పని చేసాడని వీరయ్య గారు గుర్తు చేసాడు, దేవన్న మరణం ఊకల్ మరియు మండల పార్టీ కి తీరని లోటు అనీ మండల కార్యదర్శి మధుసూదన్ ఆవేదన వ్యక్తం చేసాడు, ఈ గ్రామం లో కష్ట కాలం లో పార్టీ కి అండగా, ఉంది పార్టీ నిలబెట్టదాని వివరించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భాణాల రాజన్న,నాయకులు కుర్ర మహేష్, కడియం సత్యం, దిగజర్ల బాబు, దేవన్న సతీనామీ పద్మ, కుమారుడు క్రాంతి, మండల కమిటీ సభ్యులు బోడపట్ల రాజశేఖర్, రమేష్ పాల్వాయి దుర్గయ్య, కాందాల శ్రీను చిన్నబోయిన వెంకన్న, అల్లి శ్రీనివాస్ రెడ్డి,బాబు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సులు పాల్గొన్న జిల్లా కలెక్టర్



సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక).. సంగారెడ్డి కంది మండలంలో భూభారతి అవగాహన సదస్సులో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రైతులకు మేలు చేసేందుకు భూభారతి తీసుకొచ్చారని మన ముఖ్యమంత్రి ప్రజల కోసం రైతుల కోసం అందరికి మేలు జరిగే విధంగా భూభారతి అవగాహన సదస్సులు ప్రతి మండలంలో ప్రతి విలలో నిర్వహించాలని సూచించారు. అలాంటప్పుడు రైతుల కోసం భూభారతి మంచి ఆలోచన పనిని అలాంటప్పుడు రైతులందరూ కలిసి పని చేసుకోవాలని ఆమె తెలిపారు, ఈ సమస్యలు లేకుండా భూభారతిలో రైతుల యొక్క సమస్యలు అన్ని యధావిధిగా తప్పుడు లెక్కలు లేకుండా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ యొక్క అవగాహన సదస్సులో ఆర్డిఓ రవీందర్ రెడ్డి పాల్గొనడం జరిగినది.

# ఎంపీసీ మొదటి సంవత్సరంలో 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన విద్యార్థిని

**- అభినందనలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్ 23సారంగాపూర్ కు చెందిన ఏలేటి మాధవి- రాజేశ్వర్ రెడ్డి ల కూతురు వైశ్రిత ఎంపీసీ మొదటి సంవత్సరంలో 467 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో సాధించిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ .విద్యా వల్లే జీవితం ఉన్నత స్థాయిలో ఉంటుందని ఇలాగే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు తెలు రాజు నాయకులు గంగారెడ్డి చుక్క అంజి ,యశ్వంత్ ఏలేటి మల్లారెడ్డి, కుదుర్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

**- మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి.**




గొల్లపల్లి ఎప్రిల్ 23(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామం లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో జరిగిన ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోవిందుల లావణ్య-జలపతి ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల కు అభినందనలు తెలియజేసి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలి. విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఎంత గొప్పగా చదివితే భవిష్యత్తు లో అంత గొప్ప ఎదుగుతారు అన్నారు. మనిషి ఎదుగుదల లో విద్య కీలక భూమిక పోషిస్తుంది కావువ విద్యార్థినీ విద్యార్థులు .బావిషత్తులో చదువులో గొప్ప గొప్ప విజయాలు సాధించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణ చందర్, ఉపాధ్యాయులు రమేష్, దుర్గదేవి ,గాయత్రి, శ్రీలత, రుహిణ,నాయకులు బ్లజపెల్లి గంగారెడ్డి. గ్రామస్తులు, పాల్గొన్నారు.

# అకాల వర్షం.గాలి,వల్ల రాలిపోయిన మామిడికాయలు.నష్టపోయిన రైతులు



కోడిమ్యాల ఏప్రిల్ 23. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో కురిసిన అకాల వడగళ్ల వర్షం కారణంగా మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల మధ్యలో పెద్ద ఎత్తున ఈదురు గాలి, కొంచెం వర్షం, రైతులు కోలకాని పుష్పలత, కొలకాని మహేంధర్ మామిడి తోటలో దాదాపు ఆరు టన్నుల మామిడికాయ గాలి,వర్షం వల్ల భూమిపై రాలిపోవడం మామిడి తోటల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రైతులకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి దీనికి సంబంధించిన అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని రైతులకు జరిగిన నష్టాన్ని నష్టపరిహారం చెల్లించాలని కోరుకుంటున్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన న్యాయవాదులు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-23నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయిరెడ్డి అద్వర్యలో నిన్న కాశ్మీర్ పెహెల్గోవ్ లో సామాన్య మానవులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఈ రోజు కోర్టు కాంప్లెక్స్ లోని బార్ రూమ్ లో సమావేశం అయిన న్యాయవాదులు ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి 2 నిమిషాల మౌనం పాటించి అనంతరం జిల్లా కోర్టు గేటుముందర గుమిగూడి ప్లకార్డులు ప్రదర్శించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిళ్ల సాయిరెడ్డి మాట్లాడుతూ సామాన్యులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఎటువంటి దాడులను భారత్ వెనక్కి తగ్గదు అని ఉగ్రవాదాన్ని రూపు మాపడానికి ప్రభుత్వాలు తీసుకునే చర్యలకు భారత ప్రజల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. 28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రకోరాలను కూకటి వేళ్ళతో ప్రకటించాలని కోరారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**- లబ్ధిదారులకు ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు చెల్లించాలి**
**- పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం పూర్తి చేయాలి**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**- మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్**





సిరిసిల్ల, ఏప్రిల్ 23,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు. ఎందుకు లక్ష్యం చేరుకోలేదో వివరాలు అడిగి తెలుసుకొని, త్వరగా ఎలా పూర్తి చేయాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ, కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రవాణా ఛార్జీలు మాత్రమే లబ్దిదారు చెల్లించాలని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి, అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారుడు కిలారి భవాని శంకర్ ను అభినందించిన



**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.**

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మాస్టర్ 2 విభాగంలో 93కేజీల విభాగంలో పాల్వంచ కు చెందిన కిలారి భవానీ శంకర్లి రజత పతకం సాధించారు. ఈ సందర్బంగా బుధవారం పాత పాల్వంచ లోని,కొత్వాల, స్వగృహంలో,భవానీ శంకర్, ను పలువురు అభినందించారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,చైర్మన్ కొత్వాల,తో పాటు కాంగ్రెస్ నాయకులు,భవానీ శంకర్, ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా,కొత్వాల, మాట్లాడుతూ జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుతంగా రాణిస్తున్నారనీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంచి పేరు తెస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ జడ్పీటీసీ,బరపటి వాసుదేవ రావు, కాంగ్రెస్ నాయకులు ఏ. డి. ఈ వెంకటేశ్వరరావు, కిలారి సుజాతలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి...

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక)ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీయూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల కార్మిక దినోత్సవం, మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**- కష్టజీవుల కార్మికులారా ఏకంకండి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 23)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక,గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవుల ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది కాబట్టి ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కొదురుపాక, గ్రామ హమాలీ కార్మికులు, సట్ట లచ్చయ్య, కుడుదుల అంజయ్య, రాగుల సంపత్, బిట్ల ప్రవీణ్, పెంజర్ల సురేష్, మేడిద చంద్రయ్య, మెడిద సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతిపై రైతులకు అవగాహన కల్పించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- భూభారతిపై హన్మాజీపేటలో అవగాహన సదస్సు**
**- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**





వేములవాడ, రూరల్,ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక)భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ,భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో 20 వేల కోట్ల పై చిలుకు రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రతినిధులు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే తాను, కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు అందించిన సన్నపు వడ్లకు బోనస్ చెల్లించడం జరుగుతుంది. తద్వారా రైతులకు ఒక భరోసా కలుగుతుందని విప్ వివరించారు. మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు – భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను వివరించారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తారని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సీ చైర్మెన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, అబూ బాకర్, వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు తదితరులు ఉన్నారు.

## డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను ప్రారంభించిన రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేష్ బి గితె ఐపీఎస్







సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 23తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లాలో డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ను సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేష్ బి గితె ఐపీఎస్ ప్రారంభించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆప్ నిజామాబాద్ జిల్లా ప్రతినిధి రాపెల్లి రాజలింగం వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనంతరం సూపరింటెండెంట్ పోలీస్ మహేష్ బి గితె ఐపీఎస్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు వాహనాలు రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలు అనుకోని ప్రమాదాల భారీ నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్ ను వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం డిస్ట్రిబ్యూటర్ ముప్పిడి గంగారెడ్డి డాడీస్ రోడ్ సభ్యులు పాల్గొన్నారు.

## అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ గా మద్దిశెట్టి నియామకం



సత్తుపల్లి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) దమ్మపేట మండలం సరోజనాపురం గ్రామానికి చెందిన బీజేపీ బీజేఎంసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ని అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జ్ గా జాతీయ అధ్యక్షులు డా. ఎస్. ఎఫ్. శుక్లా ఆదేశాల మేరకు నేషనల్ వైస్ ప్రెసిడెంట్, సౌత్ ఇండియ ఇంచార్జ్ యశ్ పవార్ నియమించారు. మే నెల 7 వ తేదీన న్యూ ఢిల్లీ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన జాతీయ అధ్యక్షులు డా. ఎస్. ఎఫ్. శుక్లా కి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ యశ్ పవర్ కి, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా లకు మద్దిశెట్టి సామేలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం.. పేద ప్రజల ప్రభుత్వం..

- సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మకమైన నిర్ణయం.
- లబ్ధిదారులకు అందరికీ త్వరలో ఇందిరమ్మ ఇండ్లు.
- సన్న బియ్యం లబ్ధిదారుడు తలారి చంద్రయ్య ఇంట్లో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోనికోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారుడు తలారి చంద్రయ్య నివాసంలో బుధవారం రాష్ట్రరవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ మను చౌదరి మరియు ఇతర అధికారులు సన్న బియ్యంతో భోజనం చేశారు అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం



జరిగిందని కోహెడ మండలంలోని తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో జిల్లా కలెక్టర్, నేను ,మండల పార్టీ నాయకులు అందరం కలిసి వారింట్లో భోజనం చేశామని మల్లవ్వ మంచి భోజనం పెట్టింది.. వారిది రేకుల గుడిసె వారికి ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడిగారు.. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారుఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత



ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్,ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుందనిసన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద అన్నారు.

## ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం..నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు



కొడిమ్యాల ఏప్రిల్ 23. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. తిరుమలపూర్ గ్రామ శివారు ప్రధాన రహదారి పక్కకు చెట్టు పడి పోవడం. తాటి చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలపై చిక్కడం రైతులపంట పొలాల మధ్యలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి నేలకొరిగాయి వైర్లు తెగిపోయాయి.రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పడిపోయాయి.సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు తమ సిబ్బందిని పంపించి సిబ్బంది సాయంతో కరెంటు వాయులపై వేలాడుతున్న చెట్టు కొమ్మును తొలగించారు. కరెంట్ లేక ఏజెన్సీ గ్రామాల్లో అంధకారం నెలకొంది. విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్‌ను పునరుద్ధరించే పనుల్లో నిమగ్నమయ్యారు.

## పండుగ వాతావరణాన్ని తలపించిన రైతు మహోత్సవం వేడుక





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-23ఉత్సాహంగా పాల్గొన్న అన్నదాతలు ఆధునిక సాగుపై సలహాలు, సూచనలు అందించిన శాస్త్రవేత్తలు, నిపుణులు విశేషంగా ఆకట్టుకున్న వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లు నూతన సాగు పద్దతులపై అనుభవాలను పంచుకున్న ఆదర్శ రైతులుసందేహాలను నివృత్తి చేసుకున్న ఐదు జిల్లాల రైతులుకలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్ల సందర్శనరాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు మహోత్సవం వేడుక బుధవారం సాయంత్రం నాటితో ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేయగా, నిజామాబాద్ తో పాటు కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల ఐదు జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం కనిపించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 130 కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను, ఆధునిక సాగు పరికరాలు, అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడిపశువులు తదితర వాటిని స్టాళ్లలో ప్రదర్శించగా, రైతులు ఎంతో ఆసక్తితో తిలకించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక, మత్స్య శాఖ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ, ఇతర వ్యవసాయ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు మూడు రోజుల పాటు కొనసాగిన వర్క్ షాపులో ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.జానయ్య, వివిధ విభాగాల అధిపతులు



శ్రీలత, అంజయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, శివకృష్ణ, శాస్త్రవేత్తలు రాజ్ కుమార్, శ్వేత, రాజశేఖర్, విజయ్, స్వప్న తదితరులు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెళుకువలు, సస్య రక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులు, వాణిజ్య పంటల ఎంపికకు పరిశీలించాల్సిన అంశాలు తదితర విషయాలపై సెషన్ల వారీగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు సైతం రైతు మహోత్సవం వేదిక ద్వారా తమ అనుభవాలు పంచుకున్నారు.స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కాగా, చివరి రోజైన బుధవారం జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు రైతు మహోత్సవ వేదిక, స్టాళ్లను సందర్శించారు. రైతులు, రైతు ప్రతినిధులతో మమేకం అయ్యి మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మహోత్సవ వేడుక నిర్వహించడం పట్ల హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సాగు విషయాలలో అనేక నూతన విధానాలు, సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకోగలిగామని, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలైన అభ్యుదయ రైతుల అనుభవాలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు తమ పరిశోధనా అనుభవాలను, నేటి సామాజిక వ్యవసాయక స్థితిగతులను మేళవిస్తూ అనేక అంశాలపై అవగాహన



కల్పించారని, పంటల సాగులో నూతన ఒరవడికి, అధిక దిగుబడుల సాధనకు ఈ మేళా ఎంతగానో దోహదపడుతుందని గట్టి నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ వేడుక నిర్వహించడం వల్ల స్థానిక రైతులతో పాటు జిల్లాకు అనుకుని ఉన్న కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల రైతులకు కూడా ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్రవేత్తలు కనుగొన్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాగు రంగంలో మెళకువలు, యాంత్రీకరణ తదితర అంశాలపై సైంటిస్టులు, నిపుణులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు అనుబంధ రంగాల ఉత్పత్తులకు సంబంధించిన సుమారు 130 కు పైగా స్టాళ్లను రైతులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, ప్రయోగాత్మక పరిశీలన ద్వారా అవగాహనను పెంపొందించుకోగలిగారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను, నూతన సాగు విధానాల గురించి రైతులు గ్రామాలలో సహచర రైతులకు తెలియజేస్తూ వారిని కూడా అధిక దిగుబడుల సాధన దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ రైతు మహోత్సవానికి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## పేదింటి యువతికి ఆర్థికసాయాన్ని అందజేసి ఆదివాసి ఆడపడుచులు



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 23 :-ఇచ్చోడ మండలం లోని మెడిగూడకు చెందిన ఆదివాసి ఆడపడుచులు పేదింటి యువతికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. గ్రామాల్లో కట్న కానుకలను నిషేధిస్తూ ఆదివాసీలు తీర్మానం చేసిన విషయం తెలిసిందే. దీంతో ఎలాంటి కట్న కానుకలు లేకపోవటంతో గ్రామంలో 47 కుటుంబాల ఆడపడుచులు కలిసి వారికి తోచినంత పొదుపు చేసుకొని రూ. 25,000 ఆర్థికసాయాన్ని అందజేసి అండగా నిలిచారు. వారిని కుటుంబీకులు, గ్రామస్థులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన అర్వేపల్లి వేణు - భవాని ల కుమారుడి వివాహ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు వంశీ - జ్యోష్న లను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23 అలేర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రసాయనశాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవం -2025 ను డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె రాజారాం మాట్లాడుతూ..ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణ పట్ల సామాజిక స్పృహను,బాధ్యతను కలిగి ఉండాలని పేర్కొన్నారు.భూగోళం సమస్త జీవరాశులకు అధారం,ప్రకృతి గాలి,నీరు,ఆహారం అందిస్తుందని, భావి తరాల కోసం పుడమినీ,పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని సూచించారు.ప్రపంచ ధరిత్రి దినోత్సవం -2025 ప్రాముఖ్యత గురించి డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ విస్తృతోపన్యాసం చేసారు.మొదటి సారిగా ధరిత్రి దినోత్సవం ఏప్రిల్,22 ,1970 న జరుపుకున్నారు. మంగళవారం రోజుకు 55 వసంతాలు పూర్తి చేసుకున్నది. ఈసారి " మన ఇంధనం-మన భూగోళం" అనే నినాదంతో పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మనము శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించి పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర పవన , జల,టైడల్, జియో థర్మల్ వంటి వాటి వినియోగం పై దృష్టి పెట్టాలని ఇదే పర్యావరణ సమస్యలకు మేలిమి పరిష్కారం అని సూచించారు. రసాయన ఎరువులు,పురుగు మందుల వినియోగం,ప్లాస్టిక్ వాడకం,వాహన





కాలుష్యం,పారిశ్రామిక వ్యర్థాలవల్ల నేల,నీటి,వాయు నాణ్యత తగ్గుతుంది.పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం వలన , గ్రీన్ హౌస్ వాయువుల విడుదల తగ్గి, పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని తద్వారా అనేక రకాల విపత్తుల బారిన పడకుంటా ఉంటామని చెప్పారు.ప్రపంచం వ్యాప్తంగా 193 దేశాలు ధరిత్రీ దినోత్సవం జరుపుకుంటున్నాయి. 2030 నాటికి శుద్ధ ఇంధనాల వాడకాన్ని మూడు రెట్లు పెంచే దిశగా మన ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు.డాక్టర్ ఎన్ సి సౌజన్య ,ఐక్యుఏసి కోఆర్డినేటర్ మాట్లాడుతూ..పంట భూములను,పర్యావరణాన్ని రక్షించుకోవాలని,పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఎన్.నాగమణి,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్



ప్లాస్టిక్ వినియోగం పై దృష్టి పెట్టాలని సూచించారు.ధరిత్రీ దినోత్సవం-2025 సందర్భంగా కళాశాల స్టాఫ్ అందరూ పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేసారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం లో ప్రిన్సిపాల్,అధ్యాపకులు మొక్కలు నాటారు.ధరిత్రీ దినోత్సవం-2025 కార్యక్రమము లో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.రాజారాం,డాక్టర్ కందుకూరి వెంకటేశ్వర్లు ,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ డాక్టర్ ఎన్ సి సౌజన్య,డాక్టర్ సి హెచ్ జానయ్య,డాక్టర్ బి.రవిందర్,డాక్టర్ జ్యోతి,డాక్టర్ ఎన్.ముత్యాలు,డాక్టర్ జె.భారతి శ్రీ వి.నందకుమార్,ఎస్.నాగమణి,కర్ణాకర్,ఉదయభాస్కర్ ,రేవంత్,జీవన్, శ్రీనివాస్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హిందువులారా మేల్కొనండి..



**- బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదానం శ్రీకాంత్**

చిట్యాల,(తెలంగాణ పత్రిక):బుధవారంరోజు చిట్యాల మండల కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు అనంతరం బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ మాట్లాడుతూ దక్షిణ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి, ఇంకా నిర్ధారణ కోసం వారి ప్యాంట్ విప్పి చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారు,ఈ దేశంలో ఉన్న కొంతమంది ముస్లింలు మాత్రం హిందువులపై దాడులు జరిగితే మాత్రం స్పందించరు. అదే పాలస్తీనా లో దాడులు జరిగితే మాత్రం రోడ్డున ఎక్కి ధర్నాలు నిరసనలు చేస్తారు. వారికి తోడు కొంత మంది హిందువుల మద్దతు. మరి పశ్చిమబెంగాల్లో కొన్ని రోజులుగా హిందువుల మీద దాడులు జరుగుతున్నాయి. నిన్న జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై దాడులు జరిగాయి. కానీ సెక్యులరిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను జెండాలు మోసే బానిసలుగానే చూస్తున్నాయని ఇప్పటికైనా కూడా హిందువులు మేల్కొని సంఘటితమై ఈ దేశాన్ని ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క హిందువు సంఘటితమై ఉగ్రవాదులు గాని దేశములో ఉన్నటువంటి సెక్యూరిజం ముసుగులో ఉన్నటువంటి రాజకీయ పార్టీలను బొంద పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఓటు బ్యాంకు రాజకీయం కోసం మన జీవితాలను భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఇప్పటికైనా అది గ్రహించి ప్రతి ఒక్క హిందువు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్లరాజు,అజయ్,రవీందర్,రాజేష్,సదానందం,సురేష్,ప్రవీణ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు నేర్పిన పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన పూర్వ విద్యార్థులు...



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 23. వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 1995 - 1996 బ్యాచ్ ఏప్రిల్ 13 ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి పాఠశాలలో ఏదైనా కార్యక్రమం చేయాలనుకున్నప్పుడు సౌండ్ సిస్టం లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఈ బ్యాచ్ వారికి తెలియజేయగా తక్షణమే స్పందించిన 1995 -1996 పూర్వ విద్యార్థులు 25 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం. పాఠశాల పని దినం చివరి రోజున బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. మేము అడగగానే మాకు మా పాఠశాలకు సౌండ్ సిస్టం అందించిన పూర్వ విద్యార్థులందరికీ ధన్యవాదాలు తెలియజేశారుపూర్వపు విద్యార్థి అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ..విద్యార్థులందరూ చక్కగా చదువుకొని విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమారాచారి,ఉపాధ్యాయ బృందం,అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్,1995-1996 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంతగడ్డపై సన్ రైజర్స్ మ్యాచ్...

ఐపీఎల్ లో ఇవాళ సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబయి ఇండియన్స్ ఢీకొంటున్నాయి. టాస్ గెలిచిన ముంబయి ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్ కు ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదిక.ఇటీవల వాంఖెడేస్టేడియంలో ముంబయి ఇండియన్స్ చేతిలో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకునే చాన్స్ సన్ రైజర్స్ కు లభించింది. మరి సొంతగడ్డపై కమిన్స్ అండ్ కో ఎలా ఆడుతుందన్నది ఆసక్తి కలిగిస్తోంది. టాస్ ఓడినా మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రావడంతో... సన్ రైజర్స్ తన ట్రేడ్ మార్క్ ఫైర్ వర్క్స్ చూపిస్తారా అని అభిమానులు ఉద్విగ్నంగా ఎదురుచూస్తున్నారు.కాగా, ఈ మ్యాచ్ కోసం మహ్మద్ షమీని పక్కనబెడుతున్నట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. షమీ స్థానంలో జయదేవ్ ఉనద్కట్ జట్టులోకి వచ్చాడని వివరించాడు.

# నాడు విద్యార్థులు...నేడు అధికారులు.!

**- విధి నిర్వహణలో మధురమైన జ్ఞాపకం.**
**- 42 ఏళ్ల తర్వాత... కలుసుకున్న చిన్ననాటి మిత్రులు**



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక): కలిసి చదువుకున్న మిత్రులు డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగం వెతుక్కునే దారిలో వేరయ్యారు. ఒకరు సమాజానికి విద్యాబుద్ధులు నేర్పి ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో, మరొకరు సమాజం తప్పులు చేయకుండా శాంతి భద్రతలను కాపాడే పోలీస్ ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఇద్దరూ కలుసుకో లేదు. విధి నిర్వహణలో భాగంగా 42 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఒకరిని ఒకరు గుర్తు పట్టుకుని సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఆలింగనం చేసుకుని ఆనంద పరవశులయ్యారు. సిద్దిపేట ఏసీపీ మధు, సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్ పేట ఖాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన రాజు ఇద్దరు చిన్ననాటి మిత్రులు. డిగ్రీలో కలిసి చదువుకున్న వీరు... 42 సంవత్సరాల తర్వాత సిద్దిపేట జిల్లాలోని ఖాజీపూర్ లో బుధవారం కలుసుకొని ఆనంద పరవశులయ్యారు. వీరిద్దరూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో కలిసి విద్యనభ్యసించిన మిత్రుడైన (గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు) కూరపాటి జగన్మోహన్ రాజుని నేడు (సిద్దిపేట ఏసిపి) మధు మళ్ళీ కలిసారు. కాలేజీ చదువు అనంతరం మధు హైదరాబాదులో ఉన్నత విద్యను చదివి పోలీస్ శాఖలో ప్రవేశించగా, జగన్మోహన్ రాజు ఖమ్మంలో ఉన్నత విద్యను చదివి స్కూల్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందారు. ప్రస్తుతం మధు సిద్దిపేట జిల్లా ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. జగన్మోహన రాజు 2023 సెప్టెంబర్ నెలలో పదోన్నతి పొంది ఖమ్మం జిల్లా నుండి సిద్దిపేట జిల్లాలోని భూంపల్లి అక్బర్ పేట మండలంలోని ఖాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధుల్లో చేరారు. ఖాజీ పూర్ లో చేపల చెరువు వివాదంతో శాంతి భద్రతల సమస్య ఏర్పడింది. దీంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు బలగాలు గ్రామానికి వచ్చాయి. గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో పోలీస్ బలగాలతో శాంతి భద్రతల విషయంపై సమీక్ష జరిపేందుకు సిద్దిపేట ఏసీపీ బుధవారం ఉదయం వచ్చారు. ఈ సందర్భంగా అనుకోకుండా ఏసీపీ మధుకు తన చిన్ననాటి మిత్రుడు కూరపాటి జగన్మోహన్ రాజు కనిపించారు. భావోద్వేగానికి గురైన ఇద్దరు మిత్రులు ఆనందంతో ఆలింగనం చేసుకున్న సన్నివేశం అందరి మనసులను తాకింది. 42 సంవత్సరాల తర్వాత తన చిన్ననాటి మిత్రుడిని అకస్మాత్తుగా కలుసుకున్న అనుభూతి ఆయనకు చిరస్మరణీయంగా మిగిలింది. గత జ్ఞాపకాలను తెరపైకి తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ తమ సిబ్బందికి ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ, విద్యార్థి దశలోని సంఘటనలు, జ్ఞాపకాలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ మధుర క్షణం వారిద్దరితో పాటు, అటు పోలీసులు, ఇటు పాఠశాల సిబ్బందితో పాటు స్థానికుల మదిలో ఓ అందమైన అనుభూతిగా నిలిచింది.

# భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- జిల్లా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- ప్రతి తెలంగాణ పౌరుడికి భూభారతి చట్టం గురించి తెలియజేయడమే ప్రధాన లక్ష్యం**





నిర్మల్- ప్రతినిధి- ఏప్రిల్ 23 తెలంగాణ పత్రికప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి (ఆర్వోఆర్) చట్టం నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం భైంసా మండలంలోని వానల్ పాడ్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల నిర్వహణను సమర్థవంతంగా చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉండేలా ఈ చట్టం రూపొందించబడిందని అన్నారు. గ్రామ రెవెన్యూ అధికారులను నియమించడం ద్వారా భూసమస్యల పరిష్కారానికి వారు ప్రత్యక్షంగా బాధ్యత వహించనున్నట్లు పేర్కొన్నారు. భూభారతి చట్టాన్ని రూపొందించేందుకు అనేక రాష్ట్రాల భూ చట్టాలను విశ్లేషించి, నిపుణులు, రెవెన్యూ అధికారులు దీని రూపకల్పనలో భాగస్వాములైనట్లు వెల్లడించారు. గతంలో భూ సమస్యల కారణంగా చాలా మంది ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చిందని, భూభారతితో అలాంటి సమస్యలు తలెత్తే అవకాశం లేదని అన్నారు. సాదాబైనమా ప్రక్రియను తిరిగి అమలులోకి తీసుకురానున్నామని, భూ కమతాలకు భూధార్ కార్డుల పంపిణీ, భూముల మ్యాపింగ్ సదుపాయాలు భూభారతి ద్వారా లభించనున్నట్లు వివరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు నిర్దిష్ట గడువు విధించామని తెలిపారు. అనంతరం రైతులు, ప్రజలు సదస్సులో తమ సమస్యలపై అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**- సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపు**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఏప్రిల్ 28 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు.మంగళవారం రోజున సిపిఎం మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించడం అయినది.ఈ సమావేశం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు,ప్రజలు పాదయాత్రగా చేరుకొని, జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల సాధనకై మహా ధర్నా చేయడం జరుగుతుంది.ప్రజా సమస్యలపై పాలకులకు సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నవి పాలకులు మారుతున్న పాలనా తీరు మారడం లేదని,ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన పనులను ఏళ్ల తరబడి నాన్చుతున్నారని విమర్శించారు.జిల్లాలో బస్వాపురం,గంధమల్ల,ప్రాజెక్ట్ లు నిర్ణీత గడువులో పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని డిమాండ్ చేశారు.జిల్లాలో గత 10 ఏళ్లలో ఏ ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వలేదు.ఈ ప్రభుత్వమైనా ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇండ్లు కట్టిస్తారని అని ఎదురుచూసిన ప్రజలకు మొండిచేయి ఎదురవుతున్న పరిస్థితి ఉంది.ఎన్నికల్లో హామీలు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లలో,ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి ప్రభుత్వ అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు,నల్లమాస తులసయ్య,సంఘీ రాజు,మిట్ట శంకరయ్య,చౌడబోయిన యాదగిరి,పారుపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి

**- రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని**
**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





వెల్దుర్తి, ఏప్రిల్ 22, (తెలంగాణ పత్రిక): మాసాయిపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో ఆర్డిఓ జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఏడిఏ రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని,చట్టం మరియు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు భారతి చట్టంపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి భూభారతి చట్టంపై సందేశం,రైతులకు వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఎతోమందిమేధావులు,అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. భూ పరిపాలన వ్యవస్థ అనేక దశల్లో అభివృద్ధి చెందిందని,గతంలో జరిగిన కొన్ని చట్టాలు, సర్వేలు, పాస్‌బుక్‌లు, ఆర్.ఓ.ఆర్ చట్టం వంటి చర్యలను గుర్తుచేశారు.ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనున్నదని తెలిపారు.ఈ చట్టాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.చట్టం రూపొందించే సమయంలో రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలను ప్రస్తావించి, అభిప్రాయాలను చట్టంలో ప్రతిబింబించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గతంలో ధరణి ద్వారా మన జిల్లా టాప్ 5లో ఉండగా,భూ భారతి చట్టంతో ప్రక్రియలు త్వరగా పూర్తి అవుతాయని తెలిపారు.ధరణిలో భూ సమస్యలపై దరఖాస్తు చేసుకునేందుకు 33 మాడ్యూల్స్ పొందుపరచారని, దీనివల్ల ఏ సమస్యకు ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో రైతులకు అర్థమయ్యేది కాదని అన్నారు. భూభారతిలో 6 మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభమైన దరఖాస్తు ప్రక్రియ ఉంటుందని వివరించారు.భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని,భూమి రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.గడువు తర్వాత ఆటోమేటిక్ గా మూటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని,దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు.గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు.భూ భారతి చట్టం మొదట రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్‌గా అమలవుతుందని,తరువాత ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో నిర్వహించి,అవసరమైతే మార్పులు చేసి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తారని తెలిపారు.రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు.భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని,రైతులు దీన్ని అర్థం చేసుకుని ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాసాయిపేట మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచులు గోపి నాయక్, శంకర్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ నరసింహులు, మరియు వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు

# కెమెరాలు ఉన్న హెల్మెట్ ధరించి.. ఉగ్రదాడి

## పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలు..!

## టెర్రరిస్టులు ఎవరు? - వారు పర్యాటకులు కాదు.. ఏజెంట్స్



**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 23: పహల్గామా లో విహారయాత్రను ఆస్వాదిస్తున్న పౌరులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో,అక్కడి దృశ్యం భయానికారంగా మారింది. ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జరిగిన అత్యంత దారుణమైన దాడి ఇది.**

**పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలు..**

మంగళవారం మధ్యాహ్నం2.30 లేదా 3గంటల సమయంలో పహల్గామ్ఉగ్రదాడులు జరిగినట్లు తెలుస్తోంది.లోయ చుట్టుపక్కల దట్టమైనపైన్ అడవి నుంచి ఉగ్రవాదులు ఒక్కసారిగా బయటకు వచ్చి అక్కడ ఉన్న 40లమంది పర్యాటకులపై కాల్పులు ప్రారంభించారు. మిలటరీ దుస్తుల్లో ఉన్న ఇద్దరు ముగ్గురు ముష్కరులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.చాలా సేపు కాల్పుల శబ్దం వినిపించింది.అందరూ అక్కడి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు.అక్కడి నుంచి తప్పించుకోవాలనుకున్నాం కాబట్టి వెనక్కి తిరిగి చూడకుండా అక్కడి నుంచి పారిపోయాం,అని మరో ప్రత్యక్ష సాక్షి తెలిపారు.అక్కడి పర్యాటకులను ముందుగావారి మతం గురించి అడిగి,ఆ తరువాత ముస్లింలు కాని వారిపై కాల్పులు జరిపి చంపేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఒక మతానికి చెందిన పర్యాటకులను ఉగ్రవాదులు వేరుగా చేశారని,వారితో 'కల్మా' ను పఠించమని కోరారని, ఆ తరువాత వారిని కాల్చి చంపారని ప్రత్యక్ష సాక్షులు భద్రతా దళాలకు చెప్పారు.ఈ దాడిలో హర్యానాకు చెందిన నేవీ అధికారి వినయ్ నర్వాల్ చనిపోయారు.ఆయన భార్య హిమాన్షి ఈ దారుణాన్ని ఇలా వివరించారు.నేను నా భర్తతో కలిసి భేల్ పూరీ తింటున్నప్పుడు ఒక వ్యక్తి వచ్చాడు.నా భర్త ముస్లిం కాదని చెప్పి,ఆపై తుపాకీతో కాల్చి చంపాడు అని తెలిపారు.ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. హర్యానాకు చెందిన వినయ్ కొచ్చిలో ఉద్యోగం చేస్తున్నాడు. ఉగ్రదాడి జరగడానికి కొద్ది రోజుల ముందు అంటే ఏప్రిల్ 16న ఆయన వివాహం జరిగింది.చలనం లేని వినయ్ నర్వాల్ మృతదేహం పక్కన హిమాన్షి కూర్చున్న చిత్రం పహల్గామ్ విషాదానికి ముఖ చిత్రంగా మారింది.ఈ దాడిలో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, హర్యానా,ఉత్తరప్రదేశ్ సహా పలు రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు ఉన్నారు.క్షతగాత్రుల్లో గుజరాత్ కు చెందిన ఒకరు,తమిళనాడుకు చెందిన ముగ్గురు, మహారాష్ట్రకు చెందిన ఇద్దరు ఉన్నట్లు పీటీఐ తెలిపింది.

**టెర్రరిస్టులు ఎవరు..?**

పహల్గామ లో జరిగిన దాడికి తామే బాధ్యులమని రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. టీఆర్ ఎఫ్ లష్కరే తోయిబాకు ఫ్రంట్ గా భావిస్తున్నారు. వీడియో క్లిప్పింగ్ ద్వారా ఇద్దరు ఉగ్రవాదులను గుర్తించినట్లు,వీరిద్దరూ కశ్మీరీలేనని శిక్షణ కోసం పాకిస్థాన్ కు వెళ్లారని ఏజెన్సీలు అనుమానిస్తున్నాయి. జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదుల్లో ఒకరు ఉన్న ఫొటోను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇదిలావుండగా,26 మందిని పొట్టనబెట్టుకున్న పహల్గామ్ దాడుల్లో పాల్గొన్న ఉగ్రవాదుల సెట్ స్కెచ్ లను జమ్ముకశ్మీర్ పోలీసులు విడుదల చేశారు.ప్రత్యక్ష సాక్షుల కథనం ఆధారంగా స్కెచ్ లు వేసినట్లు పోలీసులు తెలిపారు.పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదులు తమ తలలకు కెమెరాలను అమర్చిన హెల్మెట్ లను ధరించారని,మొత్తం దాడి క్రమాన్ని రికార్డు చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది.దాడి తరువాత మృతులను ముగ్గురు ఉగ్రవాదులు ఒకచోట చేర్చి, వారి గుర్తింపును ధృవీకరించినట్లు తెలిసింది.కొంత మందిని స్నైపర్ లాంటి వాటితో దూరం నుంచి కాల్చారని తెలిసింది.ఎక్కువ మంది తీవ్ర రక్త స్రావంతో చనిపోయారని నివేదిక తెలిపింది. ఉగ్రవాదులు దాడి కోసం వ్యూహాత్మకంగా ఆ ప్రదేశాన్ని ఎన్నుకున్నారని, అక్కడైతే సహాయక చర్యలు ఆలస్యమవుతాయని, తద్వారా ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుందని వారు ప్రణాళిక వేసుకున్నారని భద్రతాదళాలు భావిస్తున్నాయి.



టెర్రరిస్టుల ముఖాచిత్రం

**వారు పర్యాటకులు కాదు.. ఏజెంట్స్**

తాము హతమార్చింది సాధారణ పర్యాటకులను కాదని,వారు భారత భద్రతా విభాగాలకు చెందిన వారు ఉన్నారని,వారు ఒక సెక్యూరిటీ రీసెర్చ్ లో భాగంగా అక్కడికి వచ్చారని ఉగ్రదాడికి పాల్పడినది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇది సాధారణ పర్యాటక బృందం కాదని,పరిశోధనలకు సంబంధించిన అండర్ కవర్ ఏజెన్సీ అని ఆరోపించింది.

# ఉర్సా కంపెనీకి కేటాయించిన భూ వివరాలను బయటపెట్టాలి : సిపిఎం

ఊరూ పేరు లేని ఉర్సా క్లస్టర్స్ అనే ఒక ఐటి కంపెనీకి విశాఖపట్నంలో 60 ఎకరాలు భూమి కేటాయించినట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఉర్సా కంపెనీకి అధికారికంగా భూములు కేటాయించి ఉంటే వెంటనే రద్దు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో ఐటి కంపెనీలకు భూకేటాయింపులపై పారదర్శకంగా ఉండాలని, వాస్తవాలు వెల్లడిరచాలని డిమాండ్ చేశారు. కొద్ది రోజుల క్రితం టిసిఎస్‌కు ఎకరం రూ.99 పైసలకు 21 ఎకరాలు ప్రభుత్వం అమ్మినట్లుగా ప్రకటించిందని.. టిసిఎస్ ఆ భూముల్లో నిర్మాణాలు పూర్తయ్యేలోగా అద్దె భవనాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తాయని వార్తలు వచ్చాయన్నారు. కానీ ఉర్సా కంపెనీకి భూములు కేటాయిం చినట్లుగా అధికారికంగా ఎలాంటి ప్రకటనా వెలువడలేదని.. ఇది వాస్తవమా.. కాదా ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించాలని.. వాస్తవ మైతే అంతకన్నా తప్పు మరొకటి ఉండదన్నారు. ఐటిలో ఎలాంటి చరిత్ర, అనుభవమూ లేని నిన్న మొన్న ప్రారంభించిన కంపెనీకి ఉచితంగా 60 ఎకరాలు ఎలా కట్టబెడతారో ప్రభుత్వం వివరణ ఇవ్వాల న్నారు. ఐటి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వాలన్న పేరుతో విలువైన భూములను ఉచితంగా ఇవ్వడాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. వీటికి భూమి ఇచ్చినందుకు కనీసం ప్రభుత్వం వాటాదారుగా కూడా లేదని.. లీజు కాకుండా ఏకంగా రూ.99 పైసలకు అమ్మడమంటే ఉచితంగా దారాదత్తం చేయడమేనని తెలిపారు. ఇది ప్రభుత్వం చెబుతున్న పి4 నిబంధనలకు కూడా వ్యతిరేకమన్నారు. వెంటనే ఈ ఉచిత కేటాయింపులను రద్దు చేసి చట్టబద్ధంగా ఐటి కంపెనీలకు లీజులకివ్వాలని డిమాండ్ చేశారు. లీజు నిబంధనలు అమలు చేయని కంపెనీలపై చర్యలు కూడా తీసుకోవాలని కోరారు. మల్లాంలో సోషల్ బాయికాట్ చేసిన పెత్తందార్లపై చర్యలు తీసుకోవాలి: కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని మల్లాం గ్రామంలో పెత్తందార్లు దళితులను సామాజిక బహిష్కర ణకు గురిచేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.



# ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి




ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ తీసి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ సార్వభౌమత్యాన్ని ప్రశ్నించే విధంగ దాడులు చేసిన ఉగ్రవాదుల పై ఉక్కుపాదం మోపాలి. భారత దేశం వైపు కన్నెత్తి చూడకుండా ప్రధాని నరేంద్ర మోదీ చర్యలు చేపట్టాలి.ఇందిరా గాంధీ దేశ సమగ్ర తను కాపాడేందుకు పాకిస్తాన్ మెడలు వంచి, భారత దేశం వైపు చూడకుండా చర్యలు చేపట్టారు.జమ్మూ కాశ్మీర్ భారత దేశంలో భాగం.కాశ్మీర్ పై ఎవరు కన్నేసిన ఊరుకునేది లేదు.కశ్మీర్ లో రక్షణ చర్యలు చేపట్టి, శాంతి నెలకొల్పేలా చర్యలు చేపట్టాలి యావత్ భారత జాతి గర్వించేలా పాకిస్తాన్ ఉగ్ర వాదులకు తగిన గుణపాఠం చెప్పాలి.అవసరమైతే సర్జికల్ స్ట్రైక్ చేసి, ఉగ్ర మూఠాలను మట్టుబెట్టాలి.భారత ప్రభుత్వం ఉగ్ర దాడుల పై ఎటువంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టంగా చెప్పకపోవడం బాధాకరం.. రా, ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తున్నాయి అని ప్రశ్నించారు. భారత సైన్యం బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అగ్నివీర్ తో భారత సైన్యం అనుకున్న స్థాయిలో బలోపేతం కావడం లేదని,శాశ్వత ప్రాతిపదికన సైన్యం భర్తీ చేపట్టాలని అన్నారు.ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకోవా ల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఉగ్ర వాదుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం.మృతుల కుటుంబాల్లో ఒక్కో కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం చెల్లించాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినోదం.. విజ్ఞానం..



వేసవి సెలవులు మళ్లీ వచ్చాయి. దాదాపు రెండు మూడు దశాబ్దాల క్రితం అయితే, ఎంత గొప్పగానో వుండేవి. వేసవి సెలవుల కోసం పిల్లలు, పెద్దలూ వేయి కళ్లతో ఎదురుచూసేవారు. గ్రామాల్లో వుండేవారు పట్టణాలకు, పట్టణాల్లో వుండేవారు గ్రామాల్లోని అమ్మమ్మ, నాయనమ్మల ఇళ్లకు వెళ్లేందుకు ఎంతో ఉత్సుకతతో వుండేవారు. వేసవి సెలవులు పిల్లలకు ఆహ్లాదకర సమయం. వేడి గాలులు వీస్తు న్నా, స్నేహితులతో ఆడుకోవడం, కొత్త ప్రదేశాలు చూడటం, కొత్తకొత్త ఆహార పదార్థాలను రుచి చూడటం మహా సరదాగా వుంటుంది. వేసవి సెలవులు పిల్లలకు అతి పెద్ద ఆటవిడుపుగా, మనోల్లాస వేదికలు గా వుంటాయి. కాలంతో పాటు జీవన విధానం లోను, బాల్యంలోనూ అనేక మార్పులొచ్చాయి. నేటి తరానికి ఆధునిక వేసవి మొక్కుబడిగా మారింది. కొందరు విద్యార్థులకైతే, మామూలు రోజులకూ వేసవి సెలవులకు పెద్ద తేడా కనిపించదు. అయితే ఈ సెలవులను కేవలం వినోదం కోసమే కాకుండా, వారిలో విజ్ఞాన తృష్ణను పెంచేలా ప్రణాళికలు వేయడం తల్లిదండ్రుల బాధ్యత. వారి స్తోమతకు తగిన విధంగా మార్గదర్శనం చేయడం ఉపాధ్యాయుల వంతు. 'విద్య అనేది జీవితానికి సన్నాహం కాదు, విద్య అంటే జీవితమే' అంటాడు జాన్ డ్యూయీ అనే విద్యావేత్త. నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ. వేసవి సెలవుల్లో పొందే అనుభవాలు, గడించే విజ్ఞానం కూడా విద్యలో భాగమే. ఈ విషయాన్ని ఇప్పటి కార్పొరేట్ చదువులు మరుగుపరుస్తున్నాయి. చాలామంది తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో పిల్లలను వివిధ కోచింగ్ సెంటర్లకు తరిమేస్తుంటారు. కేవలం పరీక్షలు, ర్యాంకుల కోణంలో కాకుండా, నిజమైన లోకజ్ఞానం కూడా అవసరమే. పిల్లల ఆసక్తి మేరకు సైన్స్ మ్యూజియంలు, ప్లానిటోరియంలకు తీసుకెళ్లడం, చారిత్రక ప్రదేశాలను చూపడం గొప్ప అనుభవం, విజ్ఞానదాయం కూడా. సమకాలీన అంశాలపై పట్టు సాధించేందుకు పుస్తకం, దినపత్రికల పఠనం, గ్రంథాలయాలకు వెళ్లడం ఎంతగానో దోహదపడతాయి. మొబైల్ ఫోన్లకు అలవాటు పడిన పిల్లలు ఇతర పుస్తకాలు చదవడం ఎప్పుడో మర్చిపోయారు. నాలుగు గోడల మధ్య పాఠ్యాంశాలను వల్లెవేసే పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేస్తే%ా% ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు%ా% భాష, భావాల వెల్లడిలో సృజనకారులుగా తయారవుతారు. కంప్యూటర్ విద్యకు అలవాటు పడిన పిల్లలు అందమైన చేతిరాతను కూడా మర్చిపోతున్నారు. గతంలో సెలవుల్లో స్నేహితులకు రంగురంగుల కాగితాలపై నిండుగా, అందమైన అక్షరాలతో ఉత్తరాలు రాసే అలవాటుండేది. ఇప్పుడా అలవాటు పూర్తిగా కనుమరుగైపోయింది.

# గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

కమాన్ పూర్: గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎంపీపీ మల్యాల రామ్ చంద్రం గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ్ అన్నారు. కమాన్‌పూర్ మండలంలోని పిల్లి పల్లె వద్ద గల ఎల్లమ్మ గుడి వద్ద బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని వారి ఆధ్వర్యంలో కమాన్ పూర్ జూలపల్లి పేరాపల్లి పెంచిక లపేట గ్రామాల్లోని గౌడ వృత్తిదారు లకు కాటమయ్య రక్షకవచ్ కిట్ లపై అవగాహన కల్పించారు.




## వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు తో నిరాశన

*వేములవాడ, ఏప్రిల్, 23, తెలంగాణ పత్రిక: వేములవాడ పట్టణంలో బిజెపి టౌన్ ప్రెసిడెంట్ రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి చనిపోయిన వారి ఆత్మలు శాంతి చేకూరే విధంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, మరియు రేగుల మల్లికార్జున్, సంటి మహేష్, మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.*

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## చర్ల మండల కేంద్రంలో సర్వే నెంబర్ 117 గల

# ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించాలి

**- ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలిగించి నివాసాన్ని కొనసాగిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించిన బహుజన్ సామాజిక్ పార్టీ (బీ ఎస్ పీ) మండల అధ్యక్షులు కొండా కౌశిక్ - భూభారతి చట్టం ప్రకారం ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు.:జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్...**



చర్ల ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) చర్ల మండల కేంద్రంలో ని రాహుల్ విజ్ఞాన్ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు కై విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మండలంలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొండా కౌశిక్ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సమీపంలో గల సర్వేనెంబర్ 117 లో గల ప్రభుత్వ భూమిని ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు చట్టానికి వ్యతిరేకంగా ఆక్రమించడం జరిగిందని, ఆ విషయాన్ని తెలుకున్న మండల తహసిల్దార్ భూమిని సర్వే జరిపి, ప్రభుత్వ భూమిగా గుర్తించి, ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తే ఆ బోర్డును ఆక్రమణదారులు దొంగతనంగా తొలగించారని, అట్టి విషయాన్ని చర్ల మండల తహసిల్దార్ దృష్టికి అనేకసార్లు వినపత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యమన్నారు. చర్ల మండల పర్యటనకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు వినతి పత్రం ఇచ్చారు. హెచ్చరిక బోర్డును తొలగించిన దుర్మార్గుల పై వెంటనే రెవిన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టకపోవడం వల్లే వారు దౌర్జన్యంగా అక్కడ నివాసం ఉంటున్నారని కలెక్టర్ కి తెలిపారు. ఈ విషయంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి మానుకోవాలన్నారు. ప్రభుత్వ అధికారులు స్వాధీనపరచుకున్న అట్టి ఇళ్ళల్లో అక్రమ దారులు నివాసం ఉండడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి దౌర్జన్యంగా అక్కడే నివసిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తక్షణమే చేపట్టి వారిని అక్కడనుండి ఖాళీ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కలెక్టర్ ని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలిగించిన వారిపై రెవిన్యూ అధికారులు స్వాధీన పర్చుకున్న ఇండ్లలో నివాసం ఉంటున్న దుర్మార్గుల పై చట్టపర చర్యలు చేపడతామని తెలిపారు.

## తన దృష్టికి వచ్చిన సమస్యల

# పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

**3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన:ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రజలకు / ఉప్పల్ ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక )తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మరియు మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దగాపడ్డ దళితుల చైతన్య యాత్ర ప్రారంభం

**- యాత్రను ప్రారంభించిన సింగరేణి రిటైర్డ్ జిఎం ఆనందరావు.- హక్కులు అమలయ్యే వరకు వెనుతిరిగేది లేదన్న బొమ్మెర శ్రీనివాస్.**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలో ఏజెన్సీ ప్రాంతలో దగాపడ్డ దళితుల మేల్కో చైతన్య యాత్ర సింగరేణి రిటైర్డ్ జిఎం ఆనందరావు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో తొలగించిన ఎస్సీ,బిసి స్థానిక జెడ్పిటిసి,ఎంపీటీసీ, రిజర్వేషన్ స్థానిక ఉద్యోగ నియామకాలు వెంటనే అమలు చేయాలి.కట్టుకున్న ఇంటిపైన సాగు భూమి,పోడు భూమిపై ఆంక్షలు లేకుండా అక్కుపత్రాలు ఇచ్చి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో షెడ్యూల్డ్ కులాలను హక్కులకు దూరం చేయొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కులు దగా పడ్డ దళితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ చైతన్య యాత్ర గ్రామాలు, మండలాలు,జిల్లాలు చుట్టుకొని హైదరాబాద్ నగరాన్ని తాకుతుందని దీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాదు షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కాకెల్లి సైమన్,మంద వెంకటేశ్వర్లు,రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్, ఐక్య సంఘాల వేదిక జిల్లా నాయకులు మెంతిని ప్రభాకర్ అరుణోదయ కళామండలి జిల్లా కళాకారుడు మెంతిని కొండలరావు,నరాల రాజేష్ జిల్లా నాయకులు మీసాల రాములు, సరికొండ స్వామి,కత్తుల వెంకన్న,ఎనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి.!

**తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రావిపల్లి శ్రీరామ్ రెడ్డి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక):ఇటీవల కురిసిన వడగండ్లతో పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రావిపల్లి శ్రీరామ్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు గడీల భైరవరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సిద్దిపేట జిల్లా సమావేశం బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో కురిసిన వడగండ్ల వాన వల్ల అనేక పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. వరి, మొక్కజొన్న, కీరదోస, పొద్దు తిరుగుడు, మామిడి తోటలకు నష్టం జరిగిందన్నారు. ఎకరానికి రూ.20 వేల నష్ట పరిహారము ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాని రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. రైతు భరోసా వెంటనే పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అడవి పందులు, కోతుల వల్ల జరుగుతున్న పంటల నష్ట నివారణకు రైతులకు రాయితీ సోలార్ ఫెన్సింగ్ కోసం డబ్బులు మంజూరు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర సలహాదారుడు పులి రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షుడు పి.వెంకట్ రెడ్డి సిద్దిపేట మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం

## ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక)పెహల్గాంలో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం ఉంచాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు.ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# ముగిసిన పంచాయతీ కార్యదర్శుల శిక్షణ



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23:భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు ప్రజా ఫిర్యాదుల విభాగం , సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో, డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, తెలంగాణ ఏర్పాటు చేసిన 'సమాచార హక్కు, గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై కేంద్రం పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, తెలంగాణ భాగస్వామ్యంతో కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల కోసం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.మొదటి రోజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో పారదర్శకతను ప్రోత్సహించడం, సమాచార హక్కు చట్టం–2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర, గ్రామ సభసమాచార హక్కువంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో కూడిన పాలన యొక్క ప్రాముఖ్యత, మహిళా గ్రామ సభలు, గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర , వివిధ శాఖలు, స్వయం సహాయక బృందాలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవడానికి అవసరమైన వ్యూహాలపై చర్చించారు. అనంతరం మహిళా గ్రామ సభల ద్వారా మహిళా, శిశు-స్నేహపూర్వక గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రెండవ రోజు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులకు ఒక సమాచార భాగస్వామిగా ఎలా ఉండగలరు, మహిళాప్రజా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిని అధిగమించడానికి పంచాయతీ కార్యదర్శి ఎలా సహాయం చేయగలరు అనే అంశాలపై బృంద చర్చలు జరిగాయి. గ్రామ సభను బలోపేతం చేయడంలో వివిధ భాగస్వాముల పాత్ర, మహిళా గ్రామ సభల కోసం ప్రజలను సమీకరించే వ్యూహాలు, గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు అమలు ద్వారా పారదర్శకతను ఎలా ప్రోత్సహించాలనే విషయాలపై కూడా చర్చించారు.మధ్యాహ్నంబాలల హక్కులపై నిపుణులు అవగాహన కల్పించారు. చివరిగా, పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు, సవాళ్లపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లాకు చెందిన 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ ఆర్‌టీఎమ్ ఇంచార్జ్ రాంబాబు ముగింపు కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. వారి యొక్క విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. డాక్టర్ ఎం.సి.ఆర్. మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగం అభినందించింది.

# ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా....

**- శుభాకాంక్షలు తెలిపినఅధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు**



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 23 :– ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారానికి ఎంపికై ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు కలెక్టర్ ను కలిసి సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆశీర్వచనాలు అందచేసి ప్రధాని చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న చిత్రాన్ని జ్ఞాపికగా అందచేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు ప్రమోద్ కుమార్, గెడం మాధవ్, పడకంటి సూర్యకాంత్, కందుల రవీందర్, నర్సింలు, వేణు, సంజీవ్, సతీష్, సత్యం, శ్రీను, వేద పండితులు ఓం ప్రకాష్ శర్మ, దీపక్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు ప్రమోద్ ఖత్రీ మాట్లాడుతూ.... గిరిజనులు అధికంగా నివసించే నార్నూర్ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రధాని చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ అవార్డు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఇదే స్పూర్తితో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడపాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను

# సద్వినియోగం చేసుకోండి

**- లోకేశ్వరం మండలంలో పలు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- తాలు, తప్ప పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన్మద్, లోకేశ్వరం, ధర్మోరా, వట్టోలి, నరసింహ నగర్ తండా, పుస్పూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలని బుధవారం ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, వారికి అమ్మి మోసపోవద్దని రైతులను కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అదేవిధంగా తాలు,తప్ప పేరుతో సెంటర్ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అలాగే అకాల వర్షాలకు రైతులు నష్టపోకుండా టార్పాలిన్ కవర్లు,గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం మల్లేష్ కుమార్, పిఎసిఎస్ ఛైర్మన్ రత్నాకర్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరం నారాయణరెడ్డి, బైంసా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎంపీపీ లలిత భోజన్న, నాయకులు సాయన్న,జయసాగర్ రావు,గన్ను వెంకట్ రెడ్డి, శంకర్ గౌడ్, ఐకెపి సిబ్బంది, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# "భూభారతితో భూ సమస్యల పరిష్కారం!

# - పట్టా పుస్తకాల్లో మ్యాపింగ్‌తో భూములకు రక్షణ

**- సదాశివనగర్ అవగాహన సదస్సులో కలెక్టర్**



ఎల్లారెడ్డి, ఏప్రిల్23(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో నూతనంగా అమలుచేస్తున్న భూ భారతి చట్టంతో భూ సమస్యలు సులభ పద్ధతిలో పరిష్కారమవుతాయని కామారెడ్డి కలెక్టర్ ఆశీష్ సంగ్వన్ పేర్కొన్నారు.సదాశివనగర్ మండల రైతువేదిక ఆవరణలో తహసీల్దార్ గంగసాగర్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటుచేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు.నూతన భూభారతి చట్టం ద్వారా భూముల సమస్యలు పరిష్కారమవుతాయని,రైతుల భూములకు ఐడీ ఇస్తామని అన్నారు.రైతు పట్టాదారు పాస్ పుస్తకంలో అతడి పొలాన్ని మ్యాపింగ్ చేస్తామని అన్నారు.ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ,తోటి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం–2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని,సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు.భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్‌కు లేదా సీసీఎల్ఏకు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు.ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు.రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు.భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి,కలెక్టర్‌కు అధికారాలు కల్పించారని తెలిపారు.సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీల్ చేసుకోవచ్చని సూచించారు.ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద,కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్‌కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.కాగా ప్రతీ గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి,ప్రతీ సంవత్సరం గ్రామాలలో రికార్డ్ డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతీ గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఏఎంసి ఛైర్మన్ సంగ్యానాయక్,సీడీసీ ఛైర్మెన్ ఈర్షదుద్దీన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,సోసైటీ ఛైర్మన్ కమలాకర్ రావు,మాజీ వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి,నాయకులు సురేందర్ రాథోడ్,రాజేందర్, బీరయ్య,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కాకతీయ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



నర్సంపేట ఏప్రిల్ 22 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణ కేంద్రంలో గల కాకతీయ కళాశాల విద్యార్థుల ప్రభంజనం మంగళవారం రోజు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కాకతీయ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారు. ఎంపీసీ విభాగంలో కె బిందు. 985, ప్రథమ సంవత్సర విభాగంలో సిహెచ్ దివ్య ప్రసన్న 463, ఎండి సజ్జియ్య 461, ఎండి సంరిన్ ఎండి స461, బైపిసి విభాగంలో ద్వితీయ సంవత్సరం విభాగంలో జి గంగోత్రి 977,ప్రథమ సంవత్సర విభాగంలోజె శివాని 424 సాధించారు. వీరిని కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్ రెడ్డి , ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ గొగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రశంసిస్తూ అలాగే 91% ఉత్తీర్ణత సాధించినందుకు అధ్యాపకులను అభినందించారు.

# ఉగ్రదాడిని ఖండించిన బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 23,(తెలంగాణ పత్రిక):జమ్మూకాశ్మీర్లో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ నాయకులు అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 28మంది భారతీయ ట్రెక్కింగ్ టూరిస్టులపై ఉగ్రవాదుల కాల్పులు ఏడుగురు ఉగ్రవాదులు కాల్పులు జరిపారు ఈ ఉగ్రవాదుల కాల్పుల్లో భారతియులు, పలువురు విదేశీ టూరిస్టులు ఉన్నారనీ, ఈ దాడికి పాల్పడింది తామేనని ప్రకటించిన టీఆర్ఎఫ్ ఉగ్రవాద సంస్థని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ను వెంటనే పట్టుకొని కాల్చి చంపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ కుకునూర్ పల్లి మండ శాఖ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. ఇంకా ముందు ఇలాంటివి జరగకుండా భారత ప్రధాని మోదీ, అమిత్ షా ఆధ్వర్యంలో ఖచ్చితంగా అతి త్వరలో పాకిస్తాన్ లో ఉన్న తీవ్రవాదానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మరణించిన వారికీ బరువెక్కిన హృదయంతో, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు సదానంద్ గౌడ్, బోనాల రాజు, రాజు గౌడ్ గణేష్, రమేష్ అఖిల్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అర్హత కలిగిన కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం లింగం పేట్ మండల కేంద్రం లోని బిసి కాలనీ కి చెందిన ఇబ్రహీం మమత రేకులషెడ్ ను కలెక్టర్ పరిశీలించారు. తాను కూలీ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాను అని, తన భర్త మరణించాడని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనీ కలెక్టర్ ను కోరారు. ప్రస్తుతం ఉన్న రేకుల షెడ్ ను తొలగించి, అదే స్థలంలో ఇల్లు కట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 5 లక్షల రూపాయలతో పాటు ఇతర మార్గాల ద్వారా ఇల్లు నిర్మించుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఇతర సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలకు రూ.70 వేల విలువగల లాప్టాప్ వితరణ

కల్లూరు ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) మండల పరిధి పెద్ద కోరుకొండి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మధిర మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కట్టా వెంకట నరసయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు రూ 70 వేల విలువగల లాప్టాప్ ను వితరణ చేశారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ లాప్టాప్ ను పాఠశాల హెచ్ఎం కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలైన కట్ట కుటుంబ సభ్యులకు విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ వేము రత్తమ్మ, మాజీ ఎంపిటిసి చిట్టిబాబు, స్థానిక ప్రముఖులు శ్రీనివాస్ రెడ్డి, మచ్చ హనుమంతరావు , జాస్తి వెంకటేశ్వరావు, చింతలపూడి ప్రసాద్ చింతలపూడి జనార్దన్ దేవభక్తిని రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



# గురుభక్తిని చాటిన గొప్ప శిష్యుడు ఏకలవ్యుడు

## - ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండల కేంద్రంలోని ఏకలవ్యుని విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి బుధవారం స్థానిక శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకాగ్రతలో ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకుని విద్యనభ్యసించి దేశ ప్రగతికి ఆదివాసీలు, ఎస్టీలంతా ముందుండాలని తెలిపారు. ఏకలవ్యుడు మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం కలిగి ఉన్న వ్యక్తి అని కొనియాడారు. ద్రోణాచార్యుని గురుకులంలో విలువిద్యను అభ్యసించాలని కోరికను కలిగి ఉండేవాడని, ద్రోణుడు తిరస్కరించడంతో బంకమట్టితో అతని విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని స్వాధ్యయనం ప్రారంభించారని అన్నారు. ఎంతో దీక్షతో విలువిద్యను అభ్యసించిన ఏకలవ్యుడు ద్రోణుడి ప్రియశిష్యుడని అన్నారు. ఏకలవ్యుడు విలువిద్యలో నైపుణ్యం సాధించిన తర్వాత, ద్రోణాచార్యుడు అర్జునుడి ప్రతిభను



కాపాడటానికి అతడి బొటనవేలు కోసి ఇవ్వమని కోరగానే ఏమీ ఆలోచించకుండా గురుదక్షిణగా తన బొటనవేలు ని కోసి ఇచ్చినట్లు పురాణాల ద్వారా మనకు తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిజెపి మండల అధ్యక్షులు సాయన్న, జయసాగర్, మెండే శ్రీధర్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - బయోమెట్రిక్ తంబు సిస్టన్ని రద్దు చేయాలి.- భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్



శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక.. భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తంబు సిస్టం అనేది అనివార్యంగా మారిన సందర్భంలో తంబు సిస్టం పెట్టలేక ఎంతోమంది కార్మికులు లబ్ధిపొందలేక పోయారని తక్షణమే తంబు సిస్టం రద్దు చేయాలని ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం నరసింహ డిమాండ్ చేశాడు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గత రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాల్గవ రాష్ట్ర మహాసభలో తీసుకున్న కర్తవ్యాలను తీర్మానాలను ఆయన బుధవారం నాడు జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. మహాసభ చేసిన తీర్మానాలు లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని, వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, భవన నిర్మాణ కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముడి సరుకు రేట్లు పెరిగి భవన నిర్మాణాలు ఆగిపోయిన సందర్భంగా కార్మికులకు నష్ట పరిహారం కింద నెలకు 15 రోజుల చొప్పున వేతనాలు చెల్లించాలని, లేబర్ బోర్డు నుండి గాయపడి చనిపోయిన కార్మికులకు 6 లక్షల నుండి పది లక్షలకు ఎక్స్‌గ్రేషియా పెంచి ఇవ్వాలని, నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పని ప్రదేశాలలో సేఫ్టీ పరికరాలు అమలు చేయాలని కార్మిక సంక్షేమ బోర్డు నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలన్నారు. 22 తీర్మానాలు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదం చేసినట్లు ఎం నరసింహ తెలిపారు. 75 మందితో నూతన కమిటీ అధ్యక్షునిగా మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్.కార్యనిర్వాక అధ్యక్షునిగా గన్నారం రమేష్ ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి నీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని విలేకరుల సమావేశంలో పల్లా దేవేందర్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్ మీట్ లో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు రాష్ట్ర కార్యదర్శిలు కమతం యాదగిరి మల్లికార్జున్ శివశంకర్ ఎస్ మల్లేష్ కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రాగిరి అన్నపు ప్రభు ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూ భారతి

## - నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి

ఊరుకొండ ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల యొక్క దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు విప్లవాత్మకమైన భూ భారతి చట్టంను రూపొందించిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందని అన్నారు. ఎంతోమంది మేధావులు,అధికారులు భూ భారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు.గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాధాబైనామా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రక్రియ ద్వారా తమ సాధాబైనామాలను క్రమబద్ధీకరించుకోవచ్చునని సూచించారు. అంతేకాకుండా, వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. భూ సమస్యకు సంబంధించి తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం లభించని పక్షంలో, బాధితులు ఆర్.డి.ఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి) లేదా, జిల్లా కలెక్టర్, లేదా సి.సి.ఎల్.ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లకు వరుసగా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు.



ఈ అప్పీల్ ప్రక్రియ కూడా నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయబడుతుందని జిల్లా కలెక్టర్ వివరించినారు.భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరింత పారదర్శకత మరియు కచ్చితత్వం కోసం ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుందని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి భూమి రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఆ భూమి యొక్క సర్వే నిర్వహించి మ్యాప్ తయారు చేయబడుతుంది. ఈ మ్యాప్‌ను కూడా భూమి యజమానికి అందించే పాస్ పుస్తకంలో పొందుపరుస్తారు. దీనివల్ల భవిష్యత్తులో భూ సరిహద్దులు మరియు యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు తలెత్తే అవకాశం ఉండదని తెలియజేశారు.భూ భారతి చట్టం ప్రజలందరికీ మేలు చేకూర్చే ఒక గొప్ప చట్టమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు.ఈ చట్టం అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు.ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్,ఆర్.డి. ఓ శ్రీనివాసులు,తహశీల్దార్ ఎండి యూసుఫ్ అలీ,ఎంపీడీవో కృష్ణయ్య ,వ్యవసాయ అధికారి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్, ఊరుకొండ మండల ముఖ్య నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ & కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఎలిగేడు, ఏప్రిల్23, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ గ్రామంలో, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అలాగే ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఏ. ఏ. సి నిధులు స్పెషల్ ఫండ్స్ ద్వారా నూతన వంట గది, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు, పనులకు రూ. 43 లక్షల రూపాయలతో బుధవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బుధవారం రోజున ఎలిగేడు మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 24 కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు, 24 లక్షల 2 వేల 784 రూపాయల విలువగల చెక్కులను, 69 మంది లబ్ధిదారులకు 20,27,500/- లక్షల విలువగల సీఎంలను స్థానిక నాయకులతో కలిసి పంపిణి చేసిన స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ, పేదల కోసం కడుపునిండా భోజనం చేయాలని స్వర్గీయ ఎన్టీఆర్ రెండు రూపాయలకే ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా, పేదలు కూడా సన్న బియ్యంతో భోజనం చేయాలని లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. అలాగే తను గెలిచిన సంవత్సర కాలంలో ముఖ్యమైన రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల సంక్షేమ కోసమే పని చేస్తున్నారని, నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన సమయంలో ఎక్కడ జరగదని ఉదాహరణ ధాన్యం కట్టింగ్



లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని, ప్రజలకు ఫ్రీగా పంపిణీ సాగిస్తున్నానని మనకు జిల్లా కేంద్రానికి బస్సు డిపో మల్లూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, డి ఈ దేవేందర్, ఏఈ రవీందర్, ఏపీఎం సుధాకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు, హర్షణ పల్లి వెంకటేశ్వర్ రావు, కొండ తిరుపతి గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, గోపు విజయభాస్కర్ రెడ్డి, బూర్ల సత్యనారాయణ, పెద్దపెల్లి దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల వినూత్న నిర్ణయం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 23:నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ పై వినూత్న నిర్ణయం తీసుకున్నారు. బుదవారం నగరంలో ట్రాఫిక్ సిఐ.ప్రసాద్ ఆద్వర్యంలో ఎస్ఐ.సుమన్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించకుండా నూతన హెల్మెట్ కొనిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించని వారిలో మార్పు కోసం హెల్మెట్ ఆవశ్యకత మీద వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించడం మా అభిమతం కాదు మీ రక్షనే మా ధ్యేయమని తెలిపారు.

# రైతు మహోత్సవం స్టాళ్లను సందర్శించిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 23 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించిన రైతు మహోత్సవం బుధవారం ముగిసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహించారు.నిజామా బాద్,కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్,జగిత్యాల జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్టాళ్లను సందర్శించారు.అధిక దిగుబడులను అందించే వంగడాలు,మేలు జాతి పాడి పశువులు, సాగు పరికరాలు, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను తిలకించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెలకువలు, సస్యరక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల,అధిక దిగుబడులను అందించే వంగడాలు,తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. బుధవారం చివరి రోజు సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య రైతు మహోత్సవం స్టాళ్లను సందర్శించారు.

# ఈ నెల 25న భూభారతి అవగాహన సదస్సు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23: ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో భూభారతి చట్టం పట్ల అవగాహన కల్పించనున్నట్లు ఆత్మకూరు తాసిల్దార్ షేక్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ తన కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న నూతన భూభారతి సదస్సును జూరాల రైతు వేదిక భవనంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరవుతున్నారని ఆయన తెలిపారు

# జోరుగా సాగుతున్న ఉపాధి హామీ పనులు


## పెద్ద మొత్తంలో హాజరైన ఉపాధి హామీ కూలీలు

లక్ష్మణ చందా మండలం – జిల్లా ప్రతినిధి– ఏప్రిల్ 23– తెలంగాణ పత్రిక స్థానిక మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఈ వారంలో మొత్తం కూలీలు 450 మందికి డిమాండ్ పెట్టగా మంగళవారం రోజున 435 మంది కూలీలు హాజరైనట్లు 15 మంది కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతోపాటు ఆయా సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు



# ఇష్టంతో చదివింది... ఇంటర్‌లో మెరిసింది!

## కేశంపేట గ్రామానికి గర్వకారణంగా తలసాని శ్రీనిధి ప్రతిభ





కేశంపేట, ఏప్రిల్ 23( తెలంగాణ పత్రిక):కేశంపేట గ్రామానికి చెందిన తలసాని శ్రీనిధి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించింది. ఎంపీసీ గ్రూపులో 470కి 465 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంక్‌ను సాధించి గ్రామానికి పేరు తెచ్చింది. శ్రీనిధి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తలసాని వెంకట్ రెడ్డి మనుమరాలు, తలసాని హరీష్ రెడ్డి %-% మంజుల దంపతుల కుమార్తె.ఆమె సాధించిన విజయంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, శ్రీనిధి మెరుగైన ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు ఆమెను అభినందిస్తూ మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

# రమనీయంగా రైతుమహెూత్సవం



సోన్ మండలం ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక. నిర్మల్ ఏ డి ఏ వూరగొండ విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో సోన్ మండల రైతులు నిజామాబాద్ లో జరిగిన రైతు మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ శాస్త్రవేత్తలు, పలువురు వ్యవసాయ నిపునులు, అభ్యుదయ రైతులు ఎన్నో చక్కటి విషయాలను నూతన వ్యవసాయ పద్ధతులను మరియు సకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చక్కగా వివరించారు దీనివల్ల తమకెంతో మేలు జరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ సందర్శకులను అమితంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సోన్ మండల వ్యవసాయ అధికారి గొల్లపల్లి వినోద్ కుమార్ నాయకత్వం వహించారు, ఏ ఈ ఓ లు ప్రగతి, ఉమామహేశ్వరి, అశోక్ కుమార్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గిరిజన రైతుబిడ్డ



ఎల్లారెడ్డి, ఏప్రిల్23(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం యాచారం తాండకు చెందిన గిరిజన రైతు బానోత్ బానోత్ రాజు-శాంతాబాయి కుమార్తె మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో బానోత్ శ్రేయ ఎంపీసీ గ్రూపులో 463/470 వచ్చిందని తల్లిదండ్రులు తెలిపారు. తమ కూతురు గిరిజన తండాలో పుట్టి మంచి ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన శ్రేయను తాండ నాయకులు అభినందించారు.

## మే డే ను జయప్రదం చేయండి

## బిఆర్‌టి యు జిల్లా అధ్యక్షుడు గోనె

నర్సంపేట ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) మే 1న జరిగే మేడే ను కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పిలుపునిచ్చారు. ఈరోజు నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్ లో మేడే ను జయప్రదం చేయాలని కోరుతూ మార్కెట్ యార్డులో అమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరు లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి అమరులైన వారిని స్మరించుకుంటూ భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత స్మృతులు జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికుద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకొని జరుపుకునే మేడే కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని అన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ ,కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాదువాయి యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల రవి, హమాలీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, మార్కెట్ నాయకులు మూట పెద్ద మనుషులు అన్నం రాజు, కడారి అనిల్, కుమారస్వామి, రాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి :కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పీఎం సూర్యగర్ పథకంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో మోడల్ సోలార్ విలేజ్ ఎంపిక కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా స్థాయి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో జిల్లాలోని 5000 పైగా జనాభా కలిగిన 19 గ్రామాలను 2011 జనాభా లెక్కల ప్రతిపదికన పి ఎం సూర్యగర్ మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన గ్రామాలకు తదుపరి కాంపిటీషన్ తేదీ నుండి 6 నెలలు తర్వాత మోడల్ సోలార్ విలేజ్ 19 గ్రామాల నుండి ఒక మోడల్ సోలార్ విలేజ్ ను ఎంపిక చేయడం జరుగుతుందను తెలిపారు. తర్వాత కేంద్ర నిధులతో ఎంపిక చేయబడ్డ గ్రామంలో ప్రభుత్వ భవనాలకు, స్ట్రీట్ లైట్లకు వాటర్ పంప్ సెట్స్ లకు మొదలగు వాటికి సోలార్ సిస్టంలను



ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అన్నారు.వి. విక్టర్ అడి షనల్ కలెక్టర్ రెవెన్యూ , కామారెడ్డి. బాదావత్ చందర్, సీఈవో జిల్లా పరిషత్, కామారెడ్డి. బి రవి కాంత్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, కామారెడ్డి. ఎన్. శ్రావణ్ కుమార్ కామారెడ్డి ఈ. రమణ, జిల్లా మేనేజర్, టిజి రెడ్కో కామారెడ్డి మరియు నిజామాబాద్. కే. మురళి, డిస్టిక్ పంచాయతీ అధికారి, కామారెడ్డి.

# 2వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

## - సమ్మెకు మద్దతు తెలిపిన విద్యార్థులు- సమ్మెలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



కామారెడ్డి, ఏప్రిల్ 23 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పార్ట్ టైం అధ్యాపకులు చేపట్టిన నిరోధిక సమ్మె రెండో రోజుకు చేరింది. నిరవధిక సమ్మెలో భాగంగా పార్ట్ టైం అధ్యాపకుల ఆధ్వర్యంలో మంగళవారం కాశ్మీర్ పహల్గావ్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ విద్యార్థులతో క్యాంపస్ ఆవరణలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాలలో తమ సర్వీసులకు వెయిటేజీ ఇవ్వాలన్నారు. వెంటనే తమకు మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన పోరాటాన్ని గుర్తించి తక్షణమే తమకు న్యాయం చేయాలని పార్ట్ అధ్యాపకులు కోరారు. పార్ట్ టైం అధ్యాపకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి కి వినతి పత్రం అందించారు. మీ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనివర్సిటీల జాయింట్ సెక్రెటరీ డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా. కనకయ్య, డా. శ్రీను కేతవాత్, డా. రమేష్, డా.శ్రీకాంత్ గౌడ్, డా. పోతన, డా.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# పాల రైతులకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

## తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23ఐదు నెలలుగా పాల రైతులకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు ఇవ్వాలని తెలంగాణ పాల ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పాలశీతిలీకరణ కేంద్ర ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..పశు పోషణ పథకాన్ని అమలు చేస్తూ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలన్నారు.లీడర్ కు 5 రూపాయల ప్రోత్సాహం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. పశువుల దానాను సబ్సిడీపై అందించాలన్నారు.పాడిని ఉత్పత్తి చేసే రైతులకు వ్యక్తిగత భీమా సౌకర్యం కల్పించాలన్నారు.రాష్ట్రంలో మదర్ డైరీ,విజయ డైరీ, కరీంనగర్ డైరీ, ముల్కనూరు డైలీలతో పాటుగా పలు ప్రవేటు సంస్థలు తక్కువ రేట్లకు పాలు సేకరించి పాల రైతులకు నష్టం కలిగిస్తుంది అన్నారు.ఒకవైపు ప్రభుత్వం విదేశీ పాలను పాల పొడిని దిగుమతి చేసుకుంటూ ఇక్కడి పాల రైతులకు నష్టం కలిగిస్తుంది అన్నారు. తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు పాలనేతలకు ఎలాంటి రక్షణ కల్పించడం లేదన్నారు. సబ్సిడీ కూడా కోట్లాది రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు.ఏప్రిల్ 24న ఆలేరులో జరుగు పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతాంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,రైతు సంఘం మండల అధ్యక్షులు సుదగాని సత్త రాజయ్య,కోమటిరెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కల్పించే చట్టం-భూభారతి చట్టం

## రైతులు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొని చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి:వేములపల్లి తాసిల్దార్ పుష్పలత



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 23:రైతుల భూములకు రక్షణ కల్పించే చట్టం భూభారతి చట్టం అని వేములపల్లి తాసిల్దార్ పుష్పలత అన్నారు. మండలంలో రైతులకు భూభారతి అవగాహన సదస్సు నిర్వహించేందుకు బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కలిసి భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 పై తదితర అంశాలపై ఎమ్మార్వో పుష్పలత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ శుక్రవారం నాడు సల్కునూరు ఎక్స్ రోడ్డు ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ నందు వేములపల్లి మండల రైతులకు భూభారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించి ధరణి పోర్టల్ లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరుకుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఈ చట్టం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, దీనిని అమలు చేసే బాధ్యత పూర్తిగా అధికారులపై ఉందని, అందువల్ల అధికారులు చట్టం పట్ల పూర్తిగా లోతుకు వెళ్లి అధ్యయనం చేసి రైతులకు మేలు చేయాలని కోరారు.రైతులు అవగాహన కార్యక్రమానికి పాల్గొని భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎస్సై డి. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ,తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి ,ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలిక పాఠశాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన జీవీఎస్ ప్రభావతి (ఎస్.ఏ తెలుగు ) ఉద్యోగ పదవి విరమణ వీడ్కోలు సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దోమకొండ మాజీ జడ్పిటిసి తిరుమల గౌడ్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి పదవ విరమణ సహజమని విధి నిర్వహణలో చేసిన మంచి పనులు స్థిర స్థాయిగా ఉంటాయని అన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలు ప్రభావతి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ చరిత్రలో మైలిరాయిగా నిలిచిపోతుంది. నేను 27 సంవత్సరాలుగా విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతకి ఎంతో కృషి చేశానని పేర్కొన్నారు తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం ఇలాంటి వృత్తిలో రాణించడం ఆ ఉపాధ్యాయురాలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతూ అందించాలని కోరారు. సమాజంలో అందరికంటే ఉపాధ్యాయుడికి తగిన%ఎ% గౌరవం లభిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు మానవత విలువలు పెంపొదించాలని కోరారు.%ఎ% ఉపాధ్యాయురాలు ఎంతో ఇష్టంగా ఆ వృత్తిలో రాణించి మరి ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నత విద్యను అభ్యసించేలా ఉండాలని కోరారు నేటి సమాజంలో విద్యయే పిల్లలకు సరైన ఆస్తి అని



విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యుత్ తోనే మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని దోమకొండ బాలికల పాఠశాలలో సుదీర్ఘంగా పనిచేసిన నాకు క్రమశిక్షణ కట్టుబడి సమయపాలన పాటించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను శరీరకంగా మానసికంగా దృఢంగా తయారు చేశానని ఈ సందర్భంగా అన్నారు ఆరోగ్య రంగా ఉన్నప్పుడే విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. దీనికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు నాకు సహకరించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం మేముంటోలు ఇచ్చి దంపతులిద్దరికీ శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ,చారి, పద్మ,నర్సయ్య, బాలకృష్ణ ఇతర ప్రభుత్వ ఉద్యోగస్తులు బంధుమిత్రులు స్నేహితులు ఉపాధ్యాయ బృందాలు పాల్గొన్నారు.

# సుందరగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల25న కొబ్బరికాయల వేలం పాట



చిగురుమామిడి,ఏప్రిల్23(తెలంగాణ పత్రిక):మండలంలోని సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మే 8, 2025 నుండి మే 16, 2025 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున ఉదయం 10:30 నిమిషాలకు కొబ్బరికాయలు,కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కు వేలము పాట నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ అధికారి రాజ్ కుమార్ తెలిపారు ఉత్సాహం ఉన్న ఔత్సాహికులు ఈ వేలం పాటలో 5 వేల రూపాయలు ధరవత్తు కార్యాలయంలో చెల్లించి పాల్గొనాలని రాజ్ కుమార్ వెల్లడించారు నెల రోజులపాటు వ్యవధి గల ఈ వేలం పాటలో గుత్తేదారులు వేలంలో పాల్గొని నిబంధనలు పాటించాలని సూచించారు.

## మిత్రుని చెల్లెలు పెళ్ళికి సాయం...



నంగునూరు ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక):అమ్మానాన్న లేని అమ్మాయి వివాహానికి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లికి చెందిన రంగధాం భాను తోటి మిత్రుల సహాయంతో బుధవారం రూ. 11,016ల ఆర్థిక సహాయం అందించారు. గజ్వేల్ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన కనక ప్రసాద్ చెల్లెలు వివాహానికి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానని తన మిత్రుడు అయిన భానుకు ఫోన్ లో తెలియజేశాడు. దీంతో రంగధాం భాను తన మిత్రులందరి సహాయ సహకారాలతో వివాహానికి రూ. 11016ల ఆర్థిక సహాయం అందజేశారు.

# ఒకేషనల్ లో ఎస్సార్ విద్యార్థుల ప్రభంజనం




నర్సంపేట ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) ఇంటర్మీడియట్ ఒకేషనల్ పరీక్ష ఫలితాలలో నర్సంపేట లోని ఎస్సార్ ఒకేషనల్ విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయి స్థాయి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు ఎం పి హెచ్ డబ్ల్యు నూనావత్ అనూష 972, భుక్య శైలు 957, అజ్మీరా అంజలి 949 , గుగులోతు బిందు 935, ఎం ఎల్ టి మండల ప్రవళిక 864 ఎం 1%ర% ఇయర్ ఎల్ టి గ్రూప్ లో గోనెల బ్రాహ్మణి 483, ఈ టీ గ్రూప్ లింగాల వైష్ణవి 482 , పొన్నం హాసిని 467, ఎం ఎల్ టి జరుపుల తిరుపతి 461 ఎం పి హెచ్ డబ్ల్యు గిరికత్తుల వర్షిని 469, ఎక్కాల బన్నీ 458, మూనావత్ సంగీత ఈ టీ గ్రూప్ 455, మార్కులు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని కళాశాల కరెస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ తెలిపారు సాధించి న విద్యార్థులను లెక్చరర్స్ ను కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపల్ అజ్మీర సూరయ్య, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, నునావత్ రమేష్, జాట్ సునీత, ధరావత్ దేవ్ సింగ్, వరంగంటి సందీప్, వి శ్వేత బానోత్ వెంకన్న, లయన్ ప్రవీణ్ , శతారాశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాల్ని సాధించిన కాకతీయ కళాశాల కవల విద్యార్థులు

నర్సంపేట ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణానికి చెందిన . యం. డి అక్బర్ పాషా, తాహెర ల కవల పిల్లలు అయిన సమ్రీన్, శాజియాలు . ప్రకటించిన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగం నందు ఇరువురు 461 మార్కులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాన్ని సాధించారు. ఎండి అక్బర్ నర్సంపేట పట్టణంలో ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తూ కవల పిల్లలను కాకతీయ కళాశాలలో ఇంటర్ విద్యను చదివిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినులు మాట్లాడుతూ భవిష్యత్ లో మంచి ఉద్యోగాలు సంపాదించి మా తల్లిదండ్రుల పేర్లను నిలబెడతామని తెలిపారు.



# బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

## జూమ్ మీటింగ్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. బిఎల్ఆర్

తెలంగాణ పత్రిక మిర్యాలగూడ ఏప్రిల్ 23:వేసవి సెలవుల్లోనూ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట పట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో వర్చువల్ (జూమ్ )మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం బడిబాట షెడ్యూల్ ఇవ్వనప్పటికీ గత వారం రోజులుగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాలలో ఇండ్లకు తిరుగుతూ తల్లిదండ్రులను ఒప్పించి నమోదు చేయిస్తున్నందున ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .ఇదే స్ఫూర్తితో అంగన్వాడి ల నుండి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల జాబితా సేకరించి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం ఐదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఉన్నత పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులందరూ బాధ్యత వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు ఆధునిక వసతులు డిజిటల్ తరగతులు కంప్యూటర్ ల్యాబ్ లను వివరించి నమోదు చేయించాలని పేర్కొన్నారు. జూన్ మాసంలో ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించబడే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో నాతో పాటు నా కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ అందరూ ఉపాధ్యాయులతో



మమేకమై పాఠశాలల బలోపేతానికి చేయూతనందిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 29 ఉన్నత పాఠశాలలో సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహించుటకు దాతల సహకారంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి తోడ్పాటునందిస్తానని తెలిపారు. నిరుపేద అట్టడుగు వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని ఉపాధ్యాయులందరూ ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా స్వీకరించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారు చేయాలని బిఎల్ఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఎం బాలాజీ నాయక్, బుక్య లక్ష్మణ్ నాయక్, వరలక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి

## - జాబ్ మేళాలో పాల్గొన్న 4500 మంది యువకులు - వందకు పైగా పాల్గొన్న కంపెనీలు - 500కు పైగా ఉద్యోగ అవకాశాలు పొందిన నిరుద్యోగులు

శంషాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక.. సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి మరోసారి తన చేయూతనందించారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నాడు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారు. ఈ మెగా జాబ్ మేళాలో వివిధ రకాల కంపెనీలు దాదాపు 100కు పైగా కంపెనీలు పాల్గొన్నాయి. మెగా జాబ్ మేళలో శంషాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో నుండి భారీ ఎత్తున నిరుద్యోగ యువకులు రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ కు చేరుకున్నారు. ఈ మెగా జాబ్ మేళలో నిరుద్యోగులైన 500 మందికి పైగా ఉద్యోగాలు పొందగలిగారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కందకట్ల సిద్దు రెడ్డి చేస్తున్న సామాజిక సేవ ఎంతో గొప్పదని వర్ణించాడు అందరూ కూడా ఇటువంటి సమాజ సేవలో పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గతంలో సిద్దు రెడ్డి చేసిన అనేక సామాజిక కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. పాలమాకుల పాఠశాలలో సిద్దు రెడ్డి చేసిన సేవలను గుర్తు చేశారు. పాఠశాలలో కనీస అవసరాలు లేకుండా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న తరుణంలో సిద్దు రెడ్డి పాఠశాలను అందంగా తీర్చిదిద్ది విద్యార్థుల అవసరాలను తీర్చి విద్యార్థుల మన్ననలతో పాటు చుట్టుపక్క ప్రాంతాల ప్రజల మన్ననలు పొందాడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. మెగా జాబ్ మేళా నిర్వహించిన కందకట్ల సిద్దు రెడ్డి మాట్లాడుతూ



పుట్టిన గడ్డ ను అభివృద్ధి చేస్తానని నేను పుట్టిన ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహించినట్లు తెలిపాడు. అనేకమంది యువకులు ఉద్యోగం లేక ఇబ్బందిలో పడటం తాను గమనించినట్లు తెలిపాడు. నిరుద్యోగ సమస్య నుండి బయటపడి ఉద్యోగులుగా మారిన వారికి శుభాకాంక్షలు తెలియజేశాడు. ఉద్యోగం రాని వారు మరొకసారి ప్రయత్నించాలని తెలిపారు. సిద్ది రెడ్డి చేస్తున్న సామాజిక కార్యక్రమాలను శంషాబాద్ ప్రజలు గుర్తుచేసుకొని సంతోషం వ్యక్తపరిచారు.

# రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఆలయ చైర్మన్ ప్రభాకర్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23 రాయికోడ్ శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శీ కుల్కర్ణి ప్రభాకర్ రావు(సతీష్ పంతులు) ను తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షులు యం.రామేశ్వర శర్మ,తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వాణి దేవులపల్లి,మహిళా తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య కార్యదర్శి గాయత్రీ కుల్కర్ణి,సంగారెడ్డి జిల్లా తెలంగాణ బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు రామారావు దేశ్ పాండే, వినోద్ పాటిల్ జిల్లా జనరల్ సెక్రటరీ, కిషన్ రావు భక్షి జిల్లా కోశాధికారి,వెంకట్ రావు దేశ్ పాండే జిల్లా బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య ఉపాధ్యక్షుడు,వంశీ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య రామచంద్రపురం మండల జయంట్ సెక్రటరీ,సఖరాం జోషి రాయికోడ్ మండల తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య అధ్యక్షుడు,శ్రీనివాస్ జోషి రాయికోడ్,దేవులపల్లి హరికిషన్ తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య యువనాయకులు తదితరులు తెలంగాణ రాష్ట్ర బ్రహ్మణ సేవ సంఘ సమాఖ్య తరపున ఆలయ చైర్మన్ ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి ప్రశంసించారు.

# ఆదిలాబాద్: సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రజలు నమ్మవద్దు....

## ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– ఏప్రిల్ 23 :–ఆదిలాబాద్ సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను ప్రజలు ఎవరు నమ్మవద్దు అని డీస్పీప్రకటనను విడుదల చేశారు. తాజా పరిస్థితుల్లో మత విద్వేషాలతో ఇరు వర్గాలను రెచ్చగొట్టేలా పోస్టులు తయారు చేసి.. వాటిని ఫెస్ బుక్, ఇంస్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని బుధవారం స్థానిక డిఎస్పి కార్యాలయం నుంచి ఆయన వెల్లడించారు. ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ఎక్స్ లాంటి ఇతర సోషల్ మీడియాలలో పోస్టులను ఆదిలాబాద్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సూచించారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలు ఉంటే.. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం 24 గంటలు అప్రమత్తమై ఎలాంటి సంఘటనైనను ఎదుర్కొనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. అత్యవసర



సమయంలో ప్రజలు డయల్ 100ను సంప్రదించాలని, జిల్లా పోలీసు యంత్రాంగం ఐదు నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకునే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉందని తెలిపారు.

# పహాల్గాం ఘటన అత్యంత బాధాకరం

## బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్

షాదు నగర్/ ఏప్రిల్ 23 /తెలంగాణ పత్రిక: పహాల్గాం ఉగ్రదాడిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ స్పందించారు. అమాయక భారతీయ పర్యాటకులపై విచక్షణలేని కాల్పులు జరిపిన ఉగ్రవాదుల చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో దాదాపు 30 మంది మృతిచెందినట్లు సమాచారం ఉందని తెలిపారు."ఇది కేవలం హత్య కాదు, దేశ ఐక్యతపై దాడి. కాశ్మీర్లో ఉగ్రవాద సంస్థలను సమూలంగా నిర్మూలించేందుకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలి," అని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక విదేశీ శక్తుల కుట్ర ఉండే అవకాశం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టి అస్థిరత సృష్టించాలనే కుట్రలో భాగంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. భారతదేశంలో మతసౌభ్రాతృత్వాన్ని ఉగ్రవాదులు భంగం చేయలేరని, ప్రతి పౌరుడు ఈ సమయంలో దేశానికి అండగా నిలవాలని పిలుపుని చ్చారు." పర్యాటకులపై జరిగిన ఈ దుశ్చర్యను చూస్తూ కేంద్రం ఊరుకోకూడదు. దేశ భద్రతను కాపాడేందుకు, అమాయ కుల ప్రాణాలను రక్షించేందుకు ఉగ్రవాదులను తుడిచిపెట్టాల్సిన సమయం ఇది," అని మానపాటి ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. ఈ విషాద సమయం



లో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేదాకా ప్రతి భారతీయుడు ఐక్యంగా ఉండాలని, దీని కోసం వెనకడుగు వేయరాదని ఆయన పిలుపునిచ్చారు.

# సభ ఏర్పాట్ల ను పరిశీలించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక) బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంతో కలిసి వివరిస్తున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ స్థలానికి విచ్చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి స్వాగతం పలికి అనంతరం సభ స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్ కి మ్యాప్ ద్వారా సభ ఏర్పాట్లను వివరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజితోత్సవ సభకు విచ్చేయుచున్న లక్షలాది మంది ప్రజలకు పార్టీ శ్రేణులకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగింది, వాహనాల పార్కింగ్ తాగునీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు సభను వీక్షించడానికి కావలసిన ఎల్ఈడి స్క్రీన్స్ ,విద్యుత్ లైట్లు అన్ని రకాల సౌకర్యాలతో సర్వం సిద్ధం చేస్తున్న మని తెలిపారు, అనంతరం



కేటీఆర్ సూచనలు సలహాల మేరకు మిగతా ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తామని తెలిపారు....

# కాశ్మీర్ లో టూరిస్టులపై జరిగిన అమానుషకాండ పట్ల సిపిఐ ఖండన

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23 జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంవ్ లో జరిగిన ముష్కరుల హత్యాకాండ వల్ల 27 మంది టూరిస్టులు బలి కావడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యంపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరే డుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో



ఒకే మాట మీద నిలబడాలని పార్టీకో మాట నేతకో మాట మాట్లాడే సందర్భం కాదని కేంద్రానివి డొల్లమాటలు అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పు పట్టారు. ఒక పార్టీకి చెందిన ఫేక్ యూనివర్సిటీ వాళ్ళు అప్పుడే ఈ మారణకాండ కు మతం రంగు, పార్టీ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని, అది సమాజానికి అంత మంచిది కాదని ఆయన హితవు పలికా రు

సౌత్ కాశ్మీర్ అనంతనాగు జిల్లా పహాల్గాంవ్ లో పర్యాటకులపై లస్కరే అనుబంధ సంస్థ టిఆర్ఫ్ చేసిన దమన కాండను యావత్తు భారత జాతి ముక్తకంఠంతో ఖండించాలని ఆ ఉగ్రవాదులను ఏరివేసేంతవరకు భారత ప్రభుత్వం నిద్రపోకూడదని అలాగే దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మృతి చెందిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరోలో సెక్షన్ ఆఫ్ గా పనిచేస్తున్న మనీష్ రంజన్ మృతి చెందడం బాధాకరమని ఆయన మృతికి ఘనంగా నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలి

### మాతా శిశు మరణాలు జరగకూడదు:కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల, ఏప్రిల్ 23,(తెలంగాణ పత్రిక)గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. మాతా శిశు మరణాలు, టీబీ కేసులు, కుష్ఠ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాలు సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గత నెలలో జిల్లాలో డెలివరీ ఎన్ని చేశారో ఆరా తీశారు. మొత్తం దాదాపు 666 డెలివరీలు చేశామని జిల్లా వైద్యాధికారి రజిత కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువుల మరణాలు జిల్లాలో .ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ఫోన్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లోనే ఎక్కువ ప్రసవాలు అయ్యేలా వైద్యులు శ్రద్ధ పెట్టాలని, గర్భిణులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో గైనకాలజిస్టు అవసరం ఉంటే వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ఆసుపత్రులపై ప్రత్యేక నిగా పెట్టాలని, వైద్యానికి శాఖ నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భ్రూణ హత్యలు ఎక్కడా జరగకూడదని పేర్కొన్నారు. అన్ని హాస్పిటల్ లో పని వేళల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ఉత్తమ సేవ అందించాలని సూచించారు. జిల్లాలో టీబీ కేసులో గుర్తించేందుకు పరీక్షలు నిరంతరం చేయాలని పాజిటివ్ వచ్చిన వారికి తగిన మందులు అందిస్తూ ఆత్మస్థైర్యం



కల్పించాలని పేర్కొన్నారు. ఆర్ బి ఎస్ కే లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు ఎక్కడి వరకు చేశారు ప్రోగ్రాం ఆఫీసర్ ను ఆరా తీశారు లక్ష్యం మేరకు కంటి పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలందిస్తూ నిత్యం నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్యులు సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు వీర స్ఫూర్తితో మిగతా వైద్యులు సిబ్బంది సేవలందించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలోని అన్ని పీహెచ్సీలు దయాకర్ణలో కావాల్సిన సామాగ్రి వైద్య సిబ్బంది తదితర అంశాలపై ఆరా తీశారు వాటికి సంబంధించిన అన్ని పరికరాలు కొనుగోలు చేయాలని కావాల్సిన సిబ్బందిని త్వరితగతిని నియమించాలని డిఎంహెచ్వో కామా అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి రజిత జిల్లా ప్రభుత్వ దారుణ సూపరిండెంట్ లక్ష్మీనారాయణ వేములవాడ ఏరియా హాస్పిటల్ సూపర్ ఇండెంట్ పెంచలయ్య ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు

## ఆలయాల అభివృద్ధికి కృషి చేసిన రూప దేవి దంపతులకు గ్రామస్తుల కృతజ్ఞతలు..

## అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్న రూపా దేవి దంపతులు..

చిగురుమామిడి,ఏప్రిల్ 23(తెలంగాణ పత్రిక) ::కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయంలో గ్రామ మొట్టమొదటి సర్పంచ్ నర్ర వెంకట నరసింహారెడ్డి కూతురు గుంటుక రూపాదేవి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమారులు నర్రా రామేశ్వర్ రెడ్డి,నర్రా నాగేశ్వర్ రెడ్డిలు బుధవారం పోచమ్మ తల్లికి,మహంకాలమ్మకు, దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు చేసి నైవేద్యం సమర్పించారు.గ్రామదేవతల ఆశీర్వాదంతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వంటకాల సంపత్ రెడ్డి మాట్లాడుతు మాజీ సర్పంచ్ వెంకట నరసింహారెడ్డి కూతురు గుంటుక రూప దేవి రవీందర్ రెడ్డి దంపతులు పోచమ్మ తల్లి ఆలయం,దుర్గమ్మ తల్లి ఆలయం,మహంకాళమ్మ ఆలయం అభివృద్ధికి లక్షలాది రూపాయలు వెచ్చించి తమ సొంత ఖర్చులతో అన్ని వసతులు కల్పిస్తూ



ఆలయాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు.పోచమ్మ తల్లి దీవెనలు గుంటుక రూప దేవి రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులపై,గ్రామస్తులపై ఎల్లవేళలా ఉండాలని కోరారు. రామంచ గ్రామాభివృద్ధిలో మాజీసర్పంచ్ కుటుంబ సభ్యులు భాగస్వామ్యం కావటం,వారి పనితీరును గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంటకాల సంపత్ రెడ్డి,సిద్దెంకీ రాయమల్లు,దొబ్బల బాబు,తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల సమ్మయ్య




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23: గత మూడు రోజులుగా రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో జరిగిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి చెందిన పిట్టల సమ్మయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.సమ్మయ్య కరీంనగర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గత కొన్ని సంవత్సరాలుగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్మికుల హక్కుల కోసం,వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని రాష్ట్ర కమిటీ గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమ్మయ్య ను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా నుండి మరో ఇద్దరికి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గందే కొమురయ్య, రేగుల కుమార్ లు ఎన్నికయ్యారు. సమ్మయ్య ఎన్నికపట్ల కరీంనగర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పీ.శ్రీనివాస్,అనిశెట్టి చంద్రయ్య,కన్నం సదానందం,కార్యదర్శి ఖాన్ పాషా, జి.లక్ష్మణ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 23 :- ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు...బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జి.సాక్షి 960/1000 గాను, ఎస్.మానస్ 845/1000 కి గాను..ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పి.గణేష్ 897/1000 కి గాను,పి.ప్రీతి 786/1000 కి గాను... ఇంటర్ మొదటి సంవత్సరం సిఈసి విద్యార్థిని కరిష్మా 398/500కి గాను మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శంకర్ తెలిపారు.

# నిర్మల్ జిల్లా సదరం క్యాంపు

**- అర్హులు వెంటనే సద్వినియోగం చేసుకోవాలి**

నిర్మల్- జిల్లా ప్రతినిధి


సదరం (UDID) క్యాంపు పత్రిక ప్రకటన

| | | | |
|---|---|---|---|
| 1 | 24.04.2025 | Govt. General Hospital, Nirmal | Visual Impairment |
| 2 | 25.04.2025 | Govt. General Hospital, Nirmal | Orthopedically handicapped & CVA |

- ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక నిర్మల్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు చరవాణి లేదా ఫోన్లకు మెసేజ్ వచ్చినవారు ఆయా తేదీలలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నిర్మల్ నందు ఉదయం 9 గంటలకు హాజరు కాగలరు.సదరం క్యాంప్ తేదీలను సూపర్డెంట్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారు తేదీల వారిగా నిర్ణయించినారు తేదీ 24.04.2025, నిర్మల్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు కంటిచూపు మందపు వారికి లేదా అందవైకల్యం కలవారికి అలాగేతేదీ 25.04.2025 ఇతర ఏదైనా అంగవైకల్యం గల వారికి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు పరీక్షలు చేయించుకోగలరు వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదు, ఆధార్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్స్ కాల పరిమితి అయిపోయిన వారు పాత రేషన్ కార్డ్ లేదా సదరం సర్టిఫికెట్ జిరాక్స్, మీ సేవలో ఇచ్చినటువంటి కొత్త పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఒకటి, కంటి వైకల్య దివ్యాంగులు సరోజినీ దేవి హాస్పిటల్, ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ హైదరాబాద్ రిపోర్ట్స్ ఒరిజినల్, జిరాక్స్, ఆర్థోపెడిక్ వైకల్యం గల దివ్యాంగులు పాతవి లేదా కొత్తవి ఎక్రే రిపోర్ట్స్, పక్షవాతం గలవారు సిటిఐ కొత్తవి ఎంఆర్ఐ మరియు సిటీ స్కానింగ్ రిపోర్ట్స్ ఒరిజినల్, జిరాక్స్ మీసేవ వారికి మీరు తెలియజేసిన మీ సెల్ నెంబర్ ను మీ వెంట తీసుకొని సదరం శిబిరాలకు ఆయా తేదీలో హాజరు కాగలరని తెలియజేస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వారు తెలియజేస్తున్నారు

# నూతన సాగు పద్ధతులపై అనుభవాలను పంచుకున్న ఆదర్శ రైతులు







**- పండుగ వాతావరణాన్ని తలపించిన రైతు మహోత్సవం వేడుక**
**- ఉత్సాహంగా పాల్గొన్న అన్నదాతలు**
**- ఆధునిక సాగుపై సలహాలు, సూచనలు అందించిన శాస్త్రవేత్తలు, నిపుణులు**
**- విశేషంగా ఆకట్టుకున్న వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లు**
**- సందేహాలను నివృత్తి చేసుకున్న ఐదు జిల్లాల రైతులు**
**- కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్ల సందర్శన**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 23: రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 21 నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు మహోత్సవం వేడుక బుధవారం సాయంత్రం నాటితో ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేయగా, నిజామాబాద్ తో పాటు కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్, జగిత్యాల ఐదు జిల్లాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం కనిపించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన 130 కు పైగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు, వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులను, ఆధునిక సాగు పరికరాలు, అధిక దిగుబడులను అందించే వంగడాలు, మేలు జాతి పాడిపశువులు తదితర వాటిని స్టాళ్లలో ప్రదర్శించగా, రైతులు ఎంతో ఆసక్తితో తిలకించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య శాఖ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన యూనివర్సిటీ, ఇతర వ్యవసాయ పరిశోధనా కేంద్రాల శాస్త్రవేత్తలు మూడు రోజుల పాటు కొనసాగిన వర్క్ షాపులో ఆయా అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.జానయ్య, వివిధ విభాగాల అధిపతులు శ్రీలత, అంజయ్య, చంద్రశేఖర్, ప్రవీణ్, శివకృష్ణ, శాస్త్రవేత్తలు రాజ్ కుమార్, శ్వేత, రాజశేఖర్, విజయ్, స్వప్న తదితరులు వివిధ రకాల పంటల సాగులో పాటించాల్సిన మెళుకువలు, సస్య రక్షణ చర్యలు, ఆధునిక వ్యవసాయం, భూసారం పెంపుదల, అధిక దిగుబడులను అందించే వంగడాలు, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలను సాధించేందుకు అవలంభించాల్సిన పద్ధతులు, వాణిజ్య పంటల ఎంపికకు పరిశీలించాల్సిన అంశాలు తదితర విషయాలపై సెషన్ల వారీగా రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు సైతం రైతు మహోత్సవం వేదిక ద్వారా తమ అనుభవాలు పంచుకున్నారు. స్టాళ్లను సందర్శించిన కలెక్టర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు చివరి రోజైన బుధవారం జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు రైతు మహోత్సవ వేదిక, స్టాళ్లను సందర్శించారు. రైతులు, రైతు ప్రతినిధులతో మమేకం అయ్యి మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమం గురించి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మహోత్సవ వేడుక నిర్వహించడం పట్ల హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. సాగు విషయాలలో అనేక నూతన విధానాలు, సరికొత్త పద్ధతులు, ఆధునిక సాంకేతికత గురించి తెలుసుకోగలిగామని, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డు గ్రహీతలైన అభ్యుదయ రైతుల అనుభవాలతో పాటు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, నిపుణులు తమ పరిశోధనా అనుభవాలను, నేటి సామాజిక వ్యవసాయక స్థితిగతులను మేళవిస్తూ అనేక అంశాలపై అవగాహన కల్పించారని, పంటల సాగులో నూతన ఒరవడికి, అధిక దిగుబడుల సాధనకు ఈ మేళా ఎంతగానో దోహదపడుతుందని గట్టి నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలో రైతు మహోత్సవ వేడుక నిర్వహించడం వల్ల స్థానిక రైతులతో పాటు జిల్లాకు అనుకుని ఉన్న కామారెడ్డి, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల రైతులకు కూడా ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులు, సామాజిక అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్రవేత్తలు కనుగొన్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాగు రంగంలో మెళకువలు, యాంత్రీకరణ తదితర అంశాలపై సైంటిస్టులు, నిపుణులు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అభ్యుదయ రైతులు వారి అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలతో పాటు అనుబంధ రంగాల ఉత్పత్తులకు సంబంధించిన సుమారు 130 కు పైగా స్టాళ్లను రైతులు ఎంతో ఆసక్తిగా తిలకిస్తూ, ప్రయోగాత్మక పరిశీలన ద్వారా అవగాహనను పెంపొందించుకోగలిగారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ పరిశీలించిన అంశాలను, నూతన సాగు విధానాల గురించి రైతులు గ్రామాలలో సహచర రైతులకు తెలియజేస్తూ వారిని కూడా అధిక దిగుబడుల సాధన దిశగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ రైతు మహోత్సవానికి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచామని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# ప్రాణాలు పోతున్న తీరు మార్చుకోని రైతన్నలు,మనుషుల ప్రాణాలతో చెలగాటం...

**- రోడ్లపై వడ్లు మక్కలు పోయడాన్ని నిలిపివేసి మండల తహసీల్దార్, ఎస్ఐ లకు వినతి పత్రం..**
**- ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మహంకాళి రమేష్..**





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 23.ఇటీవల గత నాలుగు నెలల క్రితమే నర్సింగాపూర్ నుండి ఆబాది జమ్మికుంట - వీణవంక, మామిడాలపల్లి-వీణవంక వరకు వడ్ల కుప్పల కారణంగా అనేకమంది యువకులు ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న వేళ రైతులు తమ తీరును మార్చుకోకుండా రోడ్లపై వడ్లు, మక్కలు పోస్తూ అదే రోడ్లపై ట్రాక్టర్ సహాయంతో మక్కలు పట్టడం ద్వారా రవాణా వాహనదారుల కళ్ళలోకి ఆ దుమ్ము వెళ్లి అనేక అనారోగ్యాలకు గురవుతూ మరియు ఆ దుమ్ము వలన ముందు వచ్చే వాహనాలు కనబడక అనేక ఆక్సిడెంట్లు జరుగుతూ, ఆయా కుటుంబాలు ఆక్సిడెంట్ల పాలై ప్రాణాలు పోతూ..రోడ్డున పడుతున్నాయని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ వీణవంక మండలం ఎమ్మార్వో, ఎస్ఐ కి వినతి పత్రం అందజేస్తూ.. రైతులు తమ సొంత పొలాల్లోనే వడ్లు, మక్కల కుప్పలు పోసుకోకునేలా దృష్టి సారిస్తూ వీటిపై కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు..దేశానికి రెండు కళ్ళ లాంటివారు సైనికులు, అన్నం పెట్టే రైతన్నలు అయితే అలాంటి రైతన్నలే రోడ్లపై వడ్లు, మక్కలు పోస్తూ ప్రజల ప్రాణాలకు కారణమవుతున్నారు.కడుపు నింపి ప్రాణం నిలబెట్టే రైతన్నే రాష్ట్ర ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. అన్నం పెట్టే రైతన్న రోడ్లపై బట్టలు పోస్తూ ప్రజల యొక్క ప్రాణాలను తీసే రైతులుగా రాష్ట్ర మరియు దేశ చరిత్రలో నిలవడం అనేది చాలా దారుణమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు. కొంతమంది మిల్లర్లు హమాలీ కూలీలతో కుమ్మక్కై వాహనాలు పొలాల్లోకి వెళితే చాలా దూరం ఇబ్బంది అవుతుందని హమాలీలకు కమిషన్ల ఆశచూపి ప్రజలు నిరంతరం ప్రయాణం చేసే రవాణా రోడ్లపై వడ్లను పోయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇకనైనా రైతులు మేల్కొని రోడ్లపై వడ్లు, మక్కలు పోయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజల రక్షణ బాగు కోసం కృషి చేయాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర ప్రజల రైతులను కోరుకుంటుంది.రైతులు పట్టించుకోని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై దీక్షలు ధర్నాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్,కార్యదర్శి కుమార్, మండల కమిటీ సభ్యులు సదానందం, నరేష్, పృథ్వీరాజ్, రాజు, వినోద్, రమేష్, వినయ్, అనిల్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో గ్రామాలలో భూ పంచాయతీలు ఉండవు..

**- భూభారతి చట్టం తో రెవిన్యూ వ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన**
**- రైతులు ఏ అధికారి చుట్టూ తిరగవలసిన అవసరం లేదు**
**- అధికారులే మీ దగ్గర వచ్చి భూ సమస్యలను పరిష్కరిస్తారు.**
**- భూభారతి అవగాహన సదస్సులో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**






హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై రైతు అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రరవాణా మరియు దేశీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.అనంతరంరైతుల వద్ద భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారుకొత్త ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి ద్వారా భూసమస్యల పరిష్కారం పై అధికారులు రైతులకు అవగాహన కల్పించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం భూములకు సంబంధించి ధరణి చట్టం ద్వారా ఇబ్బందులు పడుతున్నారని లక్షల మంది పిటిషన్ పెట్టుకున్న ధరణి లొసుగులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన విధముగా కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చామని,రాష్ట్రంలో ప్రతి మండలంలో భూ భారతి పై అవగాహన కల్పిస్తున్నామని రైతులకు భూ భారతి ద్వారా చట్టం అమలు చేస్తున్న వాటిపై అడిషనల్ కలెక్టర్ వివరణ ఇచ్చారుగతంలో తెల్ల కాగితాల పై రాసుకున్న కాగితాలు ,రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయిఇప్పుడు భూముల ధరలు పెరిగిన తర్వాత ఒకరి భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం.. రిజిస్ట్రేషన్ చేసిన చేయలేదనడం లాంటివి 2014 తరువాత జరిగాయని గ్రామాల వారిగా గతంలో రెవెన్యూ రికార్డులు ఉండేవిఎవరి భూమి ఎవరు కొనుక్కుంటున్నారు అని మొత్తం డీటెయిల్స్ రెవెన్యూ రికార్డుల్లో ఉండేవిప్రతి గ్రామంలో భూములకు సంబంధించినా సమాచారాన్ని గ్రామ రెవెన్యూ అధికారి ఉండాలని 10 వేల పోస్టుల నియామకం జరుగుతుందని మంత్రి తెలిపారు భవిష్యత్తులో ఏ గ్రామంలోరాష్ట్రంలో భూముల పంచాయితీ ఉండకూడదని ఈ నిర్ణయం తీసుకుందనిఈ చట్టం అమలు ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు లేకుండా హద్దులతో సహా అన్ని రకాల భూ వ్యవస్థకు ఒక పద్ధతిగా ఇది ఉపయోగపడుతుందనిభూ హక్కులపై ఆధార్ లాగ భూధార్ తీసుకొస్తున్నామని అన్నారుగ్రామాల్లో చదువులేకున్న భూముల పై అవగాహన ఉన్నవారు ఉంటారునిజాం ప్రభుత్వం నుండి ఇప్పటిదాకా భూ చట్టాలు ఏమున్నాయి అని ఉందిఅందులో దరిద్రమైన చట్టం ధరణి.. దాని ద్వారానే సమస్యలు వచ్చాయి పరంపోగు భూములు ,ప్రభుత్వ భూములు తీసుకున్న వారి లెక్కలు తీయండి దానిని అభివృద్ధి కోసం వాడండి.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి కబ్జా చేశారు అంటే ప్రభుత్వం ఆ భూమి గుంజుకుంటుందని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కెడం లింగమూర్తి మరియు రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రమూకల దాడి పై భగ్గు మన్న బీజేవైఎం

**- ఉగ్రమూకల దిష్టిబొమ్మ దహనం..**
**- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23:జమ్మూ కాశ్మీర్లో ని పహల్గాం ఉగ్రదాడిపై భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ భగ్గుమంది. బుధవారం కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ ఉగ్ర మూకల దాడిని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం, పేర్లు అడిగి, ఖురాన్ సూక్తులు చెప్పించి, ముస్లిం కాదని నిర్ధారించుకొని మరీ కాల్చడం అత్యంత హేయనీయమన్నారు. ఉగ్రముకల దాడి ఇదొక క్రూరమైన, అమానవీయమని , పర్యాటకులను అమాయక పౌరులను, ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడడం పిరికిపంద చర్య అని తెలిపారు. ఉగ్రవాదుల చర్యను బీజేవైఎం కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నమన్నారు.దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయ లేరని పేర్కొన్నారు. ఉగ్రవాదులు చేసిన దాడులకు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదుల పట్ల భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అవినాష్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు తోట సాయి,,పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో వేలంల నిర్వహణ

కొడిమ్యాల ఏప్రిల్ 23.తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమౌళి ఆలయ ఈవో ఉడుతల వెంకన్న ఆలయ పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం వివిధ దుకాణాల వేలంలు నిర్వహించారు. తలనీలాల సేకరణకు గాను 8,02,000/- రూపా యలు, కిరాణ దుకాణం నిర్వహణకు గాను 9,02,900/- రూపాయల ఆదాయం రావడం జరిగిందని, ఈ వేలంపాట కాలపరిమితి 2 సంవత్సరాలకు గాను(2025 జూన్ 01 నుండి 2027 మే 31 వరకు) నిర్వహించడం జరిగిందని వేలం ద్వారా దక్కించుకున్న వారికి అమ్ముకునే అవకాశం ఉంటుందని ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో దేవాదాయ



ధర్మాదాయ శాఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు, రాజమౌళి ఆలయ కార్యనిర్వహణాధికారి, ఉడుతల వెంకన్న. ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం

**- నలుగురు పై కేసు ముగ్గురు అరెస్ట్**
**- ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 23 :-ఆదిలాబాద్ రూరల్ మండలం పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం నిర్వహిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. నమోదైన రెండు కేసుల వివరాలు., మొదటి కేసు క్రైమ్ నెంబర్ బిఎన్ఎస్ సెక్షన్ల కింద సయ్యద్ యాసిన్ జనాబ్ ముబారక్ ల పై కేసు నమోదు చేయాలని తెలిపారు. రెండవ కేసు లో అదేవిధంగా క్రైమ్ నెంబర్ బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రెండవ కేసు నందు హబీబ్ మరియు సర్దార్ (పరారీ) కేసు నమోదు చేయడం. జరిగిందని తెలిపారు. ఈ నలుగురిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేసిన ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీయిజం గ్రూపులు కట్టడం డబ్బులు వసూలు చేయడం ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం ఇలాంటి కార్యక్రమాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# 'కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు ముగిసిన తుది అంకం.

**- గెజిట్ జారీ చేసిన రాష్ట్ర గవర్నర్.**
**- హర్షం వ్యక్తం చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు.**
**- ఎమ్మెల్యే కూనంనేనికు అభినందనల వెల్లువ.**



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు, సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి, నిమ్మలగూడెం, మంగపేట, నాయకులగూడెం, సుజాతనగర్, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలను కలుపుతూ కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,చేసిన కృషి తుది అంకానికి చేరింది. ఇటీవల జరిగిన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆమోద తీర్మానం చేసిన చేసింది. ఈ తీర్మానంపై రాష్ట్ర గవర్నర్ మంగళవారం గెజిట్ జారీచేశారు. గెజిట్ జారీతో దాదాపు కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయినట్లే, త్వరలో ప్రభుత్వం నుంచి జివో జారీ కానుంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుపై గెజిట్ జారీ కావడంతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటి రెడ్డికి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్కు, ఇతర అధికారులకు కూనంనేని ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుకు యెనలేని కృషి చేసిన కూనంనేని సాంబశివరావు కు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అభినందనలు తెలిపారు.

# 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23 జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ చైర్మన్ శివకుమార్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ న్యాల్కల్ మండల ముఖ్య నాయకులతో సమావేశం లి%ంంజ% హెూటల్ లో నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే గారు, చైర్మన్ గార్లు మాట్లాడుతూ లిఈనెల 27న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు తరలిరావాలని , ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,మాజి న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింహ రెడ్డి,వీర రెడ్డి,రాజు పటేల్,రాజ్ కుమార్,ప్రవీణ్ కుమార్,రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,అశోక్,హనీఫ్ పటేల్,యువత అధ్యక్షులు ఉమేష్ ,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్, మాజి సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు ,గ్రామ పార్టీ అధ్యక్షుల,నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది





**-విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతోనే సమాజం బాగుపడుతుంది**
**- విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి సూచికరమైన భోజనం వడ్డించాలి**
**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వెల్దుర్తి, ఏప్రిల్ 23, (తెలంగాణ పత్రిక):మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పిల్లలతో భోజనం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్విద్యాభివృద్ధికి రాష్ట్రం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మాసాయిపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పాఠశాలలో లోని వంట గదులు, వాష్ రూం లలో పరిశుభ్రత ను పరిశీలించారు. స్టోర్ రూం ను , స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారుస్టోర్ రూమ్, కిచెన్ షెడ్, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం తరగతి గదులలో 9వ తరగతి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కు క్వాలిటీ విద్య అందేలా చూడడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తేనే సమాజం బాగుపడుతుందనీ...ప్రతి కుటుంబం పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై దృష్టి సారించాలని తెలిపారు విద్యార్థులకు మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం వడ్డించాలి. సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, తాసిల్దార్ జ్ఞాన జ్యోతి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సంగారెడ్డి బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సమస్యలు వెంటనే పరిష్కారం

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా సిజిఎం కార్యాలయం ముందు కార్పొరేట్ ఆఫీస్ కస్టమర్ సర్వీస్ క్యాంప్ ఈరోజు 22 ఏప్రిల్ మంగళవారం రోజున జిఎం ఆఫీస్ బైపాస్ రోడ్డు ముందు నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపు ముందు కస్టమర్స్ కాల్స్ మొబైల్స్ రిలీజ్, ఫేక్ ఇష్యూస్, బిల్లింగ్ ఇస్ గురించి అడగడం జరిగినది. ఈ యొక్క సమస్యకు వెంటనే పరిష్కారం ఇచ్చి సమస్యలను త్వరగా పరిష్కరించడం జరిగినది. విజయం శ్రీమతి రాజేశ్వరి గారి ఆదేశానుసారం ఈ యొక్క క్యాంపు జరిగినది కస్టమర్ కేర్ సర్వీస్ క్యాంప్ ని దిగ్విజయంగా నిర్వహించినట్లు డిజిఎం శ్రీ శివరాం ప్రసాద్ తెలిపారు. యజ్ఞం శ్రీ బాలాజీ మాట్లాడుతూ, ప్లాంట్స్ గురించి వివరించారు ఫోర్ జి అప్డేషన్ సమస్యలు ఏమైనా ఉంటే త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం, జగన్, ఎస్ డి ఈ, లక్ష్మీనారాయణ, జి టి ఓ డబ్లు ఏ. శ్రీనివాస్, సునీత, సుబ్బమ్మ, ఝాన్సీ రాణి, రాజు ఏవో, యాదయ్య పాల్గొన్నారు. కానీ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ లో సమస్యలు పరిష్కరించని ప్రతివారు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని సిజిఎం తెలిపారు.




# ట్రాఫిక్ పోలీసుల వినూత్న నిర్ణయం..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-23నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ పై వినూత్న నిర్ణయం తీసుకున్నారు.బుదవారం నగరంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఆద్వర్యంలో ఎస్ఐ సుమన్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించకుండా నూతన హెల్మెట్ కొనిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించని వారిలో మార్పు కోసం హెల్మెట్ ఆవశ్యకత మీద వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానా విధించడం మా అభిమతం కాదు మీ రక్షనే మా ధ్యేయమని తెలిపారు.



# వారికి గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త పింఛన్లు


నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-23 పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త పెన్షన్ల జారీకి చర్యలు చేపట్టింది. ఈ మేరకు కసరత్తు మొదలు పెట్టిందిరాష్ట్రంలో కొన్నేళ్లుగా కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదు. గతంలో బీఆర్ఎస్హయాంలో 57 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించి ఎన్నికలకు ముందు కొత్తగా పింఛన్లు ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త పెన్షన్ల కోసం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులు స్వీకరించింది. దీంతో చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం 5.20 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో కొత్త పెన్షన్ల జారీకి చర్యలు చేపట్టాలని ప్రభుత్వం అధికారులనుఆదేశించింది.ప్రస్తుతం రాష్ట్రంలో వ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతరులకు రూ.2,016 పింఛన్ వస్తోంది. అయితే అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.నాలుగు వేలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పెన్షన్ల పెంపు ఉండకపోవచ్చు. అయితే కొత్తగా మాత్రం పెన్షన్ల జారీకి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.పెన్షన్ పొందుతున్న వ్యక్తి మరణిస్తే ప్రస్తుతం ఆయన భార్యకు వితంతు పింఛన్ కోసం మాత్రమే ప్రస్తుతం కొత్తగా దరఖాస్తులు తీసుకుంటున్నారు. అలా దరఖాస్తు చేసుకున్న వారికి రెండు నుంచి మూడు నెలల్లో పింఛన్ ఇస్తున్నారు. అయితే ఇటీవల ఇలాంటి దరఖాస్తులు కూడా భారీగా పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారికి వెంటనే పింఛన్ వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది.




# ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ రికార్డులు పరిశీలన

**- డిఎంహెచ్ఓ-శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 23:మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. డిఎంహెచ్వో శ్రీనివాస్.బుధవారం నల్గొండ జిల్లా, వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, సమస్యలను ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుచరిత ద్వారా అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా డెలివరీలతో పాటు, పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలను అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కు , సిబ్బందికి సూచించారు. వారి వెంట టాస్క్ ఫోర్స్ అధికారి ఎ.రాజేశం, డాక్టర్ రవి,సూపర్వైజర్ వీరారెడ్డి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

**- ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంపై సమీక్ష సమావేశం.**



ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఇందిరమ్మ ఇల్లు కార్యక్రమంపై సమీక్ష సమావేశం ఈరోజు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలు వేగంగా, నిబంధనల మేరకు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి అర్హులైన పేద కుటుంబానికి నివాసం కల్పించడమే ఇందిరమ్మ కార్యక్రమ ప్రధాన లక్ష్యం అని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా పారదర్శకత ఉండాలని, అర్హత కలిగినవారికే మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవకతవకలు చోటు చేసుకోకుండా, న్యాయం, సమర్థత, పారదర్శకతతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. లబ్ధిదారుల అర్హతల పరిశీలన కోసం అవసరమైన శిక్షణను కూడా అధికారులకు ఇవ్వాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధుసూధన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, హౌసింగ్ డీఈ ప్రసాద్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు స్మార్ట్ సిటీ అభివృద్ధికి దుర్వినియోగం

**- అవినీతి బట్టబయలు అవుతాయనే ఫైల్స్ మాయం**

**- జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**- బడుగు బలహీనవర్గాల వారు అంబేద్కర్ స్టేడియం లో ఆడుకునే హక్కు లేదా - సర్దార్ రవీందర్ సింగ్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23:కరీంనగర్ లో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ...రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ నిధులు స్మార్ట్ సిటీ పనులకు వినియోగించడం దుర్వినియోగమని మండిపడ్డారు. దీని పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఏప్రిల్ 15న జిల్లా కమిషనర్ కు , కలెక్టర్ కు స్వయంగా కలిసి కోరిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారుస్మార్ట్ సిటీ నిధుల్లో గతంలో కరీంనగర్ జిల్లాలో పనిచేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమేయం ఉందని పేర్కొన్నారు.అధికారులు చేసిన అవినీతి తప్పులు బట్టబయలు అవుతాయనే ఫైల్స్ మాయం చేస్తున్నారని ఆరోపించారు.ఇంత పెద్ద దోపిడి జరుగుతున్న జిల్లా కలెక్టర్ కనీస బాధ్యత వహించకుండా మౌనం పాటిస్తున్నారని ధ్వజమెత్తారు.అధికారులంతా కలిసి రోడ్డు బిల్డింగ్ వారి పర్మిషన్ లేకుండానే చౌక్కా రావు విగ్రహాన్ని , తెలంగాణ తల్లి విగ్రహాన్ని అమ్ముకున్న చరిత్ర ఉందని తెలిపారు . ఒక్కో జంక్షన్ కు 4 కోట్లు పెట్టీ ఖర్చు చేస్తున్న సంవత్సరాల తరబడి ఇంకా నిర్మాణ పనులు తు తు మంత్రంగా కొనసాగుతున్నాయని అన్నారు.జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో పేద బడుగు బలహీనవర్గాల వారికి అంబేదర్ స్టేడియం లో ఆడుకునే హక్కు లేదా అని జిల్లా కలెక్టర్ ను ప్రశ్నించారు.క్రీడలు పేరుతో స్టేడియం లో ప్రతి ఆటకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.గతంలో తన నగర మేయర్ గా ఉన్నప్పుడు స్వయంగా పిల్లలకు ఉచితంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించానని తెలిపారు. ఉదయం పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంచాలని ప్రోత్సహించి



కొన్ని లక్షల రూపాయలు పెట్టీ క్రీడా బంతి ,గుడ్లు , అరటిపండ్లు అందజేశామని పేర్కొన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ అధికారులు ఉచితంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించి బడ్జెట్ లో గుడ్లు , పాలు , అరటిపండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గతంలో తను ఆధారాలతో అధికారులు చేసిన అవినీతి బట్టబయలు చేసిన కేసును వెంటనే విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ కోరారు.

## ఇంటర్ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి



**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 23మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 2024-2025 విద్యాసంవత్సరము నకు గాను ఉత్తమ పలితాలు సాదించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణి ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు.2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్థులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్థులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రం లో 14 వ స్థానం పొందిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమణి కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమం గా రావడం అభినందనీయమని అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను పేరుపేరునా అభినందిస్తూ విద్యలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలన్నారు .

## భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలు దూరం

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ - ప్రతినిధి - ఏప్రిల్ 23తెలంగాణ పత్రికబుధవారం తానూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. ప్రజల భూ సమస్యలు తీర్చాలన్న ఉద్దేశ్యంతో భూభారతి (నూతన ఆర్వోఆర్) చట్టం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందని తెలిపారు. ఎంతోమంది రెవెన్యూ ఉద్యోగులు, భూ చట్టాల నిపుణులు, రిటైర్డ్ ఉద్యోగులు, న్యాయ నిపుణులను ఎన్నోసార్లు సంప్రదించిన తర్వాత భూభారతి చట్టానికి సమగ్ర రూపాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ద్వారా గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించనున్నట్లు తెలిపారు. భూసమస్యల సత్వర పరిష్కారానికి ఈ గ్రామ స్థాయి అధికారులు కృషి చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం భూ వివాదాల పరిష్కారం కోసం ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లోనూ అప్పీల్స్ చేసుకుని అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. భూ సమస్యలపై



అనుభవజ్ఞుల ఉచిత న్యాయ సలహాలు కూడా లభిస్తాయన్నారు. పట్టా మార్పిడి ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. భూభారతి చట్టం ప్రకారం గతంలో ఉన్న సాదాబైనామా ప్రక్రియను తిరిగి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన చట్టం ప్రకారం భూకమతాలకు భూదార్ కార్డులు మంజూరు చేయబడతాయన్నారు. భూములు ప్రజలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకొని భూభారతి చట్టం ప్రకారం సమస్యలను తీర్చుకోవాలన్నారు.



ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్ లింగమూర్తి, ఇంచార్జి ఎంపీడీవో నసీరుద్దీన్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పి ఏ సి ఎస్ చైర్మెన్ నారాయణరావు పటేల్, ప్రజలు, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడి బాధాకరం...

**- ఉగ్రవాదుల పట్ల కేంద్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా కఠినంగా వ్యవహరించాలి.**

**-హుస్నాబాద్ నియోజకవర్గ మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర**

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక)జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని జమ్మూ కాశ్మీర్ లో నిన్న జరిగిన ఘటన బాధాకరమైంది ,దుఃఖ భరితమైందనఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం రాజకీయాలకతీతంగా కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు బుధవారం ఆయన హుస్నాబాద్ నియోజకవర్గంలో మీడియాతో




మాట్లాడుతూ దేశంలో వివిధ అంశాల మీద బేధాభిప్రాయాలు ఉంటాయి కావచ్చు కానీ దేశ అంతర్గత భద్రతకు సంబంధించి అంతర్జాతీయ అంశాలకు సంబంధించి వచ్చినప్పుడు అందరూ ముక్తకంఠంతో అందరం ఏకాభిప్రాయంతో ఉంటామనికేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందనిఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు.ఈ సంఘటన తలవంచుకునే కార్యక్రమం. మూడు రోజుల క్రితం ఈ ప్రాంతానికి పోయి వచ్చిన అని గుర్తు చేశారు. టూరిస్ట్ లు ఎవరైనా రావచ్చు అని అక్కడి స్థానికులు చెబుతున్నారని టూరిస్ట్ లు వస్తేనే మాకు ఉపాధి అని వారు తెలిపారుటూరిస్టులకు స్థానికులు సహకరిస్తున్నారనిఈ దుశ్చర్యం వల్ల ఆ వర్గానికి సంబంధించిన వారి ఉపాధి అవకాశాలు దెబ్బతీసినట్టే అవుతుందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## భూ భారతి 2025 రెవెన్యూ చట్టం ప్రజలకు ఉపయోగపడుతుంది..

**- ఎన్,ఎస్,యు,ఐ అధ్యక్షులు దాసరి జానకి రాముడు యాదవ్.**

ఏదుల మండలం రిపోర్టర్ 23కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆనాటి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం ధరణి పోర్టల్ రైతుల పాలిట శాపంగా మారిన చట్టాన్ని కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ బంగాళాఖాతంలోకి విసిరేసి సరికొత్త రైతులకు అనవుగా ఉండేటటువంటి చట్టాన్ని తీసుకొస్తామని చెప్పిన సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కొత్త రెవెన్యూ చట్టం అయినటువంటి భూభారతి 2025 రెవెన్యూ చట్టం గురించి ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గోపాల్పేట్ ,ఏదుల మండలాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దాసరి జానకి రాముడు యాదవ్. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ,వనపర్తి జిల్లా ఆర్డీవో మరియు ఏదుల మండల



ఎమ్మార్వో ఎంపీడీవో మరియు రేవల్లి మరియు ఏదుల మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ , ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి మాజీ వార్డు మెంబర్స్ శేశి రెడ్డి మరియు మునేష్ యాదవ్ ఇతర మండల కాంగ్రెస్ నాయకులు రైతులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## యాత్రికులపై ఉగ్రవాదుల చర్య పిరికిపందల చర్య

**- నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్పర్సన్,ఎన్. ప్రవీణ**

**పహల్గాంలోని కాల్పుల ఘటనపై ఆమె తీవ్ర ఆవేదన**

- ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 23 జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ మరియు కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సెక్రటరీ ఎన్ ప్రవీణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇది క్షమించారని నేరమని పేర్కొన్నారు. అమాయక భారత పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని ప్రవీణ డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని ఆమె అన్నారు. మారుతున్న డిజిటలైజేషన్లో డిజిటల్ ఇండియా లో ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల పొరపాటును వెంటనే నిర్మూలించాలని ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సమయంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు పర్యటకులఆత్మకు శాంతి చేకూరాలని ప్రవీణ దేవున్నీ ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

**- సేవ భావం చేసినప్పుడే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది మంత్రి సీతక్క**



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్23 ములుగు జిల్లా బ్యూరో:ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుదవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు.

## భూపారతి చట్టం 25, అవగాహన సదస్సు

**- జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్, కే, వీర బ్రహ్మచారి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రం రైతువేదిక లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజులి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ




చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు,